ఆంధ్రజ్యోతి

16

చిత్తూరు



ఆదివారం, 20 ఆగస్టు 2017

సహకార రంగానికే తలమానికంగా నిలిచిన ఓ పట్టణ సహకార బ్యాంకు తొమ్మిది దశాబ్దాల పాటు అప్రతిహతంగా ఎదిగింది. అధిక వడ్డీలకు ఆశపడి పాలకవర్గం వేసిన తప్పటడుగుతో పాతాళానికి జారిపోయింది. పదేళ్ళ పాటు సుప్త చేతనావస్థలో కొనసాగింది. చివరకు డిపాజిటర్లు, సిబ్బంది, పాలకవర్గం చేసిన త్యాగాలతో, చూపిన నిబద్ధతతో మూడున్నరేళ్ళ స్వల్ప వ్యవధిలోనే అద్భుత రీతిలో కోలుకుంది. మరో ఎనిమిది నెలల్లో రిజర్వుబ్యాంకు ఆంక్షల నుంచీ పూర్తిగా బయటపడే స్థాయిలో డిపాజిటర్ల నమ్మకాన్ని, వ్యాపార విజయాన్ని సాధించింది. అదే చిత్తూరు సహకార పట్టణ బ్యాంకు. ఈ నెలతో 110 ఏళ్ళు పూర్తి చేసుకుంటున్న ఆ బ్యాంకు మహాప్రస్థానం వివరాలు 9వ పేజీలో

పడిలేచిన కెరటం

మూడేళ్ళ స్వల్ప వ్యవధిలోనే అద్భుత పునరుజ్జీవం

డిపాజిటర్లు, సిబ్బంది, పాలకవర్గం త్యాగాల ఫలితం

ఆదివారం ప్రత్యేకం





పనిచేయకుంటే సస్పెన్షన్ తప్పదు

కుప్పం అధికారులకు కలెక్టర్ హెచ్చరిక

15

ఇళ్ల నిర్మాణం నత్తనడకపై తీవ్ర ఆగ్రహం

ఏపీసీడ్స్‌లో ఎన్నికల సందడి

14

22న పోలింగు-26న ఫలితాలు

జల్సాలకోసం ఏటీఎం దొంగయ్యాడు

- యువ ఇంజనీరు అడ్డదారులు
- పోలీసులకు చిక్కిన కర్ణాటకవాసి

వివరాలు 6లో..

ముఖ్యమంత్రికి విన్నపాలు

సావధానంగా విన్న చంద్రబాబు

సమస్యల పరిష్కారానికి ఆదేశాలు

సీఎంను కలవడానికి వచ్చి సెక్యూరిటీ సిబ్బందితో తుడా ఛైర్మన్ వాగ్వాదం

వివరాలు 2లో..



అమోఘం.. నాట్య నివేదనం

16

18మంది నాట్య ప్రముఖులు తమ గురువుకు నివేదనగా సమర్పించిన నృత్య రూపకాలు ఆహూతులను అబ్బురపరిచాయి.భరతముని లోకానికి అందించిన 12రకాల నృత్య భంగిమలను ప్రదర్శించిన తీరు ప్రత్యేకతను సంతరించుకున్నాయి.

జిల్లాలో 258 ప్రమాదస్థలాల గుర్తింపు

73 చోట్ల సూచికబోర్డుల ఏర్పాటు: కలెక్టర్



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్

చిత్తూరు కలెక్టరేట్: జిల్లాలో తరచూ ప్రమాదాలు జరిగే 258 ప్రాంతాలను గుర్తించామనీ, ఇందుకు అనుగుణంగా ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో రవాణా శాఖ ఆధ్వర్యంలో రహదారి భద్రతా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికస్థాయిలో రోడ్డు ప్రమాదాలు జరిగే 73 ప్రదేశాల్లో సూచికబోర్డులు, 165 ప్రాంతాల్లో సోలార్ బ్లింకర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. సెలవురోజుల్లో అధిక ప్రమాదాలు జరిగే చోట్ల రంబుల్‌స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలన్నారు. వాహనాల అతివేగం తగ్గితేనే రోడ్డు ప్రమాదాల సంఖ్య అదుపులోకి వస్తుందనీ, అప్పుడే ప్రమాదరహితంగా జిల్లాను చేయవచ్చన్నారు. సమావేశంలో ఎస్పీలు రాజశేఖర్‌బాబు, అభిషేక్ మహంతి, డీటీసీ ప్రతాప్, డీఎస్పీలు శంకర్, సుబ్బారావు, శ్రీకాంత్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

నూతన ఆర్థిక సంవత్సర లక్ష్య సాధనకు కృషి చేయండి: కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

చిత్తూరు కలెక్టరేట్: జనవరి నుంచి డిసెంబరు నడుమ ముగిసే ఆర్థిక సంవత్సర లక్ష్య సాధనకు అధికారులు ఇప్పటి నుంచే ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న సూచించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ నుంచి మండలాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు ఉలవ, రాగి అంతర్‌పంటగా సాగు చేసేందుకు ప్రోత్సహించాలన్నారు. నీరు-ప్రగతి పనులను వేగవంతం చేయాలనీ, పంట సంజీవని కుంటల తవ్వకంలో శ్రీకాళహస్తి, తిరుపతి, నగరి, చంద్రగిరి ఏపీడీలు బాగా పనిచేస్తున్నారని అభినందించారు. డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో పదివేల ఎకరాల్లో ఉద్యాన పంటలు చేపట్టాలని చెప్పారు. ఈ మేరకు 7 లక్షల మొక్కలు ఇతరప్రాంతాల నుంచి తెప్పించాలని పీడీని ఆదేశించారు. ప్రతి పంచాయతీని బృందావనంగా మార్చడానికి హరిత రాయబారులను నియమించాలని డీపీవోకు సూచించారు. రాష్ట్రంలో మరెక్కడా లేనివిధంగా మధ్యాహ్నం మూడు నుంచి రాత్రి 9 గంటల నడుమ జిల్లాలో అధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రోజుకు సగటున ముగ్గురు మరణిస్తున్నారనీ, ప్రమాదాల నియంత్రణకు ప్రజల్లో చైతన్యం తెచ్చేలా ప్రతిజ్ఞ చేయించాలని సూచించారు. నేషనల్ హైవే జంక్షన్లలో లైట్లు, రోడ్‌హ్యాంప్స్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ కీర్తిచేకూరి, జేసీ-2 చంద్రమౌళి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సినేషన్‌కు అవార్డులు, రివార్డులు

వైద్య, ఆరోగ్యశాఖ జేడీ వాణి



వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన విజయగౌరి

చిత్తూరు టౌన్: జిల్లాలో 40 శాతం ఎంఆర్ వ్యాక్సినేషన్ లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలని వైద్య, ఆరోగ్యశాఖ జేడీ డాక్టర్ వాణి ఆదేశించారు. శనివారం సాయంత్రం ఆమె విజయవాడ నుంచి వైద్యశాఖ శాఖాధికారులతో వ్యాక్సినేషన్ అమలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జేడీ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఎంఆర్ వ్యాక్సినేషన్ మందకొడిగా సాగుతోందనీ, వంద శాతం లక్ష్యాల సాధనకు అధికార యంత్రాంగం కృషి చేయాలన్నారు. కార్యక్రమాన్ని బాగా నిర్వహించిన అధికారులకు అవార్డులు, రివార్డులను అందిస్తున్నట్లు గుర్తుచేశారు. ఇంజక్షన్ వేయించుకున్న పిల్లల వివరాలను యాప్‌లలో అప్‌లోడ్ చేయాలన్నారు. వీటిని హెచ్‌ఎంలు, అంగన్‌వాడీ టీచర్ల ద్వారా పునఃపరిశీలించాల్సి ఉందని సూచించారు. పీహెచ్‌సీల ఓపీ, మందుల పంపిణీ, ప్రసవాలు తదితర వివరాలు సకాలంలో నమోదు చేయాలని స్పష్టం చేశారు. కాన్ఫరెన్స్‌లో డీఎంఅండ్‌హెచ్‌వో విజయగౌరి, డీఐవో రామ్‌నారాయణరెడ్డి, డాక్టర్ జానకీరావు, ఎస్వో రమేష్‌రెడ్డి, డెమోలు నిర్మల, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతగా పనిచేయండి: డీఎంఅండ్‌హెచ్‌వో

పీహెచ్‌సీల వైద్యాధికారులు, ఏఎన్‌ఎంలు బాధ్యతగా పనిచేసి ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీఎంఅండ్‌హెచ్‌వో విజయగౌరి ఆదేశించారు. శనివారం జిల్లా వైద్యశాఖ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ... సెప్టెంబర్ 8వతేదీలోపు అర్హులైన పిల్లలందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

ముఖ్యమంత్రికి వినతులు..వేడుకోళ్లు





పోలీసులతో తుడా చైర్మన్ నరసింహయాదవ్ వాగ్వాదం - వినతులను స్వీకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

ఆంధ్రజ్యోతి, తిరుపతి : తిరుపతి పర్యటన ముగించుకొని శనివారం ఉదయం 9 గంటలకు సీఎం చంద్రబాబు నంద్యాల బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన పద్మావతి అతిథి గృహం వద్ద శనివారం ఉదయం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. తిరుపతి సంజయ్‌గాంధీ కాలనీకి చెందిన మునెమ్మ తన బిడ్డ అనారోగ్యంతో బాధపడుతున్నాడని వేడుకోగా, ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉత్తమ వైద్య సేవలు అందించమని అధికారులను ఆదేశించారు. తిరుమలలో చిరు వ్యాపారాలతో జీవించే తమకు హాకర్ లైసెన్సులు ఇప్పించమని తిరుమలవాసులు సీఎంకు వినతి పత్రం సమర్పించారు. టీటీడీ అధికారులతో చర్చించి న్యాయం చేస్తానని సీఎం హామీ ఇచ్చారు. ఎంతో కాలంగా విధులు నిర్వర్తిస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఎస్వీబీసీ ఉద్యోగులు,తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించమని లైసెన్స్‌డ్ సర్వేయర్లు సీఎంకు వినతి పత్రాలను అందజేశారు.వీరే కాక జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రికి వినతి పత్రాలు అందజేశారు. వినతులను కలెక్టర్ ప్రద్యుమ్నకు అందజేసిన సీఎం సమస్యలను పరిష్కరించమని ఆదేశించారు.తిరుపతి ఎమ్మెల్యే సుగుణ, ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, తుడ చైర్మన్ నరసింహయాదవ్, టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, జేఈవోలు శ్రీనివాసరాజు, పోలా భాస్కర్, జాయింట్ కలెక్టర్ పి.ఎస్.గిరీషా, కమిషనర్ హరికిరణ్, సబ్‌కలెక్టర్లు నిషాంత్‌కుమార్,వెట్రిసెల్వి,అర్బన్ ఎస్పీ అభిషేక్ మహంతి తదితరులున్నారు.

తుడా చైర్మన్ ప్రవేశాన్ని అడ్డుకున్న సెక్యూరిటీ

పద్మావతి అతిథి గృహంలో సీఎంను కలవడానికి అనుచరులతో కలసి వెళ్ళిన తుడా చైర్మన్ నరసింహయాదవ్‌ను పోలీసులు అడ్డుకున్నారు. పద్మావతి మెయిన్ గేటు వద్ద పోలీసు సిబ్బంది తుడా చైర్మన్ ఒక్కరిని మాత్రమే లోనికి వెళ్ళాలని కోరారు. అనుచరులను అనుమతించకపోవడంతో ప్రధాన గేటుకు వెలుపల వాహనం నిలిపేసిన తుడా చైర్మన్ అనుచరులతో కలసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ తుడా చైర్మన్ వెంట ఉన్న వారిని లోనికి పంపే అధికారం తమకు లేదని నచ్చజెప్పారు. తుడా చైర్మన్‌కు, సెక్యూరిటీ సిబ్బందికి మధ్య వాగ్వాదం పెరుగుతున్న విషయాన్ని తెలుసుకున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు నాని సంఘటనా స్థలానికి చేరుకుని తుడా చైర్మన్‌కు నచ్చజెప్పి సీఎం సమక్షానికి తీసుకెళ్ళారు.

ఖాళీ పోస్టుల భర్తీ బాధ్యత కమిషనర్ చేతికి

విద్యాశాఖ కమిషనరేట్‌కు ఖాళీల వివరాలు ● గాల్లో టీచర్ల ఆశలన్నీ జీవో పైనే

చిత్తూరు సిటీ: తమకు అనుకూలమైన ప్రాంతాలకు బదిలీ చేసుకోవచ్చనే ఆశతో వుండిన టీచర్ల ఆశలపై విద్యాశాఖ అధికారులు నీళ్ళు చల్లారు. జిల్లాలో వున్న ఖాళీలను భర్తీచేసే అధికారం కూడా కమిషనర్ చేతికి వెళ్ళినందున పోస్టింగుల విషయంలో ఎలాంటి సాయం చేయలేమంటూ చేతులెత్తేశారు.దీంతో నిన్నమొన్నటి వరకు అనుకూల పాఠశాలలకు పోస్టింగు తెచ్చుకునేందుకు పెద్దఎత్తున ప్రయత్నాలు సాగించిన వారంతా నీరసపడ్డారు.

టీచర్ల బదిలీ కౌన్సెలింగ్‌లో తలెత్తిన గందరగోళాలతో ఎప్పటికపుడు కమిషనర్ ఇక్కడి విషయాలను వాకబు చేస్తూ వచ్చారు.దీంతో కౌన్సెలింగ్ అనంతరం నెలకొన్న ఖాళీలు, లెఫ్టోవర్ వేకన్సీస్, డీఈవో పూల్, టెక్నికల్ ప్రాబ్లమ్ వల్ల ఏర్పడిన అరైజింగ్ వేకన్సీల వివరాలను కమిషనరు కార్యాలయానికి విద్యాశాఖ అధికారులు పంపుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న కొంతమంది ఉపాధ్యాయులు అనుకూల పాఠశాలలను దక్కించుకునేందుకు అధికారపార్టీ నేతల ద్వారా జీవోను తెప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నట్టు సమాచారం.

గాల్లో 50 మంది టీచర్లు

జిల్లాలో ఇప్పటి వరకు వివిధ సబ్జెక్టులకు సంబంధించిన దాదాపు 50మంది టీచర్లు ఖాళీలు లేకపోవడంతో గాల్లో వుండాల్సిన పరిస్థితి ఏర్పడింది. వీరిలో 27మంది పీఈటీలు, ముగ్గురు ఫిజికల్ సైన్సు టీచర్లు, బయలాజికల్ సైన్సు టీచరు, ఐదు గురు భాషాపండితులు, సాంకేతిక సమస్యల కారణంగా తప్పుగా చూపెట్టిన అరైజింగ్ వేకన్సీలలో వున్న వివిధ సబ్జెక్టులకు చెందిన 14మంది టీచర్లు జాయిన్ అయ్యేందుకు పాఠశాలలు లేకుండా గాల్లో వున్నారు. జిల్లాలో మరో 230 ఎస్జీటీ పోస్టులను విద్యాశాఖ అధికారులు లెఫ్టోవర్ వేకన్సీల కింద బ్లాక్ చేసివున్నారు.ఈ వివరాలన్నింటినీ జిల్లా విద్యాశాఖ అధికారులు కమిషనర్ కార్యాలయానికి పంపుతున్నారు.దీంతో ఎవరెవరిని ఎక్కడెక్కడ నియమించాలో అంతా కమిషనరేట్టే చూసుకోనుంది.ఈ నియామకాల ప్రక్రియ పూర్తయి బదిలీ అయిన టీచర్లంతా వారివారి పాఠశాలల్లో జాయిన్ అయితే ఎందరికి పోస్టింగులు వస్తాయో వేచిచూడాల్సి వుంది.

ఇక ప్రీపెయిడ్ విద్యుత్ మీటర్లు

తొలుత ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు



చిత్తూరు లీగల్: ఏళ్ళ తరబడి వినియోగిస్తున్న పోస్ట్‌పెయిడ్ విద్యుత్ మీటర్లు ఇక కనుమరుగు కానున్నాయి. వీటి స్థానంలో ప్రిపెయిడ్ మీటర్ల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రస్తుతం గృహవిద్యుత్తు వినియోగానికి సంబంధించి పోస్టుపెయిడ్ మీటర్లను వాడే వినియోగదారుల ఇళ్లకు విద్యుత్‌శాఖ సిబ్బంది వెళ్లాల్సి వస్తోంది. విద్యుత్ వినియోగ రీడింగ్‌ను పరిశీలించి అక్కడికక్కడే బిల్లులను పంపిణీ చేస్తున్నారు. ఈ మేరకు విద్యుత్‌శాఖ కార్యాలయం లేదా మీసేవ కేంద్రంలో బిల్లులను చెల్లిస్తున్నారు. సకాలంలో నగదు చెల్లించని వినియోగదారులు అపరాధ రుసుం భరించాల్సి వస్తోంది. ఆధునిక టెక్నాలజీ అందుబాటులోకి రావడంతో ప్రిపెయిడ్ మీటర్ల ఏర్పాటుపై ట్రాన్స్‌కో దృష్టి సారించింది. ఇందుకనుగుణంగా వినియోగదారులు ముందస్తుగా డబ్బు చెల్లిస్తే, ఆ మేరకు విద్యుత్తు సరఫరా అవుతుంది. ఖాతాలో డబ్బు ఖాళీ అవగానే సరఫరాకు బ్రేక్ పడుతుంది. దీంతో ఇంటింటికీ విద్యుత్ సిబ్బంది తిరిగి రీడింగ్ నమోదు చేసే పనిఉండదు. కాగా, ప్రిపెయిడ్ మీటర్లను తొలుత ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ప్రభుత్వ శాఖలు విద్యుత్ బిల్లులు సక్రమంగా చెల్లించడం లేదన్న విమర్శలు రావడంతో ఈ దిశగా చర్యలు చేపట్టింది.

కొనసాగుతున్న గ్రామీణ డాక్‌సేవక్‌ల సమ్మె

ఆగిన రూ.3.80 కోట్ల ఉపాధి చెల్లింపులు

చిత్తూరు కలెక్టరేట్: అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలంటూ జిల్లావ్యాప్తంగా గ్రామీణ డాక్‌సేవక్‌లు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారంతో నాలుగో రోజుకు చేరుకుంది. నగర తపాలా ప్రధాన కార్యాలయం వద్ద నిర్వహించిన దీక్షా శిబిరంలో దాదాపు 400 మంది ఉద్యోగులు పాల్గొన్నారు. పలు సంఘాల నాయకులు తమ మద్దతు ప్రకటించారు. కాగా, గ్రామీణ డాక్‌సేవక్‌ల సమ్మెతో గ్రామాల్లో పనిచేసే ఉపాధి కూలీలకు నాలుగు రోజులుగా రూ.3.80 కోట్ల బిల్లుల చెల్లింపు ఆగింది. మరోవైపు తపాలా సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సమ్మెలో భాగంగా సోమవారం తపాలా ఉద్యోగులు నగరంలో ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించి కలెక్టర్ ప్రద్యుమ్నను కలసి సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్ష, కార్యదర్శులు నారాయణస్వామి, జి.రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



సమ్మెలో పాల్గొన్న తపాలా శాఖ ఉద్యోగులు

సోదరుడి ఆచూకీ చెప్పాలని

అక్కాచెల్లెళ్లకు చిత్రహింసలు

మదనపల్లె పోలీసుల వైఖరిపై తీవ్ర విమర్శలు

మదనపల్లె అర్బX : డిగ్రీ విద్యార్థినిని కులాంతర వివాహం చేసుకున్న యువకుడి ఆచూకీ తెలుసుకునేందుకు పోలీసులు ఆ యువకుడి అక్కను,చెల్లెలిని స్టేషX కు రప్పించారు. వారు తమకేమీ తెలియదనడంతో మూడురోజుల పాటు స్టేషX లోనే ఉంచుకుని చిత్రహింసలకు గురి చేశారు.బాధితుల కథనం మేరకు.. పుంగనూరు మండలం చింతలవారిపల్లెకు చెందిన గాయత్రి(19) మదనపల్లెలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల్లో ఫస్టియర్ చదువుతూ..స్థానిక ఉమెX్స హాస్టల్‌లో ఉంటోంది. మదనపల్లె విజయనగర్‌కాలనీకి చెందిన సునీల్‌కుమార్(25)తో ఏడాది కిందట పరిచయమైంది.వీరి ప్రేమవివాహానికి తల్లిదండ్రులు అడ్డుచెప్పడంతో ఈనెల 9న ఇంట్లో నుంచి వెళ్లిపోయి వివాహం చేసుకున్నారు. ఈ క్రమంలో హాస్టల్ వార్డెX రమాదేవి ఫిర్యాదు మేరకు వX టౌX పోలీసులు విద్యార్థిని అదృశ్యం కేసునమోదు చేసి విచారణ చేపట్టగా..గాయత్రి, సునీల్‌కుమార్ ప్రేమవివాహం చేసుకున్నట్లు తెలిసింది. ఈక్రమంలో పోలీసులు సునీల్ ఆచూకీ తెలుసుకునేందుకు మూడురోజుల కిందట అతని అక్క గీతాంజలి(28), చెల్లెలు శిరీష(16)లను స్టేషX కు రప్పించి విచారించారు.మూడురోజుల పాటు స్టేషX లోనే ఉంచుకుని చిత్రహింసలకు గురి చేశారు. ఈ విషయం తెలుసుకున్న మాలమహానాడు నాయకులు యమలా సుదర్శనం, గుండా మనోహర్, కులవివక్ష పోరాట సమితి(కేవీపీఎస్)నాయకులు శ్రీనివాసులు బాధితులకు మద్దతుగా నిలిచి వారిని బాధితులను చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తీసుకొచ్చారు.డాక్టర్ రామచంద్ర ప్రసాదరావు బాధితులకు చికిత్స అందించాక మహిళావార్డుకు తరలించారు.గీతాంజలి, శిరీషాలపై దాడి చేసిన ఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్లపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోతే మానవ హక్కుల కమిషX కు ఫిర్యాదు చేస్తామని యమలా సుదర్శనం తదితరులు హెచ్చరించారు. ఈవిషయమై సీఐ నిరంజX కుమార్, ఎస్ఐ సుకుమార్‌లను వివరణ కోరగా..వారిద్దరినీ స్టేషX కు రప్పించడం వాస్తవమేనని, అయితే చిత్రహింసలకు గురి చేశామనేది అవాస్తవమన్నారు.



మాలమహానాడు నాయకులతో గీతాంజలి, శిరీష

బెల్ట్‌షాప్ నిర్వాహకురాలి అరెస్టు

శ్రీకాళహస్తి అర్బన్ : ఏర్పేడు మండలంలోని పాపానాయుడు పేటలో బెల్ట్ షాపు నిర్వహిస్తున్న ఓ మహిళ (60)ను టాస్క్‌ఫోర్స్ అధికారులు అరెస్టు చేశారు. టాస్క్‌ఫోర్స్ అధికారి మోహX శనివారం పాపానాయుడుపేటలో దాడులు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఏర్పేడు మండలం కందాడకు చెందిన ఓ మహిళ బెల్ట్ షాపు నిర్వహిస్తుండగా అదుపులోకి తీసుకున్నారు. ఆమె నుంచి 50 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు.ఆమె సమీపంలోని గురూ వైX్స నుంచి మద్యం కొనుగోలు చేసినట్టు గుర్తించారు.మద్యం సీసాలతోసహా శ్రీకాళహస్తి ఎక్సైజ్ స్టేషX కు తరలించారు. కేసు నమోదు చేసి, నిందితు రాలిని రిమాండ్‌కు పంపారు. దాడుల్లో టాస్క్‌ఫోర్స్ అధికారులు రూప్‌కుమార్, భాస్కరరాజు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్

అధీకృత అధికారి వివరాలు:
పేరు : T. భాస్కరX
మొబైల్ నం : 9445395273, 9445860134
ల్యాండ్‌లైన్ నం: 044-28881006, 28881015

శాఖ చిరునామా:
"రెడ్ క్రాస్ బిల్డింగ్స్" 32, మాంటియత్ రోడ్,
ఎగ్మోర్, చెన్నై-8, ఫోన్ నం: 044-2888 1008
ఇ-మెయిల్ ID: sbi.04105@sbi.co.in

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద బ్యాంకుకు చార్జ్ చేయబడిన చర మరియు స్థిరాస్తుల అమ్మకం

SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** అధీకృత అధికారిగా క్రింది సంతకందారు దిగువ ఆస్తులను లాంఛనప్రాయ స్వాధీనం చేసుకొన్నారు.
దిగువ తెలిపిన నియమ నిబంధనలపై "ఎక్కడ ఎలా ఉన్నది అలా" మరియు " ఏది ఉంటే అదే ప్రాతిపదికపై" బ్యాంకు బకాయిల వసూలు కొరకు దిగువ తెలిపిన కేసులలో చార్జ్ చేసిన ఆస్తుల ఇ-వేలం (SARFAESI చట్టం, 2002 క్రింద) **25.09.2017**న నిర్వహించబడునని యావన్మందికి తెలియజేయడమైనది.

రుణగ్రహీత పేరు : 1. M/s. PMR ఫుడ్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, నం.14, ప్లాట్ నం.2036, 15వ మెయిన్‌రోడ్, అన్నా నగర్ వెస్ట్, చెన్నై-600040, మరియు **ఫ్యాక్టరీ :** చెన్నై తిరుపతి రోడ్, NH 205, కీలగరం గ్రామం, నారాయణవనం మండలం, చిత్తూరు జిల్లా, ఆం.ప్ర.

హామీదారు(ల) పేరు : 1. శ్రీ. P. ముత్తువేల్‌రాజ్, 2. శ్రీమతి సంగమిత్ర, 3. M/s. PMR సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్, అందరి నివాసం: నం.14, ప్లాట్ నం.2036, 15వ మెయిన్‌రోడ్, అన్నానగర్ వెస్ట్, చెన్నై-600040.

ఆస్తులను విక్రయించి రాబట్టుకొనవలసిన బకాయి మొత్తాలు : 10.08.2017 నాటికి **రూ.34,31,66,687/-** (రూపాయలు ముప్పై నాలుగు కోట్ల ముప్పై ఒక్క లక్షల అరవైఆరు వేల ఆరు వందల ఎనభై ఏడు మాత్రమే) + తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు. **సెక్షX 13(2) క్రింద డిమాండ్ ప్రకటన తేది : 11.07.2014.**

టైటిల్ డీడ్ హోల్డరు పేరు : M/S. PMR ఫుడ్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్

స్థిరాస్తుల వివరణ

ఐటం నం.1: a) పట్టా నం.554 క్రింద పట్టాదారు పాస్‌బుక్ నం.264738 క్రింద కవర్ చేయబడిన కీలగరం గ్రామ పరిధులు, నం.34, నారాయణవనం మండలం, పుత్తూరు సబ్ జిల్లా, శ్రీబాలాజీ రిజిస్ట్రేషన్ జిల్లా, చిత్తూరు జిల్లా వద్దగల దానిపై నిర్మించిన భవనంతోసహా భూమి యావత్తు.

క్ర. సం	మెట్ట సర్వే నం.	విస్తీర్ణం 1ఎ/సెంట్లు	హెక్టార్లు	క్ర. సం	మెట్ట సర్వే నం.	విస్తీర్ణం 1ఎ/సెంట్లు	హెక్టార్లు	క్ర. సం	మెట్ట సర్వే నం.	విస్తీర్ణం 1ఎ/సెంట్లు	హెక్టార్లు
01	90-7A	ఎ.0.30 సెంట్లు	0.121	06	99-8A	ఎ.0.85 సెంట్లు	0.344	11	99-9C	ఎ.0.62 సెంట్లు	0.251
02	90-7B	ఎ.0.02 సెంట్లు	0.008	07	99-8B	ఎ.0.84 సెంట్లు	0.340	12	105-15C	ఎ.0.03 సెంట్లు	0.012
03	91-2C	ఎ.0.28 సెంట్లు	0.113	08	99-8C	ఎ.0.84 సెంట్లు	0.340	13	105-17A	ఎ.0.04 సెంట్లు	0.016
04	98-3	ఎ.0.48 సెంట్లు	0.193	09	99-9A	ఎ.0.61 సెంట్లు	0.247	14	105-17B	ఎ.0.26 సెంట్లు	0.105
05	98-4	ఎ.0.41 సెంట్లు	0.165	10	99-9B	ఎ.0.62 సెంట్లు	0.251	మొత్తం విస్తీర్ణం		**ఎ.6.20 సెంట్లు**	**2.511**

b) పట్టా నం.554 క్రింద పట్టాదారు పాస్‌బుక్ నం.264738 క్రింద కవర్ చేయబడిన కీలగరం గ్రామ పరిధులు, నం.34, నారాయణవనం మండలం, పుత్తూరు సబ్ జిల్లా, శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ జిల్లా, చిత్తూరు జిల్లా వద్దగల భవనంతో సహా భూమి యావత్తు.

క్ర.సం.1	**మెట్ట సర్వే నం.98-5**	**విస్తీర్ణం 1 ఎకరం/సెంట్లు: ఎ 1.66 సెంట్లు**	**హెక్టార్లు : 0.672**

ఐటం నం.1 : (a)&(b) ఎ 7.86 సెంట్ల మొత్తం విస్తీర్ణం మరియు దిగువ ఉమ్మడి సరిహద్దులు కలిగి ఉన్నవి. ఉత్తరం : పుత్తూరు నుండి పిచ్చటూరు రోడ్, దక్షిణం : మురుగేషన్, రంగనాథం, పిచ్చయ్య మరియు చిన్న దొరై మొ॥లగు వారి భూములు, తూర్పు : P. సుదర్శన రెడ్డి మరియు P.సుధాకర్ మామిడి తోట, పశ్చిమం : రామచంద్ర రాజు మరియు అరుణాచలం భూములు. (డాక్యుమెంట్ నం. 1823/09, తేది: 07.09.09 క్రింద కవర్ చేయబడినది)

ఐటం నం.2 : పట్టా నం.554 క్రింద పట్టాదారు పాస్‌బుక్ నం.264738 క్రింద కవర్ చేయబడిన కీలగరం గ్రామ పరిధులు, నం.34, నారాయణవనం మండలం, పుత్తూరు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ జిల్లా, చిత్తూరు జిల్లా వద్ద భవనంతో సహా భూమి యావత్తు. (డాక్యుమెంట్ నం.1822 ఆఫ్ 2009, తేది : 07.09.2009 క్రింద కవర్ చేయబడినది)

క్ర. సం	మెట్ట సర్వే నం.	విస్తీర్ణం 1ఎ/సెంట్లు	హెక్టార్లు	క్ర. సం	మెట్ట సర్వే నం.	విస్తీర్ణం 1ఎ/సెంట్లు	హెక్టార్లు	క్ర. సం	మెట్ట సర్వే నం.	విస్తీర్ణం 1ఎ/సెంట్లు	హెక్టార్లు
01	91-3	ఎ.0.44 సెంట్లు	0.178	02	95-1B	ఎ.0.01½ సెంట్లు	0.006	03	95-2	ఎ.0.01½ సెంట్లు	0.006
								మొత్తం విస్తీర్ణం		**ఎ.0.47 సెంట్లు**	**0.190**

దిగువ ఉమ్మడి సరిహద్దులు : ఉత్తరం : పుత్తూరు నుండి పిచ్చటూరు రోడ్, దక్షిణం : PMR ఫుడ్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఫౌండర్ & ఛైర్మన్ P. ముత్తువేల్ రాజు భూములు, తూర్పు : P.సుధాకర్ మరియు P.దివాకర్ భూములు, పశ్చిమం : PMR ఫుడ్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఫౌండర్ & ఛైర్మన్ P.ముత్తువేల్ రాజు భూములు.

టైటిల్ డీడ్ హోల్డరు పేరు : శ్రీ P. ముత్తువేల్ రాజు

ఐటం నం.3 : పట్టా నం.232 క్రింద పట్టాదారు పాస్‌బుక్ నం: K219632 క్రింద కవర్ చేయబడిన కీలగరం గ్రామ పరిధులు, నం.34, నారాయణవనం మండలం, పుత్తూరు సబ్ జిల్లా, శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ జిల్లా, చిత్తూరు జిల్లా వద్దగల దానిపై నిర్మించిన భవనంతో సహా భూమి యావత్తు.(డాక్యుమెంట్ నం.2424 ఆఫ్ 2009, తేది : 26.10.2009 క్రింద కవర్ చేయబడినది)

క్ర. సం	మెట్ట సర్వే నం.	విస్తీర్ణం 1ఎ/సెంట్లు	హెక్టార్లు	క్ర. సం	మెట్ట సర్వే నం.	విస్తీర్ణం 1ఎ/సెంట్లు	హెక్టార్లు	క్ర. సం	మెట్ట సర్వే నం.	విస్తీర్ణం 1ఎ/సెంట్లు	హెక్టార్లు
01	97-1A	ఎ.0.40 సెంట్లు	0.162	03	97-1C	ఎ.0.78 సెంట్లు	0.315	05	97-3	ఎ.0.10 సెంట్లు	0.04
02	97-1B	ఎ.0.40 సెంట్లు	0.162	04	97-2	ఎ.0.49 సెంట్లు	0.198	06	97-4	ఎ.0.44 సెంట్లు	0.178
								మొత్తం విస్తీర్ణం		**ఎ.2.61 సెంట్లు**	**1.055**

దిగువ ఉమ్మడి సరిహద్దులు : ఉత్తరం : PMR ఫుడ్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ భూములు మరియు సుదర్శన్ రెడ్డి మామిడి తోట, దక్షిణం : అరుణా నది, తూర్పు : పిచ్చయ్య భూములు, పశ్చిమం : పిచ్చయ్య భూములు.

ఐటం నం.4 : పట్టా నం.233 క్రింద పట్టాదారు పాస్‌బుక్ నం: K219633 క్రింద కవర్‌చేయబడిన కీలగరం గ్రామ పరిధులు, నం.34, నారాయణవనం మండలం, పుత్తూరు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ జిల్లా, చిత్తూరు జిల్లా వద్దగల భవనంతో సహా భూమి యావత్తు. (డాక్యుమెంట్ నం.2423 ఆఫ్ 2009 తేది: 26.10.2009 క్రింద కవర్ చేయబడినది)

క్ర. సం	మెట్ట సర్వే నం.	విస్తీర్ణం 1ఎ/సెంట్లు	హెక్టార్లు	క్ర. సం	మెట్ట సర్వే నం.	విస్తీర్ణం 1ఎ/సెంట్లు	హెక్టార్లు		విస్తీర్ణం 1ఎ/సెంట్లు	హెక్టార్లు
01	97-5	ఎ.0.22 సెంట్లు	0.089	02	97-6	ఎ.0.36సెంట్లు	0.145	మొత్తం విస్తీర్ణం	**ఎ.0.58 సెంట్లు**	**0.234**

క్ర.సం.1 కొరకు సరిహద్దులు : ఉత్తరం : పిచ్చయ్య భూమి, దక్షిణం : అరుణా నది, తూర్పు : పిచ్చయ్య భూమి, పశ్చిమం : ముత్తువేల్ రాజు భూములు, క్ర.సం.2 కొరకు సరిహద్దులు : ఉత్తరం : సుదర్శన్ రెడ్డి మామిడి తోట, దక్షిణం : అరుణా నది, తూర్పు : సుదర్శన్ రెడ్డి మామిడి తోట నుండి అరుణా నదికు వెళ్లే దారి, పశ్చిమం : పిచ్చయ్య భూములు.

ఐటం నం.5 : M/s. PMR ఫుడ్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ప్లాంట్ & మెషినరీ: M/s. PMR ఫుడ్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ప్లాంట్ & మెషినరీ, అనుబంధాలు, ఫిటింగ్స్, ఫిక్చర్స్, అటాచ్‌మెంట్స్ మరియు అన్ని ఇతర డెవలప్‌మెంట్స్.

(ఐటం నం.1 నుండి 5 ఒక లాట్‌లో విక్రయించబడతాయి) **రిజర్వు ధర: రూ.10,76,00,000/-** (పది కోట్ల డెబ్బై ఆరు లక్షల రూపాయలు మాత్రమే) ఇందుకు తక్కువగా ఆస్తులు విక్రయించబడదు.	**బయానా (EMD) రిజర్వు ధరలో 10% అనగా (ఐటం నం.లు 1 నుండి 5) రూ.1,07,60,000/-**	**బిడ్ పెంపుదల మొత్తం : రూ.5,00,000/- (పైన తెలిపిన ఐటం నం.లు. 1 నుండి 5 కొరకు)**

ఇ-వేలం తేది మరియు సమయం : తేది: 25.09.2017; సమయం: 60 నిమిషాలు
ఐటం నం.1 నుండి 5కి : మ.2.00 గం. నుండి మ.3.00 గం. వరకు,
ప్రతి దానికి 5 నిమిషాల అపరిమిత విస్తరణలతో

బయానా చెల్లింపు : ఖాతా నం. 30043981091, ఖాతా పేరు : **SBI, స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, చెన్నై,** నిర్వహించు ప్రదేశం : మా **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండస్ట్రియల్ ఫైనాన్స్ బ్రాంచ్,** నం. 157ఎ, అన్నా సాలై, చెన్నై-600002, **బ్రాంచ్ కోడ్ : 9930, IFSC కోడ్ SBIN0009930,** లబ్ధిదారు పేరు : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదా ఏదేని జాతీయ లేదా షెడ్యూల్డ్ బ్యాంక్‌లో తీసిన □**SBI, స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, చెన్నై**□పేరున తీసిన డీడీ రూపంలో చెల్లించాలి.

పాల్గొనుటకు అభ్యర్థన లెటర్/ KYC డాక్యుమెంట్లు/బయానా రుజువు మొ.నవి దాఖలుకు తేది, సమయం : 22.09.2017న లేదా ఆలోగా సా.4.00 గం.లకు

ఆస్తుల తనిఖీకి తేది, సమయం : ఐటం నం.1 నుండి 5కు 12.09.2017న ఉ.11.00 గం.ల నుండి సా.4.00 గం.ల మధ్య

"ఎక్కడ ఎలా ఉన్నది అలా" మరియు **"ఏది ఉంటే అదే ప్రాతిపదిక"**పై ఇ-వేలము 'ఆన్‌లైన్' ద్వారా నిర్వహించబడును. బ్యాంకు యొక్క ఆమోదిత సేవా ప్రొవైడరు **M/s e-Procurement Technologies Ltd (ETL)** ద్వారా వెబ్ పోర్టల్ **(https://sbi.auctiontiger.net)** వద్ద వేలం నిర్వహించబడును. ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్డు ఫారము, ప్రకటన, ఆన్‌లైన్ వేలం అమ్మకం యొక్క సాధారణ నియమ, నిబంధనలు కలిగిన ఇ-వేలం టెండరు డాక్యుమెంట్ **1) www.sbi.co.in, 2) https://sbi.auctiontiger.net, 3) http://tenders.gov.in**లలో లభించును.
అధీకృత అధికారి యొక్క ఉత్తమ పరిజ్ఞానము మరియు సమాచారము మేరకు ఆస్తి/ఆస్తులపై ఎట్టి తాకట్టు రుణభారములూ లేవు. అయినప్పటికినీ తమ బిడ్డు దాఖలు చేయుటకు ముందుగా ఆస్తిని ప్రభావితంచేయు క్లెయిములు/ హక్కులు/ బకాయిలు మరియు వేలము వేయబడుచున్న ఆస్తి/ఆస్తుల టైటిల్, తాకట్టు రుణభారములకు సంబంధించిన తమ వ్యక్తిగత విచారణలను కాగోరు బిడ్డర్లు తామే స్వయముగా చేపట్టవలెను. బ్యాంకు తరపున ఏ విధమైన బాధ్యత లేదా ప్రాతినిధ్యములను ఇ-వేలం ప్రకటన తీర్మానించజాలదు మరియు తీర్మానించగలదని భావించరాదు. బ్యాంకునకు తెలిసిన లేదా తెలియని ప్రస్తుతము ఉన్న, అన్ని భవిష్య తాకట్టు రుణభారములతో ఆస్తి/ఆస్తులు విక్రయించబడుచున్నాయి. ఏవేని మూడవ పార్టీ క్లెయిములు/ హక్కులు/ బకాయిలకు అధీకృత అధికారి/ సెక్యూర్డు క్రెడిటార్ ఏవిధంగాను బాధ్యులు కాజాలరు.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద నిర్దేశించిన నియమ/ నిబంధనలకు లోబడి అమ్మకము జరుగును.
ఇ-వేలం ఇతర నియమ నిబంధనలు దిగువ వెబ్‌సైట్లలో ప్రచురించబడతాయి :
(i) www.sbi.co.in (ii) https://sbi.auctiontiger.net (iii) http://tenders.gov.in
ఆదాయ పన్ను చట్టంలోని సెక్షన్ 194-IA ప్రొవిజన్ల క్రింద ఈ అమ్మకం జరుగును.

ప్రదేశము : చెన్నై
తేదీ : 11.08.2017

అసిస్టెంట్ జనరల్ మేనేజర్ &
అధీకృత అధికారి

వరసిద్ధుడి సేవలో తెలంగాణ చీఫ్‌విప్

ఐరాల(కాణిపాకం): వరసిద్ధి వినాయకస్వామి దర్శనార్థం శనివారం తెలంగాణ చీఫ్‌విప్ ఈశ్వర్ కాణిపాకం విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన్ను ఆలయ సూపరింటెండెంట్ స్వాములు ఆహ్వానించి స్వామి దర్శన ఏర్పాట్లను చేశారు. అనంతరం ఆలయ మూషిక మండపంలో వేదపండితులు చీఫ్‌విప్‌ను వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో ఆలయ ఇన్‌స్పెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



కుటుంబసభ్యులతో చీఫ్‌విప్ ఈశ్వర్

పరిశోధనలపై దృష్టి సారించాలి

ఏపీఎస్ఎస్‌డీసీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ

పూతలపట్టు: విద్యార్థులు పరిశోధనల పైనా దృష్టి సారించాలని ఏపీఎస్ఎస్‌డీసీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ కోరారు. మండలంలోని వేము ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్‌డే నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని పెంపొందించేందుకు ఏపీఎస్ఎస్‌డీసీ ఆధ్వర్యంలో పలు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. వేము కళాశాల ఛైర్మన్ చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించడానికి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు గుర్తుచేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఓబులేశు, డైరెక్టర్లు నరేంద్రబాబు, సాయిశిరీష పాల్గొన్నారు. అనంతరం లక్ష్మీనారాయణ పూతలపట్టు గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న డిజిటల్ క్లాసులను పరిశీలించారు. విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచిపేరు తేవాలని కోరారు.



ఫ్రెషర్స్‌డేలో మాట్లాడుతున్న డాక్టర్ లక్ష్మీనారాయణ

రేపు రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు

గంగాధరనెల్లూరు/పూతలపట్టు/తవణంపల్లె: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం, 24వతేదీ సబ్సిడీ రుణాల మంజూరు కోసం నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు జరుగుతాయని ఎంపీడీవో షైలా తెలిపారు. సోమవారం ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ, క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ల , కల్లుగీత కార్మికులు, 24న ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. నిరుద్యోగులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను తీసుకుని రావాలని ఆమె కోరారు.

22న పూతలపట్టులో..

పూతలపట్టు మండల పరిధిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ల రుణలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు 22న ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలు జరుగుతాయని ఎంపీడీవో శ్రీదేవి తెలిపారు.

24న తవణంపల్లెలో..

ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్ల రుణాల మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులకు ఈనెల 24న ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రవికుమార్ తెలిపారు. ఆ రోజు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు.

పట్టుబడిన గొలుసు దొంగ



దామలచెరువు: మహిళ మెడలో గొలుసు చోరీ చేసిన ఓ దొంగకు ప్రజలు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. దామలచెరువు పంచాయతీ కొత్తపల్లెకు చెందిన ఎస్.ఆదెమ్మ ఆదివారం పోలిశెట్టిపల్లెలో జరిగే మహాభారత యజ్ఞం ఉత్సవాలకు వెళ్లింది. అనంతరం రాత్రి స్వగ్రామం వస్తుండగా, ఓ యువకుడు ఆమె మెడలోని బంగారు గొలుసు అపహరించాడు. దీంతో ఆదెమ్మ కేకలు విన్న స్థానికులు దొంగను వెంబడించి పట్టుకున్నారు. అనంతరం యువకుడికి దేహశుద్ధి చేసి పాకాల పోలీసులకు అప్పగించారు.

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

దామలచెరువు: ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఎంఈవో బాబ్జి సూచించారు. పంచాయతీ పరిధిలోని పోలిశెట్టిపల్లె, గుండ్లగుటపల్లె, తురకపల్లె ప్రాథమిక పాఠశాలలను శనివారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరును పరిశీలించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు సృజనాత్మకంగా పాఠ్యాంశాలను బోధించాలని కోరారు. మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతగా వండి వడ్డించాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎంలు భువనేశ్వరి, లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు సురేష్ కుమార్, జయబాల, సీఆర్పీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

‘సంకల్పసిద్ధి’ సాధనకు ప్రజలు సహకరించాలి

వాడవాడలా గ్రామసభలు

గంగాధరనెల్లూరు: ఆరు అంశాలతో నిర్దేశించిన సంకల్పసిద్ధికి ప్రజలు సహకరించాలని ఎంపీడీవో షైలా పిలుపునిచ్చారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సంకల్పసిద్ధి గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పరిశుభ్రత, అందరికీ మరుగుదొడ్లు, పేదరిక నిర్మూలన, అక్షరాస్యత, నీరు-ప్రగతి, లంచం ఇవ్వను... తీసుకోను అన్న అంశాలపై ప్రజల్లో చైతన్యం కలిగితేనే పథకం విజయవంతం అవుతుందన్నారు. ప్రతి పంచాయతీలో గ్రామసభల పర్యవేక్షణకు పలు శాఖల అధికారులను నియమించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ షేక్ అబ్దుల్‌గఫూర్, సూపరింటెండెంట్ రెడ్డిబాబు, కార్యదర్శి బొజ్జయ్య, డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

తవణంపల్లెలో: ఆరు అంశాల సాధన లక్ష్యంగా ముందుకు సాగుదామని ఎంపీపీ సరళ కుమారి కోరారు. దిగువమాఘంలో జరిగిన సభలో జడ్పీటీసీ వెంకటేష్ చౌదరి, సర్పంచ్ కుమార్‌నాయుడు, మండల టీడీపీ అధ్యక్షుడు వల్లేరు వేణుగోపాల్ నాయుడు పాల్గొన్నారు.

పాకాలలో: పేదరికం లేని దేశాన్ని తీర్చిదిద్దుతామని అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చాముండేశ్వరి, ఎంపీడీవో అమరనాథ్, ఏపీఎం నరసింహులు, సర్పంచ్ కస్తూరి, ఎంపీటీసీలు గౌతమి, ప్రభావతి, వార్డుసభ్యుడు దేవసహాయం పాల్గొన్నారు.

దామలచెరువులో: పంచాయతీ కార్యాలయ ఆవరణలో కార్యదర్శి యుగంధర్ ఆధ్వర్యంలో సంకల్పసిద్ధి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నవభారత నిర్మాణంలో భాగస్వాములు అవుదామంటూ ప్రజలు ప్రతిజ్ఞ చేశారు.

పాలసముద్రంలో: వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంతో అందరూ ఆరోగ్యంగా ఉంటారని ఎంపీడీవో రుక్మిణమ్మ అన్నారు. స్థానిక సభలో సర్పంచ్ రాణెమ్మ, కార్యదర్శి కల్పన పాల్గొన్నారు.

పూతలపట్టులో: ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని తహసీల్దార్ సుధాకరయ్య అన్నారు. పోటుకనుమ సభలో ఆయన మాట్లాడుతూ గాంధీజీస్ఫూర్తితో ప్రతిఒక్కరు మరుగుదొడ్లు నిర్మించుకోవాలని కోరారు. కులమతాలు భేదాలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీదేవి, ఎంఈవో కృష్ణారెడ్డి, ఏపీవో నారాయణ స్వామి, ఏపీఎం సింగన్న పాల్గొన్నారు.

గుడిపాలలో: మండలంలోని అన్ని పంచాయతీల్లో సంకల్పసిద్ధి కార్యక్రమం జరిగింది. జడ్పీటీసీ సుమతి, ఎంపీపీ దీపశ్రీ పాల్గొని ఆరు అంశాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మల్లికార్జున, ఈవోఆర్డీ శివయ్య, సింగిల్‌విండో అధ్యక్షుడు చంద్రశేఖర్ నాయుడు, సర్పంచ్‌లు జయచంద్ర, మునిరత్నం పాల్గొన్నారు.





పోటుకనుమలో మాట్లాడుతున్న తహసీల్దార్ సుధాకరయ్య - జీడీనెల్లూరులో ఎంపీడీవో షైల

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



సభలో ప్రసంగిస్తున్న జడ్జి దేవేంద్రరెడ్డి

పాకాల: చట్టాలు, పౌరహక్కులపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి బి.దేవేంద్రరెడ్డి కోరారు. పులిచెర్ల మండలం కొమ్మిరెడ్డిగారిపల్లెలో శనివారం న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూ క్రయవిక్రయాలకు సంబంధించి రికార్డులు సక్రమంగా ఉన్నాయా అని పరిశీలించుకోవాలన్నారు. సర్వే చేసి హద్దులు నిర్ణయిస్తే వివాదాలకు తావుండదని సూచించారు. తల్లిదండ్రులు బాధ్యతగా పిల్లలను పెంచాలనీ, వివాహాలను తప్పక రిజిష్టర్ చేయించాలని సూచించారు. లోక్‌అదాలత్‌లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో న్యాయవాదులు జి.గురుస్వామి నాయుడు, చిన్నరెడ్డప్పనాయుడు, గౌరీశంకరరాజు, చంద్రమోహన్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

పెనుమూరులో ‘సంకల్పసిద్ధి’ సభలు

పెనుమూరు: ప్రభుత్వ పథకాల వైపు ప్రజలను ఆకర్షించేలా చేయడమే సంకల్పసిద్ధి సభల లక్ష్యమని ఎంపీపీ హరిబాబు నాయుడు, జడ్పీటీసీ రుద్రయ్య నాయుడు అన్నారు. శనివారం మండలకేంద్రంలో జరగిన సంకల్పసిద్ధి సభలో వారు మాట్లాడుతూ అవినీతి రహితపాలన లక్ష్యంగా చంద్రబాబు ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో పార్వతమ్మ, ఏఎంసీ అధ్యక్షుడు మోహన్ నాయుడు, ఎంపీటీసీలు తలారి రెడ్డెప్ప, రాధమ్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాల్‌బ్యాడ్మింటన్‌ లో పెనుమూరు హవా



జోనల్ పోటీల విజేతలతో పీడీ తదితరులు

పెనుమూరు: బాల్ బ్యాడ్మింటన్ జోనల్స్ పోటీల్లో స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులు మునిరాజులు, హేమాద్రి, చందు, తరుణ్, భానుప్రకాష్ ప్రతిభ చూపి విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విజేతలకు పీడీ షీల్డ్‌ను అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది మార్చిలో గంగాధరనెల్లూరులో బాల్ బ్యాడ్మింటన్ జోనల్స్ పోటీలు జరిగాయన్నారు. ఇందులో విద్యార్థులు ప్రతిభ చూపి ప్రథమ బహుమతిని పొందారని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈశ్వర నాయుడు, నాగరాజులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ విద్యార్థులకు అభినందన

పాకాల: స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఎన్‌సీసీ విద్యార్థులను శనివారం కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమ్మ, అధ్యాపకులు అభినందించారు. ఇటీవల తిరుపతిలో నిర్వహించిన ప్రత్యేక శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు పాల్గొని ప్రతిభ చూపారు. పతకాలు సాధించిన కిరణ్‌కుమార్, అనిల్‌కుమార్, ఆంజనేయులు, భరత్, ఉదయ్‌కుమార్, తరుణ్‌కుమార్‌ను ఎన్‌సీసీ అధికారి సుధాకర్, అధ్యాపకులు యశ్వంత్, ఎం.వెంకట ఎర్రయ్య, బాబు, ప్రసాద్ తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.

సినిమా గైడ్

చిత్తూరు

రాఘవ	లై
దేవి	టాయ్‌లెట్
గురునాథ	ఫిదా
ఎంఎస్ఆర్	జయ జానకి నాయక
విజయలక్ష్మి	నేనేరాజు నేనే మంత్రి
చాణక్య	నక్షత్రం
వెంకటేశ్వర	పొదువాగ ఎన్‌ మనసు తంగం
ఆనంద్	రాక్షసి

ప్రతిఒక్కరూ ఓ మొక్క నాటాలి: జడ్పీటీసీ

ఐరాల: ప్రతిఒక్కరు తమ జీవితకాలంలో ఓ మొక్క నాటాలని జడ్పీటీసీ లత కోరారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన ‘వనం-మనం’ కార్యక్రమంలో జరిగిన ర్యాలీలో ఆమె మాట్లాడుతూ.. పచ్చదనం అధికంగా ఉంటేనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమన్నారు. చెట్లను ఇష్టారాజ్యంగా నరకడం మానవ మనుగడకే ప్రమాదమన్నారు. పాఠశాలు, గ్రామాల రోడ్లపక్కన మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం దామోదర్ నాయుడు, డీఆర్వోలు థామస్ సుకుమార్, మోహన్‌కుమార్, ఎఫ్‌బీవో శంకరప్ప, ఏబీవో గణేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న జడ్పీటీసీ తదితరులు

అర్ధగిరిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి : సప్తగిరి ప్రసాద్

తవణంపల్లె: ప్రముఖ పుణ్యక్షేత్రం అర్ధగిరి వీరాంజనేయ ఆలయాన్ని పర్యాటకకేంద్రంగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ సప్తగిరి ప్రసాద్ కోరారు. శనివారం తిరుపతి పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రిని ఆయన కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్రంతోపాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నిత్యం అధికసంఖ్యలో భక్తులు అర్ధగిరి వస్తుంటారని చెప్పారు. భక్తులకు అవసరమైన వసతులు కల్పించాలనీ, పుణ్యక్షేత్ర చారిత్రక ప్రాశస్త్యాన్ని ప్రాచుర్యంలోకి తీసుకురావాలని పేర్కొన్నారు. పాలక మండలి ఏర్పాటుతో ఆలయాభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు.


ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

ఇంటర్వ్యూలకు 513 మంది హాజరు

చిత్తూరు కల్చరల్: ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్ల రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. రూరల్ మండల పరిధిలో 619 మంది దరఖాస్తు చేసుకోగా, 513 మంది హాజరైనట్లు ఎంపీడీవో శ్రీనివాసన్ తెలిపారు. త్వరలో రుణాల మంజూరుకు అర్హులైన అభ్యర్థుల వివరాలను వెల్లడిస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

నవసమాజ నిర్మాణానికి కృషి చేద్దాం

మేయర్ కఠారి హేమలత


సభలో మాట్లాడుతున్న మేయర్ హేమలత


ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజలు

చిత్తూరు రూరల్/చిత్తూరు కల్చరల్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే రోగాలు దరిచేరవని మేయర్ కఠారి హేమలత అన్నారు. శనివారం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక సీఆర్సీ కేంద్రంలో సంకల్పసిద్ధి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది ప్రాణత్యాగం చేశారన్నారు. మహనీయుల ఆశయ సాధన లక్ష్యంగా నవ సమాజ నిర్మాణానికి కృషి చేయాలన్నారు. పేదరిక నిర్మూలనకు సీఎం చంద్రబాబు పలు పథకాలు అమలు చేస్తున్నట్లు గుర్తుచేశారు. అర్హులైన ప్రతిఒక్కరు ప్రభుత్వ లబ్ధిని పొందిన పుడే దేశాభివృద్ధి సాధ్యమని చెప్పారు. కార్యక్రమంలో సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో ఆధ్వర్యంలో..

నవభారత నిర్మాణం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీవో శ్రీనివాసన్ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సంకల్పసిద్ధి, నవభారత నిర్మాణ ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1942లో దేశ స్వాతంత్ర్య సమరయోధులు చేసిన ప్రతిజ్ఞ 'క్విట్ ఇండియా' అన్నారు. 2022 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను తయారు చేయాలని పిలుపునిచ్చారు. కుల, మతరహిత భారత్ కోసం ప్రతిజ్ఞ చేద్దామన్నారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ చలపతి, సర్పంచ్ నీలకంఠం నాయుడు, టీడీపీ నేత జయచంద్ర నాయుడు పాల్గొన్నారు.

నేడు కుప్పానికి డిప్యూటీ స్పీకర్ మండలి

చిత్తూరు కలెక్టరేట్: రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధ ప్రసాద్ రెండురోజుల జిల్లా పర్యటనకు ఆదివారం వస్తున్నట్లు కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు డిప్యూటీ స్పీకర్ విజయవాడ నుంచి విమానంలో బయలుదేరి 3.15 గంటలకు బెంగుళూరు చేరుకుంటారు. కొద్దిసేపు విశ్రాంతి తీసుకుని 3.50 గంటలకు అక్కడి నుంచి రోడ్డుమార్గంలో బయలుదేరి సాయంత్రం 6.30 గంటలకు కుప్పం చేరుకుంటారు. రాత్రి అక్కడే బస చేసి, సోమవారం ఉదయం 10 గంటలకు ద్రవిడ యూనివర్శిటీలో జరిగే పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 3 గంటలకు కుప్పం నుంచి కారులో బయలుదేరి 5.30 గంటలకు బెంగుళూరు విమానాశ్రయం చేరుకుంటారు. 6.35 గంటలకు విజయవాడ బయలుదేరి వెళ్తారని కలెక్టర్ పేర్కొన్నారు.

సమస్యలు పరిష్కరించని ఉద్యోగుల జీతం కట్: కమిషనర్



చిత్తూరు రూరల్: ప్రజా సమస్యలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించని అధికారుల జీతం కట్ చేస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం హెచ్చరించారు. శనివారం సాయంత్రం ఆయన తన చాంబర్‌లో పలు విభాగాల అధికారులు, సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పలురకాల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిర్ణీత గడువు విధించినట్లు గుర్తుచేశారు. లేదంటే నిర్లక్ష్యం వహించిన అధికారి జీతంలో రోజుకు రూ.50 వంతున కోత విధించి బాధితులకు అందజేస్తామన్నారు. ఉద్యోగులు సమయపాలన పాటించాలనీ, మధ్యాహ్న భోజన విరామ సమయం అరగంట తీసుకోవాలని సూచించారు. పూలమార్కెట్‌ను కొంగారెడ్డి పల్లెకు తరలించామనీ, ఈ విషయం ప్రజలు గుర్తించాలని సూచించారు.

విద్యార్థులు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలి: నాగశైలజ


నోటు పుస్తకాల పంపిణీలో నాగశైలజ

చిత్తూరు రూరల్: విద్యార్థులు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని డిస్ట్రిక్ట్ లీగల్‌సెల్ అథారిటీ(డీఎల్ఎస్ఎల్ఏ) సెక్రటరీ నాగశైలజ కోరారు. శనివారం నగరంలోని కట్టు వీధిలోని సుప్రీం ఫౌండేషన్, గాయత్రి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చట్టాల పట్ల అవగాహన పెంచుకుంటే అధికశాతం సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ట్రాఫిక్ డీఎస్పీ గిరిధర్ మాట్లాడుతూ చిన్ననాటి నుంచే విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని కోరారు. కార్యక్రమంలో గాయత్రి ట్రస్టు ఛైర్మన్ కోదండరామ్ పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం


కేక్ కట్ చేస్తున్న ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

చిత్తూరు కల్చరల్: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలను శనివారం నగర ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తపోవనం ఆశ్రమంలో ఫొటో, వీడియోగ్రాఫర్ల సంఘం నాయకులు చిన్నారుల సమక్షంలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. పలువురు మాట్లాడుతూ మాటల్లో చెప్పలేని భావాలను ఫొటోగ్రాఫర్లు ఒక్క చిత్రంతో చెప్పగలుగుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నగర ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు రమేష్‌బాబు, కార్యదర్శి కాశీశ్వర్‌రెడ్డి, సహకార్యదర్శి నాగచంద్ర, పాత్రికేయులు సుభాష్, కృష్ణ, జయరాజ్, సంజీవ్‌రెడ్డి, మురహరి రెడ్డి, సభ్యులు పవన్ కుమార్, అశోక్, వసంత్, ఫొటో, వీడియోగ్రాఫర్లు శివకుమార్, మహేష్, మురళి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు గణేశ ఉత్సవ కమిటీ సమావేశం

చిత్తూరు రూరల్/చిత్తూరు కల్చరల్: నగర ఎల్‌జీబీ కళ్యాణ మండపంలో ఆదివారం ఉదయం 11 గంటలకు నగర గణేశ ఉత్సవ కమిటీ సమావేశం జరుగుతుందని కమిటీ కన్వీనర్ రామభద్ర తెలిపారు. వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించే నిర్వాహకుల సమస్యలపై సమావేశంలో చర్చిస్తామని చెప్పారు.

నేడు వరసిద్ధి కళాక్షేత్ర వార్షికోత్సవం

జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆదివారం శ్రీవరసిద్ధి కళాక్షేత్రం 16వ వార్షికోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు మొగిలయ్యశెట్టి తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే సభలో కళాకారులు, సంఘ సేవకులు, రచయితలకు ప్రతిభా పురస్కారాలను అందజేస్తామని చెప్పారు.

ఏటీఎం దొంగ..

ఓ ఇంజనీరింగ్ విద్యార్థి

● జల్సాల కోసం అడ్డదారులు ● పోలీసులకు చిక్కిన నిందితుడు



వివరాలు వెల్లడిస్తున్న ఈస్ట్ డీఎస్పీ మునిరామయ్య

తిరుపతి (విద్య): బీటెక్.. కంప్యూటర్ సైన్స్ చదివాడు. ఆ పరిజ్ఞానాన్ని ఉపాధికి కాకుండా నేరాలకు ఉపయోగించాడు. ఏటీఎంల వద్ద బాధితుల దృష్టి మరల్చి చోరీలకు పాల్పడేవాడు. చివరకు పోలీసులకు దొరికిపోయాడు తిమ్మరాయప్ప(32). తిరుపతి ఈస్ట్ డీఎస్పీ మునిరామయ్య, సీఐ రామకిషోర్ శనివారం మీడియాకు వెల్లడించిన వివరాల ప్రకారం.. కర్ణాటక రాష్ట్రం మాలూరుకు చెందిన తిమ్మరాయప్ప కంప్యూటర్ సైన్సులో ఇంజనీరింగ్ చదివాడు. జులాయిగా తిరుగుతూ దురలవాట్లకు బానిసయ్యాడు. వీటికి సులభంగా డబ్బు సంపాదించాలని నేరాల వైపు దృష్టి మళ్లించాడు. ఇందులో భాగంగా.. ఏటీఎం కేంద్రాల వద్ద తిష్ట వేస్తాడు. ఎవరైనా ఏటీఎం కార్డు మిషన్‌లో పెట్టి పాస్‌వర్డ్ కొట్టగానే ఏటీఎం స్క్రీన్‌పై ఫింగర్‌తో నొక్కుతాడు. దీంతో స్క్రీన్ ఆఫ్ అవుతుంది. కరెంటు పోయిందని, మిషన్ పనిచేయడం లేదని బాధితులను నమ్మిస్తాడు. వాళ్లు వెళ్లాక.. స్క్రీన్ ఆన్ కాగానే ఆ నగదు డ్రా చేస్తాడు. ఇలా.. గతేడాది మే నెలలో కొర్లగుంట ఎస్‌బీఐ ఏటీఎం వద్ద ఓ వ్యక్తిని మోసగించి అతడి ఖాతా నుంచి రూ.2.8 లక్షలు డ్రా చేశాడు. తిరుపతి రైల్వే స్టేషన్ వద్ద ఉన్న ఎస్‌బీఐ ఏటీఎంలో రూ.59 వేలు.. అక్కడే ఇండియన్ బ్యాంకు ఏటీఎం మిషన్ సాంకేతిక సమస్య తెలుసుకుని దొంగలించిన ఏటీఎం కార్డు ద్వారా రూ.పది వేలు డ్రా చేశాడు. ఈ ఏడాది జూన్ 30న ఆర్టీసీ బస్టాండు ఎదురుగా గల ఆంధ్రాబ్యాంకు ఏటీఎం వద్ద రూ.15 వేలు డ్రా చేసుకున్నాడు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఇలా తిరుపతిలోనే రూ.4.04 లక్షలు అక్రమంగా పొందాడు. ఈ క్రమంలో ఎయిర్ బైపాస్ రోడ్డులోని ఎస్‌బీఐ ఏటీఎం వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న తిమ్మరాయప్పను అదుపులోకి తీసుకున్నాడు. ఇతడి వద్ద మూడు ఏటీఎం కార్డులు, రూ.1.8 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. కేసు ఛేదించిన సీఐ రామకిషోర్, ఎస్ఐ ఈశ్వరయ్య, సిబ్బంది ఆనంద్, శ్రీనివాసులను డీఎస్పీ మునిరామయ్య అభినందించారు.

'అడ్వాన్సు' మోసం..!

● ఇళ్ల ప్లాట్లకు ముందుగా నగదు వసూలు
● ఆపై రిజిస్ట్రేషన్ చేయని వైనం
● వీవీఆర్ హౌసింగ్ పేరిట దౌర్జన్యం

తిరుపతి (నేరవిభాగం): తియ్యటి మాటలు చెబుతారు. అందమైన వెంచర్ల బ్రోచర్లు చూపుతారు. 'అడ్వాన్సు'గా కొంత కడితే చాలంటారు. ఆపై వాయిదాల పద్ధతి ఉందంటారు. ఇలా.. అడ్వాన్సు తీసుకుని స్థలం రిజిస్టర్ చేయకుండా మోసాలకు పాల్పడిన ఇద్దరిని తిరుపతి క్రైం పోలీసులు అరెస్టు చేశారు. క్రైం డీఎస్పీ వెంకట కొండారెడ్డి మీడియాకు వెల్లడించారు. తిరుపతిలోని శ్రీనివాసపురానికి చెందిన వెంకటరవిచంద్ర (42), శ్రీకాళహస్తివాసి కె.రసరాయనాయుడు (39)తో కలిసి కృష్ణా జిల్లా పెడన మండలం బల్లిపరుకు చెందిన వాకా వాసుదేవరావు వీవీఆర్ హౌసింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నెలకొల్పారు. తిరుపతి నగరం అన్నమయ్య కూడలిలో 2005లో కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. తిరుపతి, తొట్టంబేడు, శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాల్లో తిరుమల గ్రీన్ గార్డెన్స్ పేరుతో వెంచర్లు వేశామంటూ నకిలీ బ్రోచర్లు, మ్యాప్‌లను ముద్రించారు. వీటిని చూపి మొదట కొంత అడ్వాన్సు చెల్లించి.. మిగతా మొత్తాన్ని సులభ వాయిదాల్లో చెల్లించవచ్చంటూ మభ్యపెట్టారు. ఇలా అడ్వాన్సు రూపేణా పెద్ద మొత్తంలో వసూలు చేశారు. ఈ క్రమంలోనే తొట్టంబేడు మండలం లింగమనాయుడుపల్లెలో వెంచర్ వేశామని, అందులో ఒక ప్లాట్ రిజిస్టర్ చేయిస్తామంటూ రేణిగుంటకు చెందిన ఎన్.గీత నుంచి రూ.1,83,000 తీసుకున్నారు. ఆ తర్వాత తమ కార్యాలయాన్ని ఎత్తేశారు. రసరాయనాయుడు, వెంకటరవిచంద్రలకు గీత పలుసార్లు ఫోనుచేసి తన ప్లాట్ గురించి అడిగారు. చివరకు.. ప్లాటు లేదు.. రిజిస్ట్రేషనూ లేదని తమకు పెద్దపెద్ద వాళ్లు తెలుసని, కట్టిన డబ్బుకూడా ఇచ్చేది లేదంటూ బెదిరించారు. దీనిపై గతనెల 30న అర్బన్ జిల్లా ఎస్పీ అభిషేక్ మహంతిని బాధితురాలు కలిసి న్యాయం చేయాలని కోరారు. ఈ కేసు బాధ్యతను ఆయన తిరుపతి క్రైం డీఎస్పీ వెంకటకొండారెడ్డికి అప్పగించారు. డీఎస్పీ ఆదేశాలతో క్రైం సీఐ సత్యనారాయణ కేసు నమోదుచేసి ఎస్ఐలు నరసింహ, మోహన్, మరికొంతమంది సిబ్బందితో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలింపు చేపట్టారు. రసరాయనాయుడు, వెంకటరవిచంద్రను అన్నమయ్య కూడలివద్ద శనివారం ఉదయం అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. మూడో నిందితుడైన వాకా వాసుదేవరావు ఆచూకీ తెలియరాలేదన్నారు. అతడిపై హైదారాబాద్‌లోనూ ఇలాంటి కేసులే ఉన్నాయని, త్వరలో అతడిని పట్టుకుంటామన్నారు.



నిందితులను చూపి.. వివరాలు వెల్లడిస్తున్న క్రైం డీఎస్పీ వెంకటకొండారెడ్డి

రూ.3 లక్షలు లాక్కెళ్లారు

● చంద్రగిరిలో దుండగుల దురాగతం
● గాలిస్తున్న పోలీసులు



తొండవాడ మదరసాలోని సీసీ ఫుటేజీని పరిశీలిస్తున్న సీఐ శివప్రసాద్

చంద్రగిరి: ఆ రైతులను అనుసరిస్తూ వచ్చారు. బ్యాంకు నుంచి తీసుకొచ్చిన రూ.3 లక్షల నగదు సంచి లాక్కెళ్లారు. చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద.. రద్దీ సమయంలో దుండగుల బరితెగింపిది. పోలీసులు తెలిపిన ప్రకారం.. చంద్రగిరి మండలం దానామూర్తిపల్లెకు చెందిన దేవరాజులునాయుడు, ఆయన బావమరిది గజపతి నాయుడుకు వ్యవసాయమే జీవనాధారం. తమ అవసరాల నిమిత్తం నగదు కోసం శనివారం వీరు ద్విచక్ర వాహనంలో చంద్రగిరిలోని బ్యాంకుకు వచ్చారు. బీవోఐలో రూ.లక్ష డ్రా చేసుకున్నారు. అక్కడే ద్విచక్ర వాహనాన్ని నిలిపి.. నడుచుకుంటూ ఎస్బీఐ(ఏడీబీ)కి వెళ్లి రూ.రెండు లక్షలు తీసుకున్నారు. ఈ మొత్తాన్ని గజపతినాయుడు కవరులో పెట్టుకున్నారు. అనంతరం ఇద్దరూ ద్విచక్ర వాహనం వద్దకు వెళ్లేందుకు టవర్ క్లాక్ వద్దకు చేరుకున్నారు. ఇంతలో ఇద్దరు గుర్తు తెలియని యువకులు బైకుపై వచ్చి గణపతి నాయుడు వద్దనున్న నగదు కవర్‌ను బలవంతంగా లాక్కొని అతివేగంగా తిరుపతి వైపు వెళ్లారు. గణపతినాయుడు, దేవరాజులు నాయుడు వేసిన కేకలతో స్థానికులు దుండగులను వెంబడించినా ఫలితం లేకుండా పోయింది. బాధితుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. దుండగుల విషయమై అన్ని చెక్‌పోస్టులకు సీఐ శివప్రసాద్ సమాచారమిచ్చారు. అనంతరం తొండవాడలోని మదర్సా వద్దనున్న సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలించారు.

చిత్తూరు-వి.కోట వయా తిరుపతి

సిక్స్‌లేన్ ఎక్స్‌ప్రెస్ హైవే ప్రతిపాదన

భూసేకరణ పనులకు వందరోజుల గడువు

చిత్తూరు కలెక్టరేట్: చిత్తూరు(కుక్కలపల్లె) నుంచి వెంకటగిరికోట(వి.కోట) వరకు వయా తిరుపతి(సి.ఐలవరం) మీదుగా సిక్స్‌లేన్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణనానికి జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. మొత్తం 72 కిలోమీటర్ల పొడవున నిర్మించే రహదారి కోసం వందరోజుల్లో ప్రాథమిక సర్వే, భూ సేకరణ పూర్తి చేయాల్సి ఉంది. ఈ దిశగా చర్యలు చేపట్టాలని రెవెన్యూ, సర్వేశాఖ యంత్రాంగానికి కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న ఆదేశాలు జారీచేశారు. చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలోని కుక్కలపల్లె నుంచి తిరుపతి రూరల్ మండలంలోని సి.ఐలవరం వరకు సిక్స్‌లేన్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. ఇందుకనుగుణంగా చిత్తూరు, యాదమరి, తవణంపల్లె, ఐరాల, చంద్రగిరి, పాకాల, తిరుపతి రూరల్ మండలాల పరిధిలోని 29 గ్రామాల నడుమ 72 కి.మీ. మేర రహదారి నిర్మాణం జరగనుంది. ప్రస్తుతం చిత్తూరు నగరం నుంచి తిరుపతి నడుమ పలు రైల్వేగేట్లు ఉన్నాయి. 60కిపైగా రైళ్లు నిత్యం ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తున్నందున ప్రతి గేటు వద్ద 15 నిమిషాల పాటు వాహనాలు ఆగిపోతున్నాయి. రహదారి ఇరుకుగా ఉండడం తదితర సమస్యల దృష్ట్యా ప్రత్యామ్నాయం వైపు జిల్లా యంత్రాంగం దృష్టి సారించింది. దీంతో అరవై మీటర్ల వెడల్పుతో సిక్స్‌లేన్ ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణం చేపట్టేందుకు యంత్రాంగం నిర్ణయించింది. ఈ మేరకు నేషనల్ హైవే అధికారులు 29 గ్రామాల నడుమ రోడ్డు అలైనేషన్‌కు ఆయా భూముల్లో పిగ్‌మార్కింగ్ చేయాల్సి ఉంది. ఇక చెట్లు, స్థిరాస్తులు, బోర్లు, ఇళ్లు, భూములు తదితర వివరాలపై రెవిన్యూశాఖ సర్వే చేపట్టనుంది. భూసేకరణ జరపాల్సిన స్థలాల సర్వేను సర్వేశాఖ చేపడుతుంది. ఇక హైవే ప్రాజెక్టు కన్సల్టెంట్లు సిక్స్‌లేన్‌కు సంబంధించి 'త్రీడీ' ప్రతిపాదనలు సిద్ధం చేయాలి. దీంతో భూ సేకరణ తదితర పనులన్నీ వంద రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

నాన్ సబ్సిడీ కిరోసిన్ విక్రయాలకు డీలర్ల నుంచి దరఖాస్తుల ఆహ్వానం: డీఎస్వో

చిత్తూరు కలెక్టరేట్: నాన్ సబ్సిడీ కిరోసిన్ విక్రయాలకు జిల్లాలోని హోల్‌సేల్ డీలర్ల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డీఎస్వో చాముండేశ్వరి తెలిపారు. గతంలో చౌకదుకాణాలకు నీలిరంగు కిరోసిన్ సరఫరా చేసే 18 మంది డీలర్లకు ఈ అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. నీలిరంగు కిరోసిన్ పంపిణీ రద్దు దృష్ట్యా బహిరంగ మార్కెట్‌లో తెల్లరంగు కిరోసిన్ విక్రయాలకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. డీలర్లు రూ.500 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి జేసీకి దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనంతరం బహిరంగ మార్కెట్‌లో కిరోసిన్ విక్రయాలకు ఐఓసీ, బీపీసీ, హెచ్‌పీ కంపెనీలు ప్రతినెలా అలాట్‌మెంట్ ఇస్తాయని పేర్కొన్నారు. కాగా, నిర్ణీత ధరకే కిరోసిన్ విక్రయాలు చేపట్టాల్సి ఉందని గుర్తుచేశారు.

స్విమ్స్ డాక్టర్, విద్యార్థులకు బెస్ట్ బర్సరీ అవార్డు

తిరుపతి (ఆటోనగర్): స్విమ్స్ హాస్పిటల్ న్యూక్లియర్స్ మెడిసిన్ విభాగానికి రెసిడెంట్ డాక్టర్, ఇంటర్న్‌షిప్ విద్యార్థి డాక్టర్ ఎస్.మునీంద్రకుమార్, కె.ప్రియాంక బెస్ట్ పోస్టర్ ప్రెజెంటేషన్ బర్సరీ అవార్డు అందుకున్నారని స్విమ్స్ డైరెక్టర్, వీసీ డాక్టర్ టీఎస్ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈనెల 1,2, 13 తేదీల్లో తమిళనాడు కోయంబత్తూ రు కోవై మెడికల్ అండ్ హాస్పిటల్‌లో జరిగిన ఆన్యువల్ కాన్ఫరెన్స్ ఆఫ్ సొసైటీ ఆఫ్ న్యూక్లియర్ మెడిసిన్ (ఎస్ ఎన్ఎంఐ సదరన్ చాప్టర్ - 2017) సదస్సులో స్వి మ్స్ నుంచి వారు పాల్గొన్నారని తెలిపారు. 'లార్జ్ వెస్సెల్స్ వాస్క్యులైటిస్ వ్యాధిలో ఎఫ్-18 ఎఫ్‌డీజీ పెట్ సిటీ ప్రాముఖ్యత, రోల్ ఆఫ్ డీజీ పెట్-సిటీ ఇన్ ఎవాల్యుయేషన్ ఆఫ్ లార్జ్ వెస్సెల్స్ వాస్క్యులైటిస్' అనే అంశంపై మునీంద్రకుమార్ పోస్టర్ ప్రెజెంటేషన్‌కు అ వార్డు లభించిందని పేర్కొన్నారు. 'కంపారిజన్ ఆఫ్ ఆటో మేషన్ డెప్త్ కరెక్షన్ వర్సెస్ మాన్యువల్ డెప్త్ కరెక్షన్ క్యాలిక్యులేషన్ ఆఫ్ జీఎఫ్ఆర్ ఇన్‌గేట్స్ రీనల్ ప్రాసెసింగ్ ఇన్ ప్రోస్పెక్టివ్ రీనల్ డోనార్స్' అనే అంశంపై స్విమ్స్ న్యూక్లియర్ మెడిసిన్ టెక్నాలజీ ఇంటర్న్‌షిప్ విద్యార్థిని కె.ప్రియాంక ఇచ్చిన పోస్టర్ ప్రెజెంటేషన్‌కు బెస్ట్ బర్సరీ అవార్డు లభించిందని ఆయన తెలిపారు. వారిని వీసీతో పాటు రిజిస్ట్రార్ డాక్టర్ టీసీ కళావత్, ఫ్యా కల్టీ డాక్టర్లు తదితరులు అభినందించారు.

అండర్ -14 ఫుట్ బాల్ జిల్లా జట్టు ఎంపిక

తిరుపతి(క్రీడలు): అనంతపురంలో ఆదివారం నుంచి జరగనున్న రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల అండర్-14 ఫుట్ బాల్ బాలుర జట్టు ఎంపిక చేశారు. తిరుపతి ఎస్వీ ఆర్ట్స్ కళాశాల క్రీడా మైదానంలో జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ శనివారం ఎంపిక పోటీ నిర్వహించింది.

జట్టు : బి. మేఘనాథరెడ్డి, సి.యశ్వంత్, జె.విజయబహదూర్, కేజేహెచ్. హర్షిత్, జి. వెంకటేష్, బి. ఉదయ్‌కిరణ్‌రెడ్డి, సీహెచ్ శివ, కె.హర్షవర్ధన్, కె. సాహిత్‌కుమార్, టి.నాగేంద్రబాబు, జె.మోహన్‌కృష్ణ, కె.భవిష్, పి.మురళి, ఎం.జయప్రకాష్, ఎల్.హరీష్, ఎన్.మోహిత్ ఎంపికయ్యారని అధ్యక్షుడు శేషారెడ్డి, జట్టు మేనేజర్లుగా వై.తరుణ్‌కుమార్‌రెడ్డి, బి.అచ్చుత్ నియమించామన్నారు. ఎంపికైన జట్టును కార్యదర్శి డి.జగన్నాథరెడ్డి, బీజేపీ నాయకులు ఎంఆర్ రాజు అభినందించారు.



ఫుట్ బాల్ అండర్ -14 జిల్లా బాలుర జట్టు

సూక్తి

మనిషి ఔన్నత్యానికి కొలబద్ద మేధస్సు కాదు హృదయం

- మదర్ థెరిసా

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. వియంన ▸ ....
2. రకొత ▸ ....
3. రంశిబి ▸ ....
4. కివాలి ▸ ....

టంగ్ ట్విస్టర్స్

1. If you're keen on stunning kites and cunning stunts,buy a cunning stunning stunt kite.
2. Two tiny tigers take two taxis to town.

ఔనా!

ఆస్ట్రేలియాలో 10 వేల బీచ్‌లు ఉన్నాయి. రోజుకో బీచ్‌ను సందర్శించినా 27 ఏళ్లు పడుతుంది.





ఎవరైనా పిల్లలు బాగా హుషారుగా ఉంటే అబ్బో ఈ అబ్బాయికి తెలివి అంతా ఇంతా కాదు అని అంటుంటారు. మరి నిజంగా తెలివిని పరీక్షలించాలంటే? ఓ వ్యక్తిని మేధావిగా గుర్తించాలంటే? అవి తెలుసుకోవడానికే ఓ పరీక్ష ఉంది.. అదే - 'ఐక్యూ(Intelligence Quotient) టెస్ట్. మహామహులే ఆ పరీక్షలో నెగ్గాలంటే తలలు పట్టుకుంటారు. అలాంటిది తెలివితేటల్లో ప్రఖ్యాత శాస్త్రవేత్తలు అల్బర్ట్ ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌ల స్థాయిని దాటేశాడు ఓ తెలుగు కుర్రాడు. అతడే బండి యశ్వంత్ .

ఐక్యూ 162.. భాషలు 5

తెలివితేటలకు తూకం వేయాలంటే.. 'ఐక్యూ'(ఇంటెలిజెన్స్ కోషంట్) పరీక్షలో సత్తా చాటాల్సిందే. అందులో నెగ్గితే.. ప్రపంచ మేధావుల జాబితాలో ఒకరిగా పేరు పొందొచ్చు. బ్రిటన్‌లో ఈమధ్యే జరిగిన ఐక్యూ టెస్ట్‌లో మన తెలుగు అబ్బాయి మెరిశాడు. పన్నెండేళ్ల 'బండి యశ్వంత్' 162 మార్కులు గానూ, 162 సాధించి(ఐక్యూ పరీక్షలో అత్యధిక మార్కులు) ఔరా అనిపించాడు. వృత్తిరీత్యా యశ్వంత్ కుటుంబం లండన్‌లోని 'రీడింగ్'లో నివాసముంటుంది. యశ్వంత్ తండ్రి కృష్ణమోహన్, తల్లి మాధవి లత సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా చేస్తున్నారు. కృష్ణమోహన్ స్వస్థలం తెనాలి(గుంటూర్)లోని కొలకలూరు కావడం విశేషం.



బ్రిటన్‌లో ఉన్న 'మెన్సా' క్లబ్ ఐక్యూను పరీక్షించడంలో ఎంతో ప్రఖ్యాతి చెందింది. ప్రపంచంలోనే అతి పురాతమైన ఐక్యూ క్లబ్ ఇదే కావడం విశేషం. 1964లో రోలాండ్ బెరిల్, డాక్టర్ లాన్స్‌వేర్ కలిసి దీన్ని ప్రారంభించారు.

Mensa
The High IQ Society

'నేను ఈ విజయాన్ని నమ్మలేకపోతున్నాను. ఎంతో ఆనందంగా ఉంది. నాకు పజిళ్లు పూర్తి చేయడమంటే భలే సరదా. రూబిక్ క్యూబ్ సాల్వ్ చేసేదాకా పట్టు వదలను. త్వరలోనే ముంబైలో జరిగే 'ప్రపంచ రూబిక్ క్యూబ్ టోర్నమెంట్'లో పాల్గొనబోతున్నాను. నాకు ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులంటే చాలా ఇష్టం. భవిష్యత్తులో మంచి వ్యాపారవేత్తను కావాలని అనుకుంటున్నాను. కాల్పనిక కథలు చదువుతుంటాను. కొత్త టెక్నాలజీ గురించి ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతుంటాను. కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించాను. క్రికెట్ నా ఫేవరేట్ గేమ్. జర్మనీ, ఫ్రెంచి, స్పానిష్ భాషల్లో కూడా మాట్లాడగలను. ప్రస్తుతం లాటిన్, రష్యన్ భాషలను నేర్చుకుంటున్నాను. 'ఆస్ట్రానమీ క్లబ్'లో నేను ఓ మెంబర్‌ని కూడా. నాకు ఇష్టమైన పనిని, మనసు పెట్టి చేస్తాను'.

- యశ్వంత్

ఐక్యూ టెస్ట్ పరీక్ష ఎలా ఉంటుందంటే..

- ఇందులో రెండు పేపర్లు ఉంటాయి. ఒకటి 'కెటెల్ 3బీ పేపర్'. రెండోది 'కల్చర్ ఫెయిర్ స్కేల్'. ఈ రెండూ కలిపి రెండున్నర గంటల పరీక్ష ఇది. మొదటి పేపర్లో 42 ప్రశ్నలుంటే, రెండో దాంట్లో 250 ప్రశ్నలు ఉంటాయి.
- ఇందులో కష్టమైన ఇంగ్లీష్ పదాలకు అర్థాలు, వ్యతిరేక పదాలతో పాటు, బంధుత్వ ప్రశ్నలు, చిక్కులెక్కలు, మెదడు స్థాయిని పరీక్షించే తార్కిక ప్రశ్నలుంటాయి.

నవ్వుల్ నవ్వుల్

ఇద్దరు మేధావుల మాటలు..

మిస్టర్ మేధావి లింగం : ఒరేయ్! నువ్వు గేదె మీద వెళ్తున్నావు కదా. నిన్ను పోలీసులు పట్టుకుంటారు.

మిస్టర్ మేధావి గంగ : ఎందుకురా?

మిస్టర్ మేధావి లింగం : నువ్వు హెల్మెట్ పెట్టుకోలేదు కదా!

మిస్టర్ మేధావి గంగ : ఒరేయ్ ఇది ఫోర్ వీలర్. అందుకే బెల్టు పెట్టుకున్నా చూడు.

మిస్టర్ మేధావి లింగం : !!!!!!!!

చెప్పగలరా?

ఉరిలో ఉన్నా
కానీ గురిలో లేను

మేడలో ఉన్నా
కానీ మేనులో లేను

రాతలో ఉన్నా
కానీ రాయిలో లేను

అయితే ఇంతకీ
నేనెవర్నో
చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : ఉడత

జంతర్‌మంతర్ : 1. వినయం 2. కొరత
3. శిబిరం 4. వాకిలి

జంబ్లింగ్ వర్డ్స్ : 1.COLD 2.SOFT
3.RIDE 4.LIKE

జంబ్లింగ్ వర్డ్స్


ఈ కింది పదాలను సరిచేయండి

1. LCOD ▸ ....
2. STOF ▸ ....
3. DERI ▸ ....
4. KELI ▸ ....


రంగులు వేయండి



దారి కనుక్కోండి



బొమ్మ గీయండి





ఆదివారం ప్రత్యేకం

స్వతంత్రానికి పూర్వం నుంచీ చిత్తూరు జిల్లా సహకార సంస్థలకు పేరుమోసింది.ఆ క్రమంలోనే చిత్తూరు సహకార పట్టణ బ్యాంకు 1907 ఆగస్టు 27న ఏర్పాటైంది. 400 మంది సభ్యులతో మొదలైన బ్యాంకు ప్రయాణం 2004 నాటికి 38 వేలమందితో రాష్ట్రంలోనే ఉన్నత శ్రేణి బ్యాంకుల్లో ఒకటిగా ఆవిర్భవించింది. ఆరు శాఖలు, 200 మంది సిబ్బంది, కోట్లాది విలువైన సొంత ఆస్తులు, రూ. 38 కోట్ల డిపాజిట్లు, ఏడాదికి రూ. 167 కోట్ల టర్నోవరుతో రాష్ట్రంలో ఆదర్శప్రాయమైన సహకార బ్యాంకుగా నిలిచింది.

- ఆంధ్రజ్యోతి, చిత్తూరు

చిత్తూరు టౌన్ బ్యాంకుకు

నూట పదేళ్ళు

- అప్రతిహతంగా 90యేళ్ల ప్రస్థానం
- పారబాట్లతో సుప్త చేతనావస్థలో పదేళ్లు
- మూడేళ్ళ వ్యవధిలో అద్భుత పునరుజ్జీవం


కోర్ బ్యాంకింగ్ సిస్టమ్‌ను ప్రారంభిస్తున్న మాజీమంత్రి బొజ్జల గోపాలకృష్ణా రెడ్డి జడ్పీ చైర్‌పర్సన్ గీర్వాణి చంద్రప్రకాష్, ఎమ్మెల్యే సత్యప్రభ తదితరులు

అధిక వడ్డీపై ఆశతో అధఃపాతాళానికి

2004 నాటికి వున్న పాలకవర్గం నిబద్ధత కలిగిందే. పనితీరుతో డిపాజిటర్లను మెప్పించినందున వరుసగా గెలుపొందు తూ వచ్చిన ఆ పాలకవర్గం అధిక వడ్డీలు వస్తాయన్న ఆశతో హైదరాబాదుకు చెందిన వాసవి, ప్రుడెన్షియల్, విజయ అర్బన్ సహకార బ్యాంకుల్లో రూ. 13.60 కోట్లు డిపాజిట్ చేసింది. ఆ బ్యాంకులు 2004లో దివాళా తీయడంతో చిత్తూరు టౌన్ బ్యాంకు ఒడిదుడుకులకు లోనైంది. డిపాజిటర్లు తమ మొత్తాలను వాపస్ తీసుకోవడంతో ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుపోయింది. డిపాజిటర్ల ప్రయోజనాలను పరిరక్షించడం కోసం రంగంలోకి దిగిన ఆర్‌బీఐ ఈ బ్యాంకును స్వాధీనం చేసుకుంది. కార్యకలాపాలపై ఆంక్షలు విధించింది. దాంతో 2004 నుంచీ 2014 వరకూ బ్యాంకు సుప్తచేతనావస్థలో వుండిపోయింది.

డిపాజిటర్ల త్యాగాలతోనే నిలిచిన బ్యాంకు

డిపాజిటర్లు కమిటీగా ఏర్పడి బ్యాంకు పునరుజ్జీవానికి సహకరించేందుకు సిద్ధపడ్డారు. అందులో భాగంగా వారు తమ డిపాజిట్ మొత్తాలలో 30 శాతాన్ని షేర్ క్యాపిటల్‌గా మార్చారు. మిగిలిన మొత్తాన్ని ఐదు శాతం వడ్డీతో ఐదేళ్ళ పాటు వెనక్కు తీసుకోకుండా బ్యాంకు వ్యాపారానికి వినియోగించేలా అంగీకరించారు. బ్యాంకుపై అభిమానంతో వారు తీసుకున్న ఈ రెండు నిర్ణయాలే మూసివేత ప్రమాదం నుంచీ బ్యాంకును కాపాడాయి.

మూసివేత దశ నుంచీ పునః ప్రాభవానికి....

పదేళ్ళ నామినేటెడ్ పాలకవర్గాలతో కొనసాగిన బ్యాంకుకు ఆర్‌బీఐ అనుమతితో 2014 ఫిబ్రవరిలో ఎన్నికలు జరిగాయి. ఎన్నికైన పాలకవర్గం రావడంతో బ్యాంకు కార్యకలాపాలు తిరిగి మొదలయ్యాయి. కానీ డిపాజిటర్లకు 2015 ఫిబ్రవరి నాటికి రూ. 35 కోట్ల డిపాజిట్ మొత్తాలను చెల్లించాల్సివుంది. బ్యాంకులో వున్న నగదు రూ. 14.62 కోట్లే. డిపాజిటర్ల ఒత్తిడితో బ్యాంకు శాశ్వతంగా మూతపడే పరిస్థితి తలెత్తింది.సరిగ్గా అప్పుడే బ్యాంకు అధ్యక్షుడు సదానందం అనారోగ్యంతో మృతి చెందారు. సభ్యులలో ఒకరైన షణ్ముగం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. సభ్యుల సహకారంతో ఆయన చూపిన చొరవ, తీసుకున్న నిర్ణయాలు బ్యాంకు పునఃప్రాభవానికి దారితీశాయి.

బ్యాంకుపై డిపాజిటర్లు, ప్రజల్లో నమ్మకం కలిగే చర్యలు

వందేళ్ళు దాటిన టౌన్‌బ్యాంకుపై ప్రజల్లోనూ, ముఖ్యంగా డిపాజిటర్లలోనూ నమ్మకం పెరిగేలా ప్రస్తుత పాలకవర్గం చర్యలు తీసుకుంది. పలుసార్లు ముఖ్యమంత్రి, ఇదివరకటి సహకార శాఖ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డిలను అభ్యర్థించి హైదరాబాదులో దివాళా తీసిన వాసవి, ప్రుడెన్షియల్, విజయ సహకార అర్బన్ బ్యాంకుల నుంచీ రావాల్సిన రూ. 16.84 కోట్ల బకాయిలకు గానూ రూ. 5.84 కోట్లు రాబట్టారు. అలాగే బ్యాంకుకు రావాల్సిన మొండి బకాయిలపై దృష్టి పెట్టి రూ. 2 కోట్లు వసూలు చేశారు. సభ్యుల షేర్ క్యాపిటల్ రూ. 6.01 కోట్లు, డిపాజిటర్లు తమ డిపాజిట్ల నుంచీ షేర్ క్యాపిటల్‌గా మార్చిన 30 శాతం రూ. 4.08 కోట్లు అంతా కలిపి సుమారు రూ. 18 కోట్లు అయింది. ఈ మొత్తంతో బంగారు నగలు, ఆస్తులు తాకట్టు పెట్టుకుని రుణాలివ్వడం ప్రారంభించారు. అలా స్వల్ప వ్యవధిలోనే రూ. 17.01 కోట్ల బంగారు రుణాలు, రూ. 4.26 కోట్ల ఆస్తి తాకట్టు రుణాలు, రూ. 1.34 కోట్ల ఇతర రుణాలూ కలిపి మొత్తంమీద రూ. 22.67 కోట్ల మేరకు వ్యాపారం చేశారు. అదే సమయంలో డిపాజిటర్లకు చెల్లింపులు జరుపుతూ వచ్చారు. రూ. 32 కోట్లు చెల్లించాల్సివుండగా ఇప్పటి వరకూ రూ. 27 కోట్లు చెల్లించివేశారు. ఆ సందర్భంగా డిపాజిటర్లతో మాట్లాడి అందులో కొంత మొత్తాన్ని తిరిగి బ్యాంకులో డిపాజిట్ చేసేలా ఒప్పించారు. అదే బ్యాంకు పునః ప్రాభవానికి కారణమవుతోంది. ప్రజల్లో అభద్రత, అపనమ్మకాన్ని పోగొట్టేందుకు తీసుకున్న చర్యలు ఫలించడంతో కేవలం రెండున్నరేళ్ళలోనే ఖాతాదారుల నుంచీ అనూహ్య రీతిలో రూ. 37.69 కోట్లు డిపాజిట్లుగా వచ్చాయి. సిబ్బంది సైతం తమ వేతనాల్లో 40 శాతం కోత విధించుకున్నారు. ఇక చివరగా పాలకవర్గం కూడా తమ గౌరవ వేతనాన్ని వదులుకుంది. చివరికి టీ, కాఫీలు వంటి కంటింజెంట్ ఖర్చు కూడా అధ్యక్షుడే భరిస్తున్నారు.

సడలుతున్న ఆర్‌బీఐ ఆంక్షలు

బ్యాంకును స్వాధీనం చేసుకున్న సందర్భంగా ఆర్‌బీఐ కొత్తగా సిబ్బందిని నియమించరాదని, వేతనాలు పెంచరాదని, డివిడెండ్ చెల్లించరాదని, తన అనుమతి లేకుండా కొత్తగా రుణాలివ్వరాదని, షేర్ క్యాపిటల్‌ను సభ్యులకు వెనక్కు ఇవ్వకూడదని, ఖర్చును గణనీయంగా తగ్గించుకోవాలని ఆంక్షలు విధించింది. నిర్మాణాత్మక చర్యలతో బ్యాంకు తన నష్టాలను రూ. 6.96 కోట్ల నుంచీ రూ. 2.11 కోట్లకు తగ్గించుకుంది. అదే సమయంలో 2016-17లో బ్యాంకు రూ. 2.84 కోట్ల నికర వార్షిక లాభాన్ని అందుకుంది. క్రమశిక్షణతో ఆర్‌బీఐని మెప్పించిన బ్యాంకు పాలకవర్గం ఇప్పటికే తన అనుమతి లేకుండా వ్యాపారం చేయరాదన్న ఆంక్షలను తొలగింపజేసుకుంది. ఆరు నెలల్లోగా మిగిలిన ఒకే ఒక ఆంక్షను కూడా తొలగించనుంది. దీంతో చిత్తూరు సహకార పట్టణ బ్యాంకు పూర్తిస్థాయి కార్యకలాపాలతో పునర్జన్మ ఎత్తనుంది.

మార్చి తర్వాత స్వతంత్ర బ్యాంకుగా అవతరణ



వచ్చే ఏడాది మార్చితో ఆర్‌బీఐ విధించిన ఆంక్షలన్నీ తొలగిపోనున్నందున 2018-19 నుంచీ స్వతంత్రంగా వ్యాపారం సాగించే సంస్థగా బ్యాంకు అవతరించనుంది. సంక్షోభంలోనే ఇపుడున్న మూడు శాఖల కార్యకలాపాలనూ ఆన్‌లైన్ చేసి కోర్ బ్యాంకింగ్ వ్యవస్థ ఏర్పాటు చేశాం. వచ్చే ఏడాది నుంచీ అన్ని రకాల రుణాలివ్వడంతో పాటు కొత్త శాఖలు, ఏటీఎంలను కూడా ఏర్పాటు చేయబోతున్నాం. బ్యాంకు పనితీరుతో ప్రభావితమైన ఆప్కాబ్, నేషనల్ కో ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వంటి సంస్థలు చెరి రూ. 10 కోట్లు వంతున రుణాలిచ్చేందుకు ముందుకొచ్చినా బ్యాంకు ఆస్తులు తాకట్టు పెట్టాలన్న నిబంధన నచ్చక తీసుకోలేదు. అప్పు చేయకుండానే కేవలం డిపాజిటర్లు, ఖాతాదారులు, ప్రజల నమ్మకాన్ని చూరగొనడం ద్వారానే బ్యాంకుకు పూర్వ వైభవం తేవడానికి కృషి చేస్తున్నాం.

- షణ్ముగం, చిత్తూరు టౌన్ బ్యాంకు ఛైర్మన్



డబ్ల్యూహెచ్ఒ రాయబారి మిల్కాసింగ్

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

అంతర్జాతీయం

పోలియో రహిత దేశంగా సోమాలియా

ప్రపంచ ఆరోగ్య సంస్థ సోమాలియాను పోలియో రహిత దేశంగా ఆగస్టు 13న ప్రకటించింది. మూడేళ్లగా సోమాలియాలో ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాలేదు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆఫ్ఘనిస్థాన్, నైజీరియా, పాకిస్థాన్‌లలో మాత్రమే పోలియో కేసులు నమోదవుతున్నాయి. సోమాలియాలో చివరిగా 2014లో పోలియో కేసు నమోదైంది. సోమాలియాను పోలియో రహిత దేశంగా ప్రకటించినా వ్యాధికి గురయ్యే అవకాశాలు ఉన్నందువల్ల టీకాలను నిరంతరం అందించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించింది.

బార్సిలోనాలో ఉగ్రదాడి



స్పెయిన్ లోని బార్సిలోనాలో ఆగస్టు 17న ఉగ్రవాదులు జరిపిన దాడిలో 13 మంది మరణించారు. బార్సిలోనాలోని లస్ రంబ్లస్ రహదారిలో ఉగ్రవాదులు వ్యానుతో పాదచారుల పైకి దూసుకెళ్లడంతో పలువురు గాయపడ్డారు. దాడి తమ పనేనని ఐసిస్ ఉగ్రవాద సంస్థ ప్రకటించింది. పోలీసులు ఐదుగురు ఉగ్రవాదులను కాల్చి చంపారు. పర్యాటకులు, జనసంచారంతో ఉండే ఈ దారిని దాడికి ఉగ్రవాదులు ఎన్నుకొన్నారు. 2004లో స్పెయిన్ లోని మాడ్రిడ్‌లో అల్‌ఖైదా ప్రేరేపిత ఉగ్రవాదులు రైళ్లలో పేలుళ్లకు పాల్పడటంతో 191 మంది మరణించారు.

అమెరికా ఉగ్ర జాబితాలో 'హిజ్బల్ ముజాహిదీన్'


కశ్మీర్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న హిజ్బల్ ముజాహిదీన్‌ను విదేశీ ఉగ్రవాద సంస్థగా అమెరికా ప్రకటించింది. హిజ్బల్ అధిపతి సయ్యద్ సలావుద్దీన్‌ను రెండు నెలల క్రితం అంతర్జాతీయ ఉగ్రవాదిగా అమెరికా ప్రకటించింది. 1989లో ఏర్పాటైన హిజ్బల్ కశ్మీర్‌లో పెద్ద ఉగ్రవాద సంస్థల్లో ఒకటి. తాజా ప్రకటనతో ఆ సంస్థకు నిధుల సమీకరణ కష్టతరం కానుంది. ఆంక్షల కారణంగా హిజ్బల్‌పై చట్టపరమైన సంస్థలు చర్యలు చేపట్టడానికి వీలుంటుంది.

జాతీయం

రికార్డు స్థాయిలో ఆహార ధాన్యాల దిగుబడి

దేశంలో ఆహార ధాన్యాల దిగుబడి 2016-17 సంవత్సరంలో రికార్డు స్థాయిలో నమోదైంది. 2016-17 మొత్తం 275.6 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి అయినట్టు కేంద్రం ఆగస్టు 16న ప్రకటించింది. 2015-16లో 251.7 కోట్ల టన్నుల ఆహార ధాన్యాల దిగుబడి వచ్చింది. వరి దిగుబడి 10.41 కోట్ల టన్నుల నుంచి 11.01 కోట్ల టన్నులకు పెరిగింది. గోధుమలు 9.29 కోట్ల టన్నుల నుంచి 9.83 కోట్ల టన్నులకు, పప్పు ధాన్యాలు 1.63 కోట్ల టన్నుల నుంచి 2.29 కోట్ల టన్నులకు పెరిగింది. చెరకు ఉత్పత్తి 11.98 శాతం మేర పడిపోయింది. పత్తి ఉత్పత్తి 3.01 కోట్ల బేళ్ల నుంచి 3.30 కోట్ల బేళ్లకు పెరిగింది.

ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా రాజీనామా



ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా తన పదవికి ఆగస్టు 18న రాజీనామా చేశారు. సీఈవోగా తప్పుకొన్న సిక్కాను కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్‌గా నియమించారు. తాత్కాలిక సీఈవో & ఎండీగా యూబీ ప్రవీణ్ రావును నియమించారు. 2014 జూన్ 12న సిక్కా ఇన్ఫోసిస్ సీఈవో & ఎండీగా బాధ్యతలు చేపట్టారు. 1986లో ఇన్ఫోసిస్‌లో చేరిన ఆయన ప్రస్తుతం చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సీబీఐ నేషనల్ కౌన్సిల్, నాస్కామ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో ప్రవీణ్ సభ్యుడిగా ఉన్నారు. ఇన్ఫోసిస్ బీపీవోకు కూడా ప్రవీణ్ ఛైర్మన్.

డబ్ల్యూహెచ్ఒ రాయబారి మిల్కాసింగ్

పరుగుల వీరుడు మిల్కాసింగ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ సౌహార్ద రాయబారిగా నియమితులయ్యారు. దక్షిణాసియా ప్రాంతంలో శారీరక శ్రమ పెంపుదల ఆవశ్యకతపై ప్రచారం చేయడానికి మిల్కాను ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎంపిక చేసింది. ఈ ప్రాంతంలో 2025 నాటికి శారీరక శ్రమ 90 శాతం ఉండేలా, అంటువ్యాధులు కాని రోగాల విస్తృతిని 25 శాతానికి పరిమితం చేసేలా డబ్ల్యూహెచ్ఒ కార్యాచరణ రూపొందించింది. దీనికి ప్రచారకర్తగా మిల్కాను నియమించింది.

పురస్కారం

శంకర్‌రావుకు రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకం

ఛత్తీస్‌గఢ్ పోలీస్ జవానుకు ఈ ఏడాది అత్యున్నత పోలీస్ పురస్కారం లభించింది. కమాండర్ శంకర్‌రావుకు మరణానంతరం 'రాష్ట్రపతి పోలీస్ శౌర్య' పతకాన్ని ప్రకటించారు. 2015లో నక్సల్స్‌తో జరిగిన పోరులో ఛత్తీస్‌గఢ్ పోలీస్ ప్లటూన్ కమాండర్ శంకర్‌రావు ప్రాణాలు కోల్పోయారు. పోలీస్ విభాగంలో అత్యున్నత పురస్కారంగా భావించే రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకాన్ని పొందారు.

ఐదుగురికి 'కీర్తిచక్ర'

శాంతి సమయంలో సైనికులకు ఇచ్చే రెండో అత్యున్నత పురస్కారం 'కీర్తిచక్ర'కి ఈ సారి ఐదుగురిని ఎంపిక చేశారు. వీరిలో ముగ్గురికి మరణానంతరం ప్రకటించారు. వారిలో గూర్ఖా రైఫిల్స్‌కి చెందిన హవల్దార్ గిరిస్ గురుంగ్, నాగా రెజిమెంట్‌కు చెందిన మేజర్ డేవిడ్ మన్లుం, సీఆర్పీఎఫ్ 49వ బెటాలియన్ కమాండెంట్ ప్రమోద్ కుమార్ ఉన్నారు. గార్వాలా రైఫిల్స్‌కు చెందిన మేజర్ ప్రీతం సింగ్, సీఆర్పీఎఫ్ సీనియర్ అధికారి చేతన్ కుమార్ చీతా కీర్తిచక్ర పొందిన మిగిలిన ఇద్దరు.

క్రీడలు

బల్గేరియా ఓపెన్ విజేత లక్ష్యసేన్



బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా భారత యువ క్రీడాకారుడు లక్ష్యసేన్ నిలిచాడు. బల్గేరియా రాజధాని సోఫియాలో జరిగిన టోర్నీ పురుషుల సింగిల్స్ ఫైనల్లో లక్ష్యసేన్ 18-21, 21-12, 21-17తో క్రొయేషియాకు చెందిన రెండో సీడ్ డుర్కిన్ జాక్‌పై గెలిచి టైటిల్ సొంతం చేసుకున్నాడు. లక్ష్యకు ఇది రెండో అంతర్జాతీయ టైటిల్. గతేడాది ఇండియా ఇంటర్నేషనల్ సిరీస్ టైటిల్‌ను గెలుచుకొన్నాడు. ప్రస్తుతం జూనియర్ ప్రపంచ నెంబర్ వన్‌గా ఉన్న లక్ష్యసేన్‌కు సీనియర్ విభాగంలో ఇది రెండో అంతర్జాతీయ టైటిల్.

శ్రీలంకతో టెస్ట్ సిరీస్ క్లీన్ స్వీప్



శ్రీలంకతో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌ను భారత్ 3-0తో క్లీన్ స్వీప్ చేసింది. విదేశీ గడ్డపై మూడు టెస్టుల సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన తొలి భారత జట్టుగా కోహ్లీ సేన ఘనత సాధించింది. 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్' శిఖర్ ధావన్‌కు, 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు హర్దిక్ పాండ్యకు లభించింది. చివరి టెస్టులో భారత ఇన్నింగ్స్ 171 పరుగులతో విజయం సాధించింది. తాజా విజయంతో టెస్టు ర్యాంకింగ్‌లో భారత్ 125 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

రోజర్స్ కప్ విజేత అలెగ్జాండర్

వింబుల్డన్ గెలిచి మంచి ఫామ్‌లో ఉన్న రోజర్ ఫెదరర్‌ను రోజర్స్ కప్ ఫైనల్లో జర్మనీ యువ ఆటగాడు అలెగ్జాండర్ జ్వెరెవ్ ఓడించాడు. మాంట్రియోల్‌లో జరిగిన ఫైనల్లో జ్వెరెవ్ 6-3, 6-4 తేడాతో ఫెదరర్‌ను ఓడించి కప్ గెలుచుకొన్నాడు. ఈ విజయంతో అలెగ్జాండర్ ప్రపంచ టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో ఏడో స్థానానికి చేరుకొన్నాడు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

కారప్పూస, బూందీ, మురుకులు, మిక్చర్ వంటి సంప్రదాయ చిరు ఆహార పదార్థాలు; ఆలు చిప్స్, ఫ్రెంచి ఫ్రైస్, కుర్‌కురే, ఫ్రైయామ్స్ వంటి ఆధునిక బైపాస్ స్నాక్స్ గురించి మనందరికీ తెలుసు. వీటిలో కొన్ని వంటనూనెలో ఫ్రై చేసినవి కాగా మరికొన్ని ఎక్స్‌ట్రూడెడ్ ఆహార పదార్థాలు. మధ్యాహ్న సమయంలో టీ తోపాటు స్నాక్స్‌గా/ బైపాస్ స్నాక్స్‌గా వీటిని ఎక్కువగా తింటుంటారు. ఈ ఆహార పదార్థాలు రుచిగా ఉన్నప్పటికీ కొన్ని రకాల అనారోగ్యాలకు కారణమౌతున్నాయి. అందుకే వీటికి ప్రత్యామ్నాయంగా సహజమైన గింజలను లేదా నట్స్‌ను తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. జీడిపప్పు, వేరుశనగ గింజలు, బఠాణీలు వంటివి మంచి బలవర్ధకమైన

మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్



పోషకవిలువలు ఉన్న నట్స్/ గింజలుగా పరిగణించవచ్చు. వీటిలో తక్కువ కార్బొహైడ్రేట్స్, అధిక పీచు పదార్థం, అధిక కేలరీల శక్తితోపాటు అధికంగా అన్ శాచురేటెడ్ కొవ్వు ఉంటాయి. అందుకే ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా పుష్టిగా ఉంచేందుకు తోడ్పడతాయి. వేరు శనగ గింజల్లో ఉండే మోనోశాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడానికి తోడ్పడుతున్నట్లు పరిశోధనల్లో వెల్లడయింది. అంతేకాకుండా వీటిలో పుష్కలంగా ఖనిజాలు, విటమిన్లు ఉండటం వల్ల ప్రతిరోజూ పిడికెడు వేరుశనగ గింజలను తినడం ఆరోగ్యానికి మంచిదని న్యూట్రిషనిస్టులు చెబుతున్నారు. జీడిపప్పులో అధిక అన్ శాచురేటెడ్ కొవ్వు, విటమిన్ ఇ, మెగ్నీషియం, జింక్ ఖనిజాలు అధికంగా ఉంటాయి. జీడిపప్పును తినడం వల్ల గుండె సంబంధ వ్యాధులు రాకుండా నివారించవచ్చని, మధుమేహాన్ని కూడా రానివ్వదని పరిశోధకులు తెలియజేస్తున్నారు. బఠాణీల్లో ఎముకల వృద్ధికి తోడ్పడే విటమిన్ కె, మాంగనీస్ ఖనిజాలు అధికంగా ఉంటాయి.

రెడీ టు ఈట్ స్నాక్స్ మార్కెట్: ఇటీవల మనదేశంలో ప్యాక్డ్ ఫుడ్ వినియోగం గణనీయంగా పెరుగుతూ వచ్చింది. ప్రస్తుతం రెడీ - టు - ఈట్ స్నాక్స్, నమ్‌కీన్స్ మార్కెట్ రూ.50,000 కోట్లకు పైగా ఉంది. 2014 - 19 కాలంలో సగటున ఏడాదికి 22 శాతం వృద్ధి ఉండవచ్చని పరిశ్రమ వర్గాల అంచనా. పల్లెలు, పట్టణాలు, నగరాల్లో మారుతున్న జీవన సరళి; నూతన ఉత్పత్తుల ఆవిష్కరణపై పెరుగుతున్న ఆసక్తి; పెరుగుతున్న రిటైలింగ్; ప్రభుత్వ ప్రోత్సాహకాల కల్పన వంటి కారణాల వల్ల రెడీ టు ఈట్ స్నాక్స్ మార్కెట్ రోజురోజుకీ వృద్ధి చెందుతోంది.

మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్: పలు ఆరోగ్య అనుకూల లక్షణాలు ఉన్న అన్ని రకాల గింజలను కలిపి తినడం ద్వారా శరీరానికి మెరుగైన పలు పోషకాలు లభించడానికి అవకాశం ఉంటుంది. బఠాణీలు, జీడిపప్పు, వేరుశనగ వంటివాటిని నేరుగా తినడానికి వీలుగా ఉండేలా తయారుజేసి నిర్ణీత నిష్పత్తిలో వాటిని కలిపి ప్రత్యేకమైన ఒక ప్యాకెట్ ద్వారా అందివ్వడమే మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్ యూనిట్ పని.

అవసరమైన యంత్ర పరికరాలు: ● ట్రే డ్రయ్యర్ ● రోస్టర్ ● ఫ్రయ్యింగ్ పాన్ ● కోటింగ్ పాన్ ● ప్యాకింగ్ మిషన్ ● తూనిక యంత్రాలు తదితరాలు

ముడి పదార్థాలు: ● జీడిపప్పు ● వేరుశనగ గింజలు ● డ్రై బఠాణీలు ● వంట నూనె ● ఉప్పు ● మసాలా దినుసులు ● ప్లాస్టిక్ ప్యాకింగ్ ఫిల్మ్ ● అట్టపెట్టెలు

తయారీ విధానం: బఠాణీలను ముందుగా 8 గంటలపాటు నీటిలో నానబెట్టి తరవాత నీరు తీసివేసి రోస్టింగ్ చేయాలి. బఠాణీల పై పొర తీసివేయాలి. వేరు శనగ గింజలను కూడా రోస్టింగ్ చేసి పైపొట్టు తీసివేయాలి. నాణ్యమైన జీడిపప్పును కూడా రోస్టింగ్ చేయాలి. ఈ మూడింటిని నిర్ణీత నిష్పత్తిలో కలిపి ఉప్పు చేర్చి రెడీ టు ఈట్ స్నాక్స్‌గా ప్యాక్ చేయాలి. వీటికి కొంత పరిమాణంలో మసాలా దినుసుల పొడి కలిపి మసాలా నట్స్‌గా కూడా తయారుచేయవచ్చు. మార్కెటింగ్ అవసరాల మేరకు 35గ్రా, 100గ్రా, 250గ్రా, 500గ్రా, 1 కిలో పరిమాణాల్లో ప్యాకెట్లను రూపొందించుకోవచ్చు. ఎక్కువగా 35గ్రా, 50గ్రా ప్యాకెట్స్ వినియోగదారులకు అనుకూలంగా ఉంటాయి.

మార్కెటింగ్: వినియోగదారుల సౌలభ్యం మేరకు అన్ని రకాల రిటైల్ దుకాణాల్లో, సూపర్ మార్కెట్లలో రెడీ టు ఈట్ స్నాక్ ప్యాకెట్స్ అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయాలి. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లలో, బార్ & రెస్టారెంట్లలో వీటికి డిమాండ్ అధికంగా ఉంటుంది.

పరిశ్రమ వివరాలు:
ఉత్పత్తి సామర్థ్యం: 250 కేజీలు(ఒక రోజు - ఒక షిఫ్టుకు)
పరిశ్రమ వ్యయం: రూ.25 లక్షలు

What are the total marks scored...

QUANTITATIVE APTITUDE

Direction (1-5) : What value should come in place of the question mark (?) in the following questions?

1. $\frac{\sqrt{4356}\times\sqrt{?}}{\sqrt{6084}}=11$
   (1) 196 (2) 125 (3) 169 (4) 225 (5) 61

2. $4\frac{1}{2}+\left(1\div2\frac{8}{9}\right)-3\frac{1}{13}=?$
   (1) $\frac{23}{13}$ (2) $\frac{13}{23}$ (3) $\frac{25}{13}$ (4) $\frac{25}{26}$
   (5) None of these

3. $\left\{(441)^{\frac{1}{2}}\times207\times(343)^{\frac{1}{3}}\right\}\div\left\{(14)^2\times(529)^{\frac{1}{2}}\right\}=?$
   (1) 5.75 (2) 6.75 (3) 7.75 (4) 6.25 (5) 6.50

4. $-676.76+1237+897.34-?=1294.25$
   (1) 168.2 (2) 164.2 (3) 164.2 (4) 164.8
   (5) None of these

5. $\frac{(22\times5+6^2+4^2)^2}{12\times25\times6\div36\times2}+\frac{85\times240\times750}{51\times8\times100}+\frac{800\times289}{17\times25}=?$
   (1) 1360 (2) 1177 (3) 1470 (4) 1280 (5) 1170

Direction (6-10): Study the following table carefully and answer the given questions. Table shows the percentage of marks scored by five different students in six different subjects.

Student → Marks ↓	Math (150)	English (120)	Reasoning (50)	Computer (50)	Banking (100)	GS (200)
Lucky	64%	65%	52%	60%	77%	49.5%
Priti	70%	50%	56%	58%	57%	54.5%
Kumkum	65%	75%	70%	54%	63%	57%
Alka	48%	55%	64%	56%	71%	61%
Poonam	56%	40%	48%	46%	53%	52.5%

6. What are the total marks scored by Priti in all the six subjects together?
   (1) 378 (2) 386 (3) 388 (4) 398 (5) None of these
7. What is the average marks scored in Reasoning by all the students?
   (1) 26 (2) 27 (3) 28 (4) 29 (5) None of these
8. Marks scored by Kumkum in Computer is approximately what percentage of marks scored by Alka in English?
   (1) 42% (2) 41% (3) 40% (4) 39%
   (5) None of these
9. What is the difference between the total marks scored by Lucky in Reasoning and Kumkum in GS and total marks scored by Priti in Reasoning and Alka in Math?
   (1) 80 (2) 100 (3) 90 (4) 120 (5) None of these
10. What is the aggregate approx percentage of Poonam considering all the six subjects?
    (1) 47% (2) 54% (3) 57% (4) 50%
    (5) None of these

Direction (11-15) : What will come in place of question mark (?) in the following number series.

11. 3 11 ? 115 567 3411
    (1) 25 (2) 27 (3) 42 (4) 37 (5) 33
12. 326.34375 219.0625 90.125 29.25 11 ?
    (1) 9 (2) 8 (3) 5.5 (4) 7.5 (5) 6.5
13. 5 4 23 7 3 24 9 2 ? 11 1 14
    (1) 29 (2) 31 (3) 20 (4) 21 (5) 25
14. 19 35 89 217 ? 899
    (1) 429 (2) 431 (3) 420 (4) 421 (5) 467
15. 19 29 47 77 126 ?
    (1) 235 (2) 283 (3) 200 (4) 220 (5) 226
16. A tank is fitted with 8 pipes, some of them that fill the tank and other pipes are meant to empty the tank. Each pipe that fills the tank can fill it in 8 hours, while each of those that empty the tank can empty it in 6 hours. All the pipes are kept open. When the tank is full, it will take exactly 6 hours for the tank to empty. How many pipes are filling the tank?
    (1) 4 (2) 3 (3) 6 (4) 2 (5) None of these
17. Wheels of diameters 7 cm and 14 cm start rolling simultaneously form X and Y, 1980 cm apart, towards each other in opposite directions. Both of them make same number of revolutions per second. If both of them meet after 10 second, then find the speed of the smaller wheel.
    (1) 32 cm/s (2) 42 cm/s (3) 56 cm/s
    (4) 66 cm/s (5) 44 cm/s
18. There is a ring road connecting points P, Q, R and S. The road is in a complete circular form but having several approach roads leading to the centre. Exactly in the centre of the ring road there is a tree which is 20 Km from Point P on the circular road. You have taken a round of circular road starting from point P and finish at the point after touching points Q, R and S. You then drive 20 km interior towards the tree from point P and from there, reach somewhere in between Q and R on the ring road. How much distance do you have to travel from the tree to reach the point between Q and R on the ring road?
    (1) 35 km (2) 42 km (3) 20 km (4) 25 km
    (5) None of these



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

Answers With Explanation

(1-5) :

1. (3) $\frac{\sqrt{4356}\times\sqrt{?}}{\sqrt{6084}}=11$
$\Rightarrow \frac{66\times\sqrt{?}}{78}=11$
$\Rightarrow \sqrt{?}=\frac{78\times11}{66}=13$
$\therefore\ ?=169$

2. (1) $4\frac{1}{2}+\left(1\div2\frac{8}{9}\right)-3\frac{1}{13}=?$
$=\frac{9}{2}+\left(1\times\frac{9}{26}\right)-\frac{40}{13}$
$=\frac{9}{2}+\frac{9}{26}-\frac{40}{13}$
$=\frac{117+9-80}{26}$
$=\frac{46}{26}=\frac{23}{13}$

3. (2) $\left[(441)^{\frac{1}{2}}\times207\times(343)^{\frac{1}{3}}\right]\div\left[(14)^2\times(529)^{\frac{1}{2}}\right]$
$=(21\times207\times7)\div(196\times23)$
$=\frac{21\times207\times7}{196\times23}=6.75$

4. (5) $-676.76+1237+897.34-?=1294.25$
$\Rightarrow 1457.58-?=1294.25$
$\Rightarrow ?=1457.58-1294.25$
$=163.33$

5. (4) $\frac{(22\times5+6^2+4^2)^2}{12\times25\times6\div36\times2}+\frac{85\times240\times750}{51\times8\times100}+\frac{800\times289}{17\times25}$
$=\frac{(110+64+16)^2}{100}+375+544$
$=\frac{36100}{100}+919$
$=919+361=1280$

(6-10) :

6. (3) Required total
$=150\times\frac{70}{100}+120\times\frac{50}{100}+50\times\frac{56}{100}+50\times\frac{58}{100}+100\times\frac{57}{100}+200\times\frac{54.5}{100}$
$=105+60+28+29+57+109$
$=388$

7. (4) Required average
$=\frac{50}{5\times100}\times(52+56+70+64+48)$
$=\frac{1}{10}\times290$
$=29$

8. (2) Required percentage (%)
$=\left[\frac{50\times\frac{54}{100}}{120\times\frac{55}{100}}\times100\right]\%$
$=\left(\frac{27}{66}\times100\right)\%$
$=40.90\%\approx41\%$

9. (3) Required difference
$=\left(50\times\frac{52}{100}+200\times\frac{57}{100}\right)-\left(50\times\frac{56}{100}+150\times\frac{48}{100}\right)$
$=(26+114)-(28+72)$
$=140-100=40$

10. (4) Total marks obtained by Poonam
$=150\times\frac{56}{100}+120\times\frac{40}{100}+50\times\frac{48}{100}+50\times\frac{46}{100}+100\times\frac{53}{100}+200\times\frac{52.5}{100}$
$=84+48+24+23+53+105$
$=337$
$\therefore$ Required % $=\left(\frac{337}{670}\times100\right)\%$
$=50.29\%$
$\approx50\%$

(11-15) :

11. (2) The number series is as follows:
$3\times2+5=11$
$11\times3-6=27$
$27\times4+7=115$
$115\times5-8=567$
$567\times6+9=3411$

12. (4) The number series is as follows:
$326.34375\div1.5\div1.5=219.0625$ (printed "219.0626")
$219.0625\div2.5\div2.5=90.125$
$90.125\div3.5\div3.5=29.25$
$29.25\div4.5\div4.5=11$
$11\div5.5\div5.5=7.5$

13. (4) The number series is as follows:
$5\times4+3=23$
$7\times3+3=24$
$9\times2+3=21$
$11\times1+3=14$


14. (5) The number series is as follows :
$19+2\times2^3=35$
$35+2\times3^3=89$
$89+2\times4^3=217$
$217+2\times5^3=467$
$467+2\times6^3=899$

15. (3) The number series is as follows:
19 29 47 77 125 200
+10 +18 +30 +48 +75
+8 +12 +18 +27
×1.5 ×1.5 ×1.5

16. (1) Let the no. of filler pipe = x
$\therefore$ No. of empty pipe = $8-x$
ATQ, $\frac{8-x}{6}-\frac{x}{8}=\frac{1}{6}$
$\Rightarrow \frac{4(8-x)-3x}{24}=\frac{1}{6}$
$\Rightarrow 32-4x-3x=4$
$\Rightarrow 7x=28$
$\Rightarrow x=4$

17. (4) Let the speed of smaller wheel = x cm/s
In 10 sec, it will cover $10x$ cm.
$\therefore$ Distance covered by the smaller wheel in one revolution
$=2\times\frac{22}{7}\times3.5=22$ cm
$\therefore$ No. of revolutions made by smaller wheel in 10 sec
$=\frac{10x}{22}=\frac{5x}{11}$ .... (i)
Distance covered by bigger wheel in 10 sec = $(1980-10x)$ cm
$\therefore$ No. of revolutions made by bigger wheel in 10 sec $=\frac{1980-10x}{44}$ .... (ii)
ATQ,
$\frac{5x}{11}=\frac{1980-10x}{44}$
$\Rightarrow 20x+10x=1980$
$\Rightarrow 30x=1980$
$\Rightarrow x=\frac{1980}{30}=66$ cm/sec.

18. (3)



Clearly, radius of the circle is 20 km.
Hence, One has to cover a distance of 20 km to reach a point between Q and R.

జాబ్స్ ఉద్యోగాలు

ఓఎన్‌జీసీ

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఓఎన్‌జీసీ) - నెట్ 2017 ద్వారా **ఇ 1 లెవెల్ ఎగ్జిక్యూటివ్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 27
హ్యూమన్ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ ఖాళీలు: 20
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబీఏ(పర్సనల్ మేనేజ్‌మెంట్/ హెచ్‌ ఆర్డీ/ హెచ్‌ ఆర్ఎం)/ పీజీ (పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్)/ రెండేళ్ల పీజీ డిప్లొమా(పిఎం/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: లేబర్ వెల్ఫేర్/ పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఇండస్ట్రియల్ రిలేషన్స్/ లేబర్ అండ్ సోషల్ వెల్ఫేర్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ (సబ్జెక్ట్ కోడ్ 55)/ మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)
ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ ఖాళీలు: 5
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబీఏ(ఫైనాన్స్) పూర్తిచేసి ఉండాలి
వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)
అఫీషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్ ఖాళీలు: 2
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(హిందీ) పూర్తి చేసి ఉండాలి. డిగ్రీలో ఇంగ్లిష్ ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి. ట్రాన్స్‌లేషన్ వర్క్‌లో అనుభవం ఉండాలి.
వయసు: జనవరి 1 నాటికి 40 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: హిందీ(సబ్జెక్ట్ కోడ్ 20)
ఎంపిక: యుజిసి నెట్(నవంబర్ 2017) స్కోరు, అకడమిక్ మెరిట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
అభ్యర్థులు ముందుగా యుజిసి నెట్ 2017కు దరఖాస్తు చేసుకొని రిజిస్ట్రేషన్ / రోల్ నెం వచ్చిన తరవాతనే ఓఎన్‌జీసికి అప్లయ్ చేసుకోవాలి
యుజిసి నెట్ 2017 ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
యుజిసి నెట్ 2017 : నవంబరు 5
యుజిసి నెట్ వెబ్‌సైట్ : http://cbsenet.nic.in
ఓఎన్‌జిసి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 21 నుంచి
ఓఎన్‌జిసి ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
ఓఎన్‌జిసి ఇంటర్వ్యూలు: 2018 జనవరిలో
వెబ్‌సైట్: www.ongcindia.com

ఎన్‌ఎఫ్‌ఎల్

నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్(ఎన్‌ఎఫ్‌ఎల్)- **మేనేజ్‌మెంట్ ట్రైనీస్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 36**
విభాగాలవారీ ఖాళీలు: హెచ్‌ ఆర్ 12, మార్కెటింగ్ 24
వయసు: ఆగస్టు 31 నాటికి 29 ఏళ్లు మించరాదు
అర్హత: 60 శాతం మార్కులతో (ఎంబీఏ/ పీజీ డిగ్రీ/ డిప్లొమా) (పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్/ హెచ్‌ ఆర్)/ ఎమ్మెస్సీ(అగ్రికల్చర్)/ (ఎంబీఏ/ పీజీడీబీఎం) (మార్కెటింగ్/ అగ్రి బిజినెస్ మార్కెటింగ్ / ఇంటర్నేషనల్ మార్కెటింగ్ / రూరల్ మేనేజ్‌మెంట్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: ఆన్ లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 23న
పరీక్ష కేంద్రం: హైదరాబాద్ తదితర ప్రధాన నగరాలు
దరఖాస్తు ఫీజు: రూ.735(ఎస్సీ/ ఎస్టీ/ ఎక్స్ సర్వీస్‌మెన్ / దివ్యాంగులు/ డిపార్టుమెంటల్ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంది)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 6
వెబ్‌సైట్: www.nationalfertilizers.com

అడ్మిషన్స్

ఎన్‌ఎల్‌ఎస్‌ఐయు

నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ (ఎన్‌ ఎల్‌ఎస్‌ఐయు)- కింది **డిస్టెన్స్ ఎడ్యుకేషన్** కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: రెండేళ్ల మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబీఎల్) ప్రోగ్రామ్, ఏడాది పీజీ డిప్లొమా (హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ చైల్డ్ రైట్స్ లా/ కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా& సైబర్ ఫోరెన్సిక్) **అర్హత:** డిగ్రీ పూర్తిచేసి ఉండాలి
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: http://ded.nls.ac.in

విద్యార్థులకు యూనిఫాం పంపిణీ



పలమనేరు రూరల్ : రాచమడుగు రంగయ్య శెట్టి ధర్మార్థ పాఠశాలలో శనివారం నియోజకవర్గ టీడీపీ ఇన్ చార్జి ఆర్వీఎస్ బోస్ విద్యార్థులకు యూనిఫాం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. హెచ్ ఎం పద్మావతి, విశ్రాంత హెచ్ ఎం చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పచ్చదనం పెంచాల్సిన బాధ్యత యువతపై ఉంది

పలమనేరు : పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాల్సిన బాధ్యత యువతపై ఉందని పలమనేరు అటవీశాఖ అధికారి మదన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ఎస్ విద్యార్థులతో కలసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యాన్ని అదుపు చేయాలంటే పచ్చదనం పెంచాలన్నారు. ప్రిన్సిపాల్ బాబు మాట్లాడుతూ మొక్కలు పెంచడం వల్ల భూతాపాన్ని తగ్గించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ భానుప్రకాష్, చంద్రానాయుడు, అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ కృష్ణమందడి, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల నుంచి గుడియాత్తం రోడ్డు క్రాస్ వరకు ర్యాలీ నిర్వహించారు.

ఘనంగా ఓబులేశ్వరస్వామి కల్యాణం



బైరెడ్డిపల్లె : మండలంలోని మురారిపల్లెలో వెలసిన ప్రసిద్ధ ఓబులేశ్వరస్వామి కల్యాణోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా శ్రావణ మాసంలో శ్రీవారి కల్యాణోత్సవం గ్రామస్థులు నిర్వహిస్తుంటారు. శ్రీదేవి, భూదేవి సమేత ఓబులేశ్వరస్వామి ఉత్సవ మూర్తులకు ఆలయ అర్చకులు తిప్పయ్యాచార్యులు, శ్రీనివాసాచార్యులు విశేషాలంకరణ చేసి కల్యాణోత్సవం జరిపించారు. ఎమ్మెల్సీ రెడ్డెప్పరెడ్డి కల్యాణోత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

ఓటమి ఊహించే జగన్ ఉన్మాద ప్రవర్తన : టీడీపీ



బంగారుపాళ్యం : నంద్యాల ఉప ఎన్నికల్లో ఓటమి ఊహించే జగన్ తో పాటు ఆ పార్టీ నాయకులు ఉన్మాదుల్లా ప్రవరిస్తున్నారని పూతలపట్టు నియోజకవర్గ టీడీపీ ఇన్ చార్జి లలితకుమారి విమర్శించారు. శనివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ చంద్రబాబు ఉన్నంత కాలం తాను ముఖ్యమంత్రిని కాలేనని సైకోలాగా ప్రవరిస్తున్నారన్నారు. సమావేశంలో మండల టీడీపీ అధ్యక్ష, కార్యదర్శులు జయప్రకాష్, జనార్ధన్ గౌడ్, జిల్లా నాయకులు థామస్, మహేంద్ర, సింగిల్‌విండో అధ్యక్షుడు హేమచంద్ర నాయుడు, చరణ్‌చౌదరి, రాధాకృష్ణమనాయుడు, అరవిందబాబు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి తప్పనిసరి



పలమనేరు : ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి తప్పనిసరి అని పలమనేరు మున్సిపల్ అధికారులు పేర్కొన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా ఒక్కొక్క మరుగుదొడ్డి నిర్మాణానికి రూ.15 వేలు చొప్పున ప్రభుత్వం చెల్లిస్తుం దని కమిషనర్ రామచంద్రరావు తెలిపారు. శనివారం పలమనేరు మున్సిపాలిటీలోని టీఎస్ అగ్రహారంలో మరుగుదొడ్ల అవశ్యకతపై గ్రామీణ మహిళలకు అవగాహన కల్పించారు. బహిరంగ మల, మూత్ర విసర్జన అనారోగ్యమని, అనాగరికమనిన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ అధికారి, కౌన్సిలర్ శ్యామ్ సుందర్ రాజ్ పాల్గొన్నారు.

ఆధునిక సేద్యంతోనే అధిక దిగుబడి

వి.కోట : ఆధునిక సేద్యంతో అధిక దిగుబడి సాధ్యమని ఏవో అమృతవల్లి అన్నారు. జిల్లా రైతు శిక్షణా కేంద్రం ఆధ్వర్యంలో ఆధునిక వ్యవసాయ పద్ధతులపై మండల పరిధిలోని వై.సీ.బండపల్లిలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. మట్టి నమూనాల సేకరణ, భూసార పరీక్షలు, సేంద్రియ ఎరువుల వినియోగం, పచ్చి రొట్ట పంటల సాగు తదితర అంశలపై అవగాహన కల్పించారు. వరిలో ఆధునిక యాజమాన్య పద్ధతులు, డ్రమ్ సీడర్, వరినాటు యంత్రాల వినియోగంపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఏవోలు పుష్పాంజలి, శశికళ ఏఈవోలు ఔరంగ్ పాల్గొన్నారు.

21న 'శంకరంబాడి సుందరాచారి' పుస్తకావిష్కరణ

గుడుపల్లె : ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఈ నెల 21న ఆల్ ఇండియా రేడియో మాజీ డైరెక్టర్ అనంత పద్మనాభరావు ఆంగ్లంలో రచించిన శంకరంబాడి సుందరాచారి పుస్తకాన్ని డిప్యూటీ స్పీకర్ డా.మండలి బుద్ధ ప్రసాద్ ఆవిష్కరిస్తారని పీఆర్వో హరికృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు.

వేతన కోడ్ బిల్లుతో కార్మికులకు నష్టం



సమావేశంలో మాట్లాడుతున్న బాలసుబ్రహ్మణ్యం

పలమనేరు : వేతన కోడ్ బిల్లు కార్మికులకు నష్టం కలిగిస్తుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేతన కోడ్ బిల్లును విరమించుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాలసుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు. శనివారం సీఐటీయూ కార్యాలయంలో జరిగిన డివిజన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 10న పార్లమెంటులో ప్రవేశపెట్టిన వేతన కోడ్ బిల్లు ద్వారా కనీస వేతనం కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో పని చేస్తున్న కార్మికులకు రూ.350 మాత్రమే నిర్ణయిం చారన్నారు. ఇది సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా ఉందన్నారు. ఇప్పటికే కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు రూ.600 కనీస వేతనం ప్రకటించగా కేంద్ర కార్మిక శాఖ రూ.350లనే గొప్పగా చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ నాయకులు భువనేశ్వరి, ఓబులరాజు, గిరిధర్ గుప్త, ఈశ్వర్, నాగరాజు, సుధాకర్, ప్రకాష్, తంబయ్య, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం



బంగారుపాళ్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఫొటోగ్రాఫర్లు

బంగారుపాళ్యం : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని శనివారం బంగారుపాళ్యం మండల ఫొటో గ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మృతి చెందిన ఫొటోగ్రాఫర్లకు నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వాస్పత్రిలోని రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు మెడికల్ ఆఫీసర్ మురళీ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ అధ్యక్షుడు కోటేశ్వరపిళ్లై మాట్లాడుతూ ఫొటోగ్రాఫర్లు వృత్తిని నమ్ముకొని దుర్భర జీవితాలు గడుపుతున్నారని, ప్రభుత్వం తమ కష్టాలను గుర్తించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు రమేష్‌బాబు, చాన్ బాషా, కట్టమంచిశంకర్ పిళ్లై, మధు, అయూబ్, కార్తీక్, నీలకంఠ, సోమసుందరం, చిట్టిబాబు, సుధాకర్‌తో పాటు పలువురు ఫొటో గ్రాఫర్లు పాల్గొన్నారు.

పలమనేరు : పలమనేరు డివిజన్ పరిధిలోని ఫొటో గ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లకు గుర్తింపు కార్డులు అందజేస్తామని సీఐ సురేంద్ర రెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణ సమీపంలోని ఓ రెస్టారెంట్ వద్ద ప్రపంచ ఫొటోగ్రాఫర్ల దినోత్సవాన్ని జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐ మాట్లాడుతూ ఫొటో గ్రాఫర్ల సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు సుధీర్‌కుమార్, అధ్యక్షుడు పీఎస్ వెంకటేష్, డివిజన్ పరిధిలోని ఫొటో గ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుల అరెస్టు



నిందితులను అరెస్టు చూపుతున్న డీఎస్పీ శంకర్

పలమనేరు : బంగారుపాళ్యం మండలంలో ఈ నెల 16వ తేది జరిగిన హత్య కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు డీఎస్పీ శంకర్ తెలిపారు. శనివారం పలమనేరులో ఆయన మాట్లాడుతూ బంగారుపాళ్యం మండలం శెట్టేరి గ్రామానికి చెందిన శ్రీరాములు కుటుంబానికి చకోదరయ్య కుటుంబానికి కొన్నేళ్లుగా భూమి విషయమై గొడవ జరిగేదన్నారు. ఈ నెల 16వ తేది టేకుమంద వద్ద శ్రీరాములుకు చెందిన వ్యవసాయ భూమి వద్ద ఉదయం 8.30 గంటలకు శ్రీరాములు భార్య రాణెమ్మ, కుమార్తె ప్రియాంక, బలిజపల్లెకు చెందిన చకోదరయ్య, తులసి, సురేష్, కోదండయ్యలు గొడవపడ్డారన్నారు. శ్రీరాములు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో శ్రీరాములును హత్య చేయాలని పైనిందితులు నిర్ణయించుకున్నారన్నారు. అదేరోజు సాయంత్రం పొలం వద్ద శ్రీరాములు కనబడడంతో అతన్ని సుబ్బయ్య మామిడి తోపులోకి తీసుకెళ్లి తలపై ఇనుప రాడ్లతో, కట్టెలతో కొట్టి హత్య చేశారన్నారు. ఈ కేసులో నిందితులను సీఐ సురేంద్ర రెడ్డి, ఎస్ఐ నెట్టికంఠయ్య హత్య జరిగిన 24 గంటల్లో అరెస్టు చేశారన్నారు.

బీజేవైఎం కార్యవర్గ సభ్యుడిగా శివరాజ్



వి.కోట : బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా వి.కోటకు చెందిన శివరాజ్‌ను ఎంపిక చేస్తూ రాష్ట్ర అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. శనివారం తిరుపతిలో జిల్లా అధ్యక్షుడు చంద్రారెడ్డి నుంచి నియామక ఉత్తర్వులను అందుకున్నారు.

కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకోండి

పెద్దపంజాణి : కార్పొరేషన్ రుణాలకు ఈ నెల 21వ తేదిలోపు దరఖాస్తు చేస కోవాలని ఎంపీడీవో వెంకటరత్నం తెలిపారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రుణాల కోసం సోమవారం సాయంత్రంలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

సంకల్ప సిద్ధి ప్రతిజ్ఞ

పెద్దపంజాణి : మండలంలోని వీరప్పల్లె పంచాయతీ కార్యాలయంలో సంకల్ప సిద్ధి ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచు, మంత్రి అమరనాథరెడ్డి తల్లి తాయారమ్మ ప్రారంభించారు. స్వచ్ఛ భారత్ సాధనకు, పేదరిక రహిత భారత కోసం, ఉగ్రవాద రహిత, మతతత్వ రహిత, కులతత్వ రహిత సమాజ నిర్మాణం కోసం అందరూ కలసి శ్రమిద్దామని ఆమె ప్రతిజ్ఞ చేయించారు.

ఈ-నామ్‌తో రైతులకు గిట్టుబాటు ధర

పలమనేరు రూరల్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన ఈ-నామ్ మార్కెటింగ్ వ్యవస్థతో రైతులు గిట్టుబాటు ధరతో మంచి లాభాలు ఆర్జించవచ్చని ఇ-నామ్ జాతీయ ట్రైనర్ చక్రవర్తి తెలిపారు. పలమనేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో శనివారం రైతులు, వ్యాపారస్తులు, అధికారులకు ఇ-నామ్ మార్కెటింగ్‌పై ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఆయన మాట్లాడుతూ ఆన్ లైన్ మార్కెటింగ్ ద్వారా దళారీలకు స్థానం లేకుండా, రైతులు, వ్యాపారస్తులు నష్టపో కుండా వ్యాపారం సాగించవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ మార్కెట్ యార్డులో ఇ-నామ్ ద్వారానే వ్యాపార లావాదేవీలు జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇ-నామ్ న్యూఢిల్లీ జాతీయ కో ఆర్డినేటర్ ఆనంద్, రాష్ట్ర ట్రైనర్ మొహిద్దీన్ , పలమనేరు మార్కెట్ సెక్రటరీ జగదీష్, సిబ్బంది, రైతులు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

పద్మశ్రీ : నేనే రాజు నేనే మంత్రి
మంజునాథ : జయ జానకి నాయక
రంగమహల్ : లై

రుణాలను సద్వినియోగం చేసుకోండి

వి.కోట : ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కింద అందజేస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ సులోచన అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనారిటీ రుణాల కోసం బ్యాంకర్లు, అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలానికి 215 యూనిట్లు లక్ష్యం కాగా ఇంటర్వ్యూలకు 466 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ప్రభుత్వం నిర్దేశించిన మేరకు బ్యాంకర్లు రుణాలను విరివిగా పంపిణీ చేయాలని ఎంపీడీవో బాలాజీ కోరారు.

నిండిన ఓఎన్ కొత్తూరు పెద్దచెరువు



గుడుపల్లె : మండలంలో పది రోజులుగా కురిసిన వర్షాలకు చెక్ డ్యామ్‌లు, కుంటలు, చెరువులకు జలకళ సంతరించుకుంది. ఆలస్యంగానైన ఈసారి వర్షాలు బాగా పడడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. మండలంలో పెద్ద చెరువైన ఓఎన్ కొత్తూరు చెరువు ఐదేళ్ల తర్వాత నిండి మరువపోయింది. శనివారం స్థానిక నాయకులు చెరువు వద్ద పూజలు నిర్వహించారు.

ఆధునిక సేద్యంపై శిక్షణ శిబిరం

రామకుప్పం : చిత్తూరు రైతు శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో మండల పరిధి గడ్డూరు గ్రామంలో శనివారం రైతులకు వ్యవసాయాధికారులు పుష్పాంజలి, శశికళలు ఆధునిక సేద్యంపై శిక్షణ శిబిరం నిర్వహించారు. ఆధునిక వ్యవసాయం, దాని వల్ల ప్రయోజనాలు, భూసార పరీక్షల ఆవశ్యకత, సేంద్రియ ఎరువుల వాడకం అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.

బ్రహ్మదేవర చేనులో భారీ వర్షం

కుప్పం రూరల్ : కుప్పం మండల పరిధిలోని ఆంధ్ర- తమిళనాడు సరిహద్దులో ఉన్న బ్రహ్మదేవర చేను వద్ద శుక్రవారం రాత్రి భారీ వర్షం కురిసింది. 50 మీ.మీ పైగా వర్షాపాతం నమోదు కావడంతో చిన్న చిన్న చెరువులు, వాగులు, వంకలు, కుంటలు నిండిపొంగాయి. దీంతో బోరు బావుల్లో భూగర్భ జలాలు పెరుగుతాయని రైతన్నలు ఆనందంగా చెబుతున్నారు.
19వి.కోట7ః ప్రత్యేక అలంకరణలో శనీశ్వరస్వామి

ఘనంగా శనీశ్వరస్వామి కల్యాణం



వి.కోట : స్థానిక శనీశ్వరాలయంలో స్వామి వారి కళ్యాణోత్సవం కనులపండువగా నిర్వహించారు. స్వామివారిని, జేష్ఠాదేవిని ప్రత్యేకంగా అలంకరించి వేద పండితులు వైభవంగా కళ్యాణోత్సవం నిర్వహించారు. మహామంగళ హారతి, విశేష పూజలు చేపట్టారు. ఈ వేడుకను తిలకించేందుకు భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగనం భక్తులతో కిటకిటలాడింది. ఆర్యవైశ్య సంఘం, ఆలయ కమిటీ వారు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

రెండు ద్విచక్ర వాహనాల ఢీ : ఒకరి మృతి



పెద్దపంజాణి : రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన మండలంలోని ముత్తుకూరు క్రాస్ సమీపంలో చోటు చేసుకుంది. శనివారం రాత్రి పుంగనూరు వైపు నుంచి వస్తున్న అమ్మరాజుపల్లెకు చెందిన తిమ్మయ్య కుమారుడు మునిరత్నం (42), అతని రెండవ కుమార్తె సుస్మిత (14) ద్విచక్ర వాహనంలో వస్తుండగా పుంగనూరు వెళ్తున్న మరో ద్విచక్ర వాహనం ఢీ కొనడంతో మునిరత్నం అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ద్విచక్ర వాహదారుడికి, మునిరత్నం కుమార్తె సుస్మితకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డ వారిని 108 వాహనంలో పలమనేరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని పెద్దపంజాణి పోలీసులు పరిశీలించారు. మృతి చెందిన మునిరత్నంకు భార్య, ముగ్గురు కుమార్తెలున్నారు.

నవ భారత నిర్మాణానికి కృషి చేద్దాం





వి.కోటలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఓఎన్‌కొత్తూరులో ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజలు

వి.కోట : నవ భారత నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేద్దామని ఎంపీడీవో బాలాజీ అన్నారు. స్థానిక వేణుగోపాలస్వామి ఆలయంలో నవ భారత నిర్మాణం కోసం అధికారులు, ప్రజా ప్రతి నిధులు ప్రతిజ్ఞ చేశారు. ఈనెల 22నన మండల, పంచాయతీ కేంద్రాల్లో సంకల్ప సిద్ధి గ్రామ సభలను జరుపనున్నట్లు వెల్లడించారు. కులమతాలకు, ప్రాంతాలకు అతీతంగా అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

కార్యక్రమంలో వెలుగు ఏపీఎం చంద్రకళ, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అన్ని శాఖల అధికారులు, కార్యదర్శులు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

గుడుపల్లె : అవినీతి రహిత భారతదేశానికి కృషి చేద్దామని, ఇందుకు ప్రజలందరూ సహకరించాలని ఎంపీడీవో బాబురావు పేర్కొన్నారు. శనివారం మహాసంకల్ప దీక్ష స్త్రీశక్తి భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిలో మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు. పేదరికం లేని సమాజ నిర్మాణం కోసం అందరూ పాటుపడాలన్నారు. ప్రభుత్వ అధికారులు లంచం అడిగితే 1100 నెంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. సంకల్ప శుద్ధితో అందరూ ఉండాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రామకుప్పం : దేశంలోని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతను గుర్తెరిగి ప్రభుత్వం అందించే అభివృద్ధి సంక్షేమ పథకాల్ని సద్వినియోగం చేసుకోవాలని వెలుగు ఏపీఎం శ్రీనివాస మూర్తి, గ్రామ కార్యదర్శి మంజునాథ్ పేర్కొన్నారు. శనివారం రామకుప్పంలో నిర్వహించిన సంకల్పసిద్ధి కార్యక్రమంలో వారు స్వయం సహాయక సంఘ సభ్యులతో బాటు నవ నిర్మాణ ప్రతిజ్ఞ చేశారు.

శాంతిపురం : సంకల్ప దీక్షతోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని సర్పంచ్ నాగభూషణంరెడ్డి శని వారం అన్నారు. శాంతిపురంలోని కెనుమాల కులపల్లెలో సంకల్ప దీక్ష నిర్వహిం చారు. వారు మాట్లాడుతూ స్వచ్ఛభారత్, అవినీతి రహిత భారతదేశం, ఉగ్రవాద, మత, కులతత్వ రహిత సమాజానికి పాటుపడుదామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు జయరాంరెడ్డి, అన్ని శాఖాధికారులు పాల్గొన్నారు.



రామకుప్పంలో నవనిర్మాణ ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం



వి.కోటలో బేబి కిట్స్ పంపిణీ చేస్తున్న ఫొటోగ్రాఫర్స్

వి.కోట : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని వి.కోటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు ఆసుపత్రిలో బాలింతలకు బేబి కిట్స్‌ను అందజేశారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని సీనియర్ ఫొటోగ్రాఫర్లు అబ్దుల్ రౌఫ్, ఇక్బాల్ హుస్సేన్‌లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమలో మురళీ, చంద్రశేఖర్, మునేగౌడు, తౌసిఫ్అలి, హరినాథ్, శరవణ, జగదీష్, ఆంజినేయులు, బాలు, ప్రభాకర్‌రెడ్డి, బాలాజీ, శ్రీరాం, చలపతి, ఈశ్వర్, సోము, విశ్వనాథ్ పాల్గొన్నారు.

కుప్పం రూరల్ : కుప్పం పట్టణంలోని విజయశ్రీ కళ్యాణ మండపంలో ఫొటోగ్రాఫర్ల దినోత్సవాన్ని శనివారం ఫొటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు ఉమాపతి నిర్వహించారు. కుప్పం సీఐ రాజశేఖర్, కుప్పం తహసీల్దార్ మునినారాయణ హాజరై జ్యోతి సమావేశాన్ని ప్రారంభించారు. అనంతరం ఫొటోగ్రాఫర్లకు ప్రశంస పత్రాలు, మెడల్స్ అందించారు.

వైభవంగా శ్రావణ శనివారోత్సవం



రామకుప్పం : మండల కేంద్రంలోని వెంకటేశ్వరాలయంలో నాలుగో శ్రావణ శనివారోత్సవం వైభవంగా జరిగింది. ఉదయమే ఆలయ నిర్వాహకులు శ్రీవారికి పూజలు చేశారు. భక్తులు శ్రీవారిని దర్శించుకుని అర్చనలు చేయించుకున్నారు. నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు.

వందశాతం అక్షరాస్యతే లక్ష్యం

వి.కోట : గ్రామీణ ప్రాంతాల్లో వంద శాతం అక్షరాస్యత సాధించడమే లక్ష్యమని ఎంపీపీ సులోచన అన్నారు. సాక్షర భారత్ కార్యక్రమంలో భాగంగా నేషనల్ లిటరసీ మిషన్ ఆధ్వర్యంలో నూతన అక్షరాస్యులకు ఎన్ఐఓఎస్ పరీక్షా కరపత్రాలను ఎంపీపీ చేతుల మీదుగా విడుదల చేశారు. బడి మానేసిన 15 ఏళ్ళు వయస్సు గల ప్రతి ఒక్కరూ ఈ పరీక్షలు రాయవచ్చన్నారు. 20న ఆదివారం ఎన్ఐఓఎస్ పరీక్షలు నిర్వహించనున్నట్లు కో ఆర్డినేటర్ సోము తెలిపారు. మండల పరిషత్ కార్యాయలంలో గ్రామ సమన్వయ కర్తలతో సమీక్ష నిర్వహించారు.

సినిమా గైడ్


శ్రీమహాలక్ష్మి	దండుపాళ్యం-2
లక్ష్మీ మూవీలాండ్	ఫిదా
ఎస్ఆర్ఎం	నిన్నుకోరి
మురుగన్	మాయామాల్

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 8


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారులు, ప్రియతముల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. షాపింగ్‌కు అనుకూలం. వేడుకల్లో పాల్గొంటారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. పొదుపు పథకాల్లో ఆచితూచి వ్యవహరించాలి.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. తల్లి, మాతృవర్గీయులకు సంబంధించిన వ్యవహారాలు ఆవేదన కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.


మిథునరాశి: (మే21-జూన్21): చర్చలు, ప్రయాణాల్లో నిదానం అవసరం. సోదరీసోదరుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సన్నిహితుల నుంచి ముఖ్యమైన మెయిల్స్, ఫోన్ సందేశాలు అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. షాపింగ్‌లో ఖర్చులు అధికం. విలువైన వస్తువుల కొనుగోలు విషయంలో నాణ్యత గమనించాలి.


సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): కొత్త పనుల ప్రారంభానికి అనుకూల సమయం కాదు. వ్యక్తిగత వ్యవహారాలకు సంబంధించిన ఆలోచనలు కొలిక్కి వస్తాయి. సంకల్ప సాధనకు అధికంగా శ్రమించాల్సి ఉంటుంది.


కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వినోదం, ఫొటోగ్రఫీ, రచనా రంగాల వారికి అనుకూలం. సినీ, రాజకీయ, న్యాయ, బోధన రంగాల వారు లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): సహకార సంఘాలు, యూనియన్ కార్యకలాపాలకు అనుకూలం. బృందకార్యక్రమాల్లో అసౌకర్యం కలిగే అవకాశం వుంది. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి వ్యాపారాల్లో లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. పెద్దలు, ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ, మన్ననలు అందుకుంటారు.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): న్యాయ, బోధన, రక్షణ, రవాణా రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి. భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకుంటారు. డ్రైవింగ్, చర్చల్లో నిదానం పాటించండి. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం మెరుగుపడుతుంది.


మకరరాశి:(డిసెంబర్22-జనవరి21): ఆర్థిక విషయాల్లో కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. సంస్మరణల్లో పాల్గొంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. వాయిదా పద్ధతులపై వస్తువులు కొనుగోలు చేస్తారు.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీల్లో నిదానం పాటించండి. శ్రీవారు, శ్రీమతి వ్యవహారాలు మనస్తాపం కలిగిస్తాయి. వేడుకల్లో పాల్గొంటారు. బృందకార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.


మీనరాశి:(ఫిబ్రవరి19-మార్చి20): ఆస్పత్రులు, హోటల్, క్యాటరింగ్ రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా వుంటుంది. విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. సహోద్యోగుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

22న బ్యాంకు ఉద్యోగుల సమ్మె

చిత్తూరు కలెక్టరేట్: ప్రభుత్వరంగ బ్యాంకుల పరిరక్షణ కోసం ఈనెల 22న రాష్ట్రవ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నట్లు యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్స్ కన్వీనర్ జి.భాస్కరరెడ్డి శనివారం 'ఆంధ్రజ్యోతి'కి వెల్లడించారు. ప్రభుత్వానికి కార్పొరేట్ సంస్థల నుంచి 88.4 శాతం బకాయిలు రావాల్సి ఉండగా, ఈ భారం ప్రభుత్వరంగ బ్యాంకులపై పడుతోందన్నారు. ప్రభుత్వరంగ బ్యాంకుల విలీనం, ప్రైవేటీకరణ, ఉద్యోగుల తొలగింపునకు సంబంధించి ఈనెల 10న మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫైనాన్షియల్ రెజల్యూషన్ అండ్ డిపాజిట్ ఇన్సూరెన్స్ బిల్లును వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థ రక్షణ లక్ష్యంగా ప్రభుత్వరంగ బ్యాంకు ఉద్యోగులు పోరాటం చేస్తున్నారని చెప్పారు. 22న యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ఆధ్వర్యంలో జరిగే సమ్మెలో వివిధ బ్యాంకుల అధికారులు, సిబ్బంది పాల్గొంటున్నట్లు ఆయన వెల్లడించారు.

23న ఎక్సైజ్ వాహనాల వేలం

చిత్తూరుక్రైం: ఎక్సైజ్ దాడుల్లో పట్టుబడిన వాహనాలను ఈనెల 23న వేలం వేయనున్నట్లు పీలేరు ఎక్సైజ్ సీఐ మురళీ కిషోర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 15 వాహనాలను పూతలపట్టు సమీపంలోని ఒడ్డేపల్లె మద్యం డిపోలో వేలం వేస్తామని చెప్పారు. ఆసక్తి కలిగిన టెండరుదారులు వివరాలకు నెం.9440902539ను సంప్రదించాలని ఆయన కోరారు.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.2.48 కోట్లు

తిరుమల: తిరుమలేశుడికి హుండీ ద్వారా రూ.2.48 కోట్ల ఆదాయం లభించింది. శుక్రవారం వచ్చిన కానుకలను శనివారం లెక్కించామని టీటీడీ అధికారులు ప్రకటించారు. కాగా, టీటీడీ అమలు చేస్తున్న వివిధ పథకాలకు శనివారం పలువురు దాతలు రూ. 21లక్షలు వితరణ చేశారు. నిత్యాన్న ప్రసాదానికి రూ. 10లక్షలు, సర్వశ్రేయకు రూ. 10 లక్షలు, విద్యాదానానికి రూ.లక్ష చొప్పున అందజేశారు.

మార్కెట్ ధరలు

తిరుపతి బులియన్

24 క్యారెట్ల అపరంజి	బంగారు
10గ్రాముల ధర	రూ.29,860
22 క్యారెట్ల ఆర్నమెంటు	బంగారు
గ్రాము ధర	రూ.2,759
రిటైల్ వెండి గ్రాము ధర	రూ.41.90

మదనపల్లెలో

పట్టుగూళ్ల ధరలు

కనిష్ఠం	310.00
గరిష్ఠం	395.00
సగటు	365.69

టమోటా ధరలు

మొదటి రకం

కనిష్ఠం	32.00
గరిష్ఠం	44.00

రెండో రకం

కనిష్ఠం	18.00
గరిష్ఠం	30.00


కోడిగుడ్లు (నెక్)

రైతు గేటు ధర-చిత్తూరు (వందగుడ్లు)	390.00
చెన్నై	: 397.00

ఏపీ సీడ్స్‌లో ఎన్నికల సందడి


ఏపీసీడ్స్ కార్యాలయం

శ్రీకాళహస్తి: పట్టణంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థలో ఎన్నికల సందడి మొదలైంది. ఇందులో చిత్తూరు, కడప, అనంతపురం, కర్నూలు, నెల్లూరు జిల్లాలతో పాటు నెల్లూరు జిల్లాకు చెందిన విత్తనాభివృద్ధి సంస్థ వాటాదారులు ఓటు వేసి డైరెక్టర్‌ను ఎన్నుకుంటారు. ఈ ఐదు జిల్లాల పరిధిలో ఒక డైరెక్టర్ పదవికి జరిగే ఈ ఎన్నికలో 1700 మంది వాటాదారులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. విజయవాడలోని ఏపీసీడ్స్ కార్యాలయంలో ఈనెల 31వ తేదీ మధ్యాహ్నం 12 గంటలలోగా అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేయాలి. వచ్చేనెల 4న నామినేషన్లను పరిశీలించి, 5న అభ్యర్థులకు గుర్తులు కేటాయిస్తారు. 22న పోలింగ్ జరుగుతుంది. 26న విజయవాడలోని కార్యాలయంలో ఓట్ల లెక్కిస్తారు. కాగా, అధికార పార్టీకి చెందిన పలు పురు నేతలు డైరెక్టర్ పదవి కోసం సన్నాహాలు చేస్తున్నా రు. కాగా, ఏపీసీడ్స్ డైరెక్టర్ పదవి ఏకగ్రీవంగా జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

అధికారిక ఉత్తర్వులు అందలేదు


ఏపీసీడ్స్‌లో ఎన్నికల ప్రక్రియకు సంబంధించి అధికారికంగా ఇంత వరకు తమకు ఎలాంటి ఉత్తర్వులు అందలేదు. ఆదివారం సెలవు దినం కావడంతో సోమవారం తమకు ఉత్తర్వులు అందే అవకాశం ఉంది. ఉత్తర్వులు అందిన తరువాతే ఎన్నికల ప్రక్రియ ప్రారంభిస్తాం. అంత వరకు ఈ ప్రక్రియ ప్రారంభించే అవకాశం లేదు.

- శ్యామలాదేవి, ఏపీసీడ్స్ జిల్లా మేనేజర్

ఆర్టీసీ స్థలంలో మినీ థియేటర్లు

టెండర్లకు ఆహ్వానం : ఆర్‌ఎం

తిరుపతి (రవాణా): జిల్లాలో కలికిరి, పుత్తూరు, సత్యవేడు, నాగలాపురం, బస్ స్టేషన్లలో ఖాళీ స్థలంలో మినీ థియేటర్ల నిర్మాణం బీవోటీ ప్రాతిపదికన చేసుకొనడానికి టెండర్ నోటీసు విడుదల చేశామని ఆర్టీసీ ఆర్‌ఎం నాగశివుడు తెలిపారు. మొదట 15 ఏళ్ల, ఆపైన 10 ఏళ్లకు పెంచుకోవడానికి ఈనెల 22లోగా దరఖాస్తులు దాఖలు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు ఆర్టీసీ వెబ్ పేజీలో చూడవచ్చని తెలిపారు.

హోటల్ మేనేజ్‌మెంట్‌లో ఉచిత అడ్మిషన్లు

తిరుపతి(తిలక్‌రోడ్): హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సులో 2017-18 సంవత్సరానికి ఉచిత స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు అను ఒకేషనల్ జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ గీత ఓ ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి రెగ్యులర్, సప్లమెంటరీ, ఏపీఓఎస్‌ఎస్‌లో పాసైన విద్యార్థులు అర్హులన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు స్కాలర్ షిప్‌తో పాటు ఉచిత విద్య, ప్రభుత్వ హాస్టళ్లలో వసతి సౌకర్యాలు కల్పిస్తామన్నారు. రెండేళ్ల ఈ కోర్సు అనంతరం ప్రైవేటు స్టార్ హోటల్స్ నందు, ఇండస్ట్రియల్ ట్రైనింగ్ పథకం కింద శిక్షణ ఇచ్చి ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు. ఆసక్తిగల వారు ఈనెల 30 లోగా ఎస్‌ఎస్‌సీ మార్కుల జాబితా, టీసీ, స్టడీ అండ్ కాండక్ట్, క్యాస్ట్, ఆదాయ, ఆధార్, ఫొటోలతో కళాశాల కార్యాలయంలో నేరుగా టీఫ్ బిల్డింగ్, కేఎస్‌ఆర్ కల్యాణ మండపం, రేణిగుంట రోడ్డులో సంప్రదించాలన్నారు. మరిన్ని వివరాలకు సెల్ ఫోన్ నెం.9440511697, 9394816313ను సంప్రదించాలన్నారు.

28 మండలాల్లో వర్షాలు

చిత్తూరు కలెక్టరేట్: బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ప్రభావంతో జిల్లాలోని 28 మండలాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసాయి. గడచిన 24 గంటల్లో అత్యధికంగా నాగలాపురం మండలంలో 32.2 మి.మీ., అత్యల్పంగా కార్వేటినగరం మండలంలో 1.6 మి.మీ., ఇక పెద్దమండ్యంలో 9.4, పీటీఎంలో 3.2, కలకడలో 8.4, ఎర్రావారిపాళెంలో 6.8, ఏర్పేడులో 3.4, తొట్టంబేడులో 3.2, వరదయ్యపాళెంలో 5.6, నాగలాపురంలో 32.2, పిచ్చాటూరులో 13.2, విజయపురంలో 12.8, నిండ్రలో 17.6, నారాయణవనంలో 5, చిన్నగొట్టిగల్లులో 6.4, రొంపిచెర్లలో 1.8, మదనపల్లెలో 2.4, సదుంలో 3.2, వెదురుకుప్పంలో 4.2, పుత్తూరులో 3.4, నగరిలో 8.2, కార్వేటినగరంలో 1.6, పాలసముద్రంలో 4.2, గంగాధరనెల్లూరులో 3.2, చిత్తూరులో 4.2, గుడిపాలలో 10.8, గంగవరంలో 1.6, వి.కోటలో 21.2, రామకుప్పంలో 20.4, శాంతిపురంలో 32 మి.మీ. వర్షపాతం నమోదైంది.

నేడు జూనియర్ సివిల్‌జడ్జిల ఎంపికకు రాత పరీక్ష

చిత్తూరు లీగల్: జూనియర్ సివిల్‌జడ్జిల ఎంపికకు ఆదివారం జరిగే రాత పరీక్షకు 700 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. తిరుపతిలోని అంబేద్కర్ లా కళాశాలలో ఉదయం 10 నుంచి 12 గంటల వరకు ఈ పరీక్ష జరగనుంది. హైకోర్టు జడ్జి నవీన్‌రావు, జిల్లా జడ్జి కనకదుర్గారావు, పలువురు న్యాయమూర్తులు పరీక్షల ఇన్విజిలేటర్లుగా వ్యవహరించనున్నట్లు తెలిసింది. అభ్యర్థులు ఉదయం 7.30గంటలకు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి.

రేపటి నుంచి శిల్పకళలపై శిబిరం

గుడుపల్లె : ద్రావిడ విశ్వవిద్యాలయం కన్నడ శాఖ, కర్ణాటక శిల్పకళ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 21 నుంచి సెప్టెంబర్ 5 వరకు శిలాశిల్పకళా శిబిరాన్ని స్థానిక ఎమినో భవనంలో నిర్వహించనున్నట్లు భాషా విభాగాల డీన్ ఆచార్య శారద తెలిపారు. ఈ కార్యక్రమం వర్సిటీ వీసీ ఆచార్య సత్యనారాయణ అధ్యక్షతన జరుగుతుందన్నారు. అతిథులుగా కన్నడ కల్చరల్ విభాగం జాయింట్ డైరెక్టర్ అశోక్‌చలువాది, ఆచార్య గంగాధర్, కళాచార్, అధ్యాపకులు, పరిశోధకులు పాల్గొననున్నారని ఆమె తెలిపారు.

ఆరు అంశాల్లో సృజనాత్మకపై పోటీలు

ఆన్‌లైన్‌లో అప్‌లోడ్‌కు 25న చివరితేది

చిత్తూరు కలెక్టరేట్: మరుగుదొడ్ల నిర్మాణం, నిర్వహణకు సంబంధించి కొత్త ఆలోచనలను ఆహ్వానిస్తూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ఆరుఅంశాలపై పోటీలను నిర్వహిస్తున్నట్లు డీపీవో ప్రభాకరరావు శనివారం 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. ఇందులో భాగంగా.. 1. టాయిలెట్లు ఉపయోగించడాన్ని పర్యవేక్షించడం- ప్రవర్తనలో మార్పు. 2. టాయిలెట్ల నిర్మాణంలో సాంకేతికత 3. పాఠశాలల్లో టాయిలెట్ల వినియోగం. 4. నిర్వహణలో తలెత్తే సమస్యలకు పరిష్కారం 5. వ్యర్థాల నిర్మూలనలో సాంకేతిక వినియోగం. 6. సెప్టిక్ ట్యాంకు సమస్యలకు పరిష్కారం అంశాల్లో పోటీలు నిర్వహించనున్నారు. 'స్వచ్ఛ హ్యకాన్' పేరిట జరిగే మూడు రౌండ్ల పోటీల్లో ఏ వయసు వారైనా వ్యక్తిగత లేదా బృందాల వారీగా పాల్గొనవచ్చని స్వచ్ఛాంధ్ర మిషన్ ఎండీ మురళీధర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. పోటీకి సంబంధించిన వివరాలు పంచాయతీ రాజ్ శాఖ వెబ్‌సైట్‌లో ఉంచారు. ఆసక్తి ఉన్న వాళ్లు నూతన ఆలోచనలు, పరిష్కార మార్గాలతో కూడిన ఎంట్రీలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి. పోటీదారులు రూపొందించే వీడియోలను యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేసి ఆ లింక్‌ను దరఖాస్తులో పొందుపరచాలి. మొదటిరౌండ్ ఎంట్రీలను ఈనెల 25లోపు అప్‌లోడ్ చేయాల్సి ఉంది. ఇందులో ప్రతిభ చూపితే ఒక్కొక్క అంశంలో పదిమందిని రెండవ రౌండ్‌కు ఎంపిక చేస్తారు. రెండవ రౌండ్ సెప్టెంబరు 7న, మూడవ రౌండ్ 8న నిర్వహిస్తారు. ఈ పోటీల విజేతలకు రూ.5లక్షలు, రెండవ బహుమతిగా రూ.2లక్షలు, మూడవ బహుమతిగా రూ.లక్ష అందజేస్తారు. ప్రతి అంశంలో మూడు చొప్పున 18 బహుమతులు ఉంటాయి. జిల్లాకు చెందిన ఔత్సాహిక యువత అధికసంఖ్యలో పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటాలని డీపీవో పేర్కొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న పీవీ అరుణాచలం, కుసుమకుమారి, రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి, మేడిపల్లి రవికుమార్ తదితరులు

పరిశోధన, పాలనా రంగాల్లో

మేటి ఆచార్య జీఎన్‌ రెడ్డి

- పుస్తకావిష్కరణ సభలో వక్తల మనోభావం
- ఎస్వీయూలో జ్ఞాపకాలను నెమరేసుకున్న 1970-72 బ్యాచ్ తెలుగు విద్యార్థులు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు): తెలుగు భాష పరిశోధన, యూనివర్సిటీ పాలనా రంగాల్లో మేటిగా రాణించిన వ్యక్తి ఆచార్య జీఎన్‌ రెడ్డి అని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఎస్వీయూ మాజీ వీసీ, దిగవంగత ఆచార్య జీఎన్‌ రెడ్డి రాసిన పీఠికలతో కూడిన పుస్తకాన్ని శనివారం ఉదయం ఎస్వీయూలో ద్రావిడ వర్సిటీ వ్యవస్థాపక వీసీ ప్రొఫెసర్ పీవీ అరుణాచలం ఆవిష్కరించారు. ఆర్ట్స్ బ్లాక్ ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పుస్తక తొలి ప్రతిని ఆచార్య జీఎన్‌ రెడ్డి సతీమణి జి.సునీతమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా అరుణాచలం మాట్లాడుతూ.. తెలుగు భాషకు సంబంధించి అనేక నూతన పదాలను రూపొందించిన గొప్ప పరిశోధకుడు జీఎన్‌ రెడ్డి అని కొనియాడారు. ఎస్వీయూ వీసీగానూ పాలనా పరంగా మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. వర్సిటీ తెలుగు విభాగానికి అంతర్జాతీయ కీర్తిని తీసుకొచ్చారన్నారు. ఎస్కేయూ మాజీ వీసీ పి.కుసుమకుమారి మాట్లాడుతూ.. వర్సిటీ స్థాయిలో గ్రాంథికమా? వ్యావహారికమా అనే మీమాంస తలెత్తినప్పుడు.. 1969లోనే వ్యావహారిక భాషకు చేయెత్తి అండగా నిలిచారన్నారు. 'పరిశోధకుడిగా, అధ్యాపకుడిగా జీఎన్‌ రెడ్డి మాలో స్ఫూర్తి నింపారు. ఆ స్ఫూర్తితోనే నా సంపాదకత్వంలో ఆయన రాసిన పీఠికలను పుస్తక రూపంలో మేమంతా తీసుకొచ్చాం' అని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి స్పష్టం చేశారు. 1970-72 బ్యాచ్‌లో మొత్తం 24 మంది ఎంఏ తెలుగు కోర్సులో చేరామన్నారు. కొందరు మరణించగా.. మరికొందరు వర్సిటీలు, కాలేజీల్లో ఉన్నత స్థానాల్లో పనిచేశారన్నారు. ఎస్వీయూ తెలుగు విభాగాధిపతి ప్రొఫెసర్ మేడిపల్లి రవికుమార్ మాట్లాడుతూ.. బోధనా, పరిశోధనా, విస్తరణ రంగాల్లో జీఎన్‌ రెడ్డి చూపిన ఒరవడే నేటికీ కొనసాగుతోందన్నారు. సునీతమ్మ మాట్లాడుతూ.. మిత్రులైనా, శత్రువులైనా వారితో తన భర్త ఒకే రకంగా వ్యవహరించేవారన్నారు. దశాబ్దాల క్రితం చదువుకున్నవారు మళ్లీ ఇప్పుడు గుర్తు చేసుకోవడమే ఆయన వ్యక్తిత్వాన్ని తెలియపరుస్తోందన్నారు. డాక్టర్ పీవీ సుబ్బారావు మాట్లాడుతూ.. జీఎన్‌ రెడ్డి పీఠికలు ఈ తరం సాహిత్య రంగానికి అందించడం గొప్ప ప్రయత్నం అన్నారు. జీఎన్‌ రెడ్డిపై స్మృతి గీతాన్ని ఆచార్య జక్కంపూడి మునిరత్నం ఆలపించారు. ఆచార్య గల్లా చలపతి కృతజ్ఞతలు చెబుతూ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ ఆర్ట్స్ కాలేజీ విశ్రాంత ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్జీడీ చంద్రశేఖర్, రిటైర్డు ప్రొఫెసర్లు గార్లపాటి దామోదరనాయుడు, పి.నరసింహారెడ్డి, వి.చంద్రశేఖర్‌రెడ్డి, ఎన్‌.మునిరత్నమ్మ, ప్రస్తుత ఆచార్యులు పేట శ్రీనివాసులురెడ్డి, ఎస్.రాజేశ్వరి, ఆర్.రాజేశ్వరమ్మ, డాక్టర్ పీసీ వెంకటేశ్వర్లు, ఆచార్య కొలకలూరి మధుజ్యోతి, ఓఆర్ఐ డైరెక్టర్ కోసూరి దామోదరనాయుడు, మాజీ డైరెక్టర్ వెంకటరమణారెడ్డి, రచయితలు అడిగోపుల వెంకటరత్నం, భూమన్‌, మధురాంతకం నరేంద్ర, రాసాని, కలువగుంట రామ్మూర్తి, సుంకోజి దేవేంద్రాచారి, తెలుగు గ్రంథాలయ ప్రతినిధి వి.షణ్ముగం, డి.ప్రేమావతి, పలువురు పూర్వ, ప్రస్తుత అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆనందం.. సందడి.. ఉద్వేగం..


1970-72 బ్యాచ్‌ విద్యార్థులు మధ్యాహ్నం తెలుగు విభాగంలో నిర్వహించిన సమ్మేళనంలో ఆనాటి సంగతులను గుర్తు చేసుకున్నారు. వారి మాటల్లో ఆనందం.. సందడి.. ఉద్వేగం కనిపించింది. తనకు నత్తి ఉండేదని.. సాహిత్య కార్యక్రమాల్లో పాల్గొనడానికి ఇబ్బంది పడేవాడినని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివరిటీ మాజీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ భక్తవత్సలరెడ్డి గుర్తు చేసుకున్నారు. కేరళ వర్సిటీలో తాను అధ్యాపకుడిగా చేరడానికి జీఎన్‌ రెడ్డి సహకరించారన్నారు. ఎస్కేయూ మాజీ వీసీ కుసుమకుమారి మాట్లాడుతూ.. తాను అనంతపురం సత్యసాయి కాలేజీలో అధ్యాపకురాలిగా పనిచేస్తుండగా.. పీహెచ్‌డీలో చేరడానికి, పద్మావతి కాలేజీలో అధ్యాపకురాలిగా రావడానికి జీఎన్‌ రెడ్డి తోడ్పాటు ఉందన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. తాను ఈ స్థాయికి చేరుకున్నానంటే దాని వెనుక జీఎన్‌ రెడ్డి, జాస్తి సూర్యనారాయణ, తిమ్మవజ్జుల కోదండరామయ్య, మద్దూరి సుబ్బారెడ్డి, జి.నాగయ్య, తుమ్మపూడి కోటేశ్వరరావు., తమ్మారెడ్డి నిర్మల వంటి అధ్యాపకులు ఉన్నారన్నారు. డాక్టర్ పీవీ సుబ్బారావు మాట్లాడుతూ.. తన ఆర్థిక పరిస్థితిని గమనించి జీఎన్‌ రెడ్డి ఆసరాగా నిలిచారన్నారు. రిటైర్డు వర్సిటీ తెలుగు ప్రొఫెసర్ గల్లా చలపతి మాట్లాడుతూ.. తాను ప్రొఫెసర్ కావడానికి జీఎన్‌ రెడ్డి ఎంతో సహకరించారన్నారు. కవికర్ణ రసాయనమనే తన పరిశోధనా గ్రంథానికి ముందుమాట రాసి, ప్రశంసించిన విషయాన్ని గుర్తు చేసుకుని ఉద్వేగానికి లోనయ్యారు.

శ్రీవారి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించడమే లక్ష్యం

ఏర్పాట్లపై రేపు తిరుమలలో ఉన్నతస్థాయి సమావేశం

ఆంధ్రజ్యోతి, తిరుమల: శ్రీవారి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించడమే లక్ష్యంగా సోమవారం తిరుమలలో ఉన్నతస్థాయి సమావేశం జరగనుంది. సెప్టెంబరు 23వ తేదీ నుంచి తిరుమలేశుడి వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్న విషయం తెలిసిందే. ఉత్సవాల్లో భద్రత, బందోబస్తు, వాహనసేవల ఊరేగింపు, ఆలయంలో కైంకర్యాలు, అలంకరణలు, సాంస్కృతిక కార్యక్రమాలు, రవాణా, పారిశుధ్యం, వసతి తదితరాలపై తీసుకోవాల్సిన చర్యలపై ఆయా విభాగాధిపతులతో అన్నమయ్య భవనంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు టీటీడీ ఈవో అనిల్‌కుమార్‌సింఘాల్, జేఈవో శ్రీనివాసరాజు సుదీర్ఘంగా చర్చించనున్నారు. అలాగే పట్టువస్త్రాల సమర్పణ విషయంలో ముఖ్యమంత్రి పర్యటనపైనా చర్చ జరగనుంది. ముఖ్యంగా గరుడసేవ రోజున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్షిస్తారు. గత బ్రహ్మోత్సవాల్లో ఎదురైన ఇబ్బందులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోనున్నారు. ఈ సమావేశానికి ఆలయ ప్రధాన అర్చకులు, జిల్లా పాలనాధికారి ప్రద్యుమ్న, అర్బన్‌ ఎస్పీ అభిషేక్‌మహంతి, టీటీడీ సీవీఎస్వో రవికృష్ణ, టీటీడీకి సంబంధించిన అన్ని విభాగాధిపతులు హాజరవుతారు.

ప్రశాంతంగా గ్రూప్-1 పరీక్షలు



పద్మావతి డిగ్రీ కళాశాలలో గ్రూప్-1 పరీక్షలు రాసి వస్తున్న అభ్యర్థులు

తిరుపతి(జీవకోన): ఏపీ పబ్లిక్ సర్వీస్ కమిషన్ శనివారం నిర్వహించిన గ్రూప్-1 మెయిన్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. అభ్యర్థులకు పేపర్ -1 పరీక్ష నిర్వహించారు. తిరుపతి నగరంలోని పద్మావతి జూనియర్, డిగ్రీ కళాశాలల్లో నిర్వహించిన పరీక్షలకు 831 మందికి గాను 542 మంది హాజరైనట్లు లైజన్ ఆఫీసర్ శేషగిరిరావు తెలిపారు. జూనియర్ కళాశాలలో 400 మందికి 276.. డిగ్రీ కళాశాలలో 531కి 266 మంది చొప్పున 65 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. పరీక్షల తీరును డీఆర్వో రజియాబేగం పరిశీలించారు.

పనిచేయని అధికారులను

సస్పెండ్ చేస్తా

వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ హెచ్చరిక



అధికారులతో మాట్లాడుతున్న ప్రద్యుమ్న

రేణిగుంట: ప్రభుత్వ సంక్షేమ అమలులో సరిగా పనిచేయని అధికారులను సస్పెండ్ చేస్తానని కలెక్టర్ ప్రద్యుమ్న హెచ్చరించారు. తిరుపతి విమానాశ్రయంలో శనివారం ఉదయం ముఖ్యమంత్రి చంద్రబాబుకు వీడ్కోలు పలికిన అనంతరం 10.45 గంటలకు రేణిగుంట తహసీల్దారు కార్యాలయానికి కలెక్టర్ వచ్చారు. కుప్పం నియోజకవర్గంపై రేణిగుంటలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గాన్ని సంక్షేమాభివృద్ధి పథకాల అమలులో ఆదర్శంగా తీర్చిదిద్దాలన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఇంజనీరింగు, సివిల్ పనులను డిసెంబరులోగా పూర్తిచేయాలన్నారు. పనిచేయని అధికారులపై మండిపడ్డారు. ప్రతి కుటుంబానికీ నెలకు రూ.10వేల సుస్థిర ఆదాయాన్ని కల్పించి పేదరిక, కరువు రహిత రాష్ట్రంగా మార్చాలన్నదే ముఖ్యమంత్రి అభిమతమన్నారు. రోడ్లు, భవనాలు, పంచాయతీరాజ్, విద్య, మౌలిక సదుపాయాలపై ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు. కుప్పం నియోజకవర్గంలో చంద్రన్న బాట కింద 89 గ్రామాల్లో 466 పనులు చేపట్టి 56 కిలోమీటర్ల సిమెంటు రోడ్ల పనులు చేపట్టి ఇప్పటివరకు 22 కిలోమీటర్లు పూర్తి చేశామని ఇంజనీరింగ్ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. డిసెంబరులోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అంగన్‌వాడీ భవనాలు, తారురోడ్లు, కుప్పం రింగురోడ్డు పనుల ప్రక్రియను వేగవంతం చేసి గాంధీ జయంతి నాటికి ప్యాలెస్ రోడ్డును ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఇంజనీర్లను ఆదేశించారు. విద్య, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ద్వారా చేపట్టిన 42 భవన నిర్మాణాలను డిసెంబరులోగా పూర్తిచేయాలన్నారు. జిల్లాలో పల్లెప్రగతికి పది సూత్రాలు కింద చేపట్టిన పనులను వేగవంతం చేయాలని డ్వామా అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో సేంద్రియ వ్యవసాయ పద్ధతిని పాటించేలా రైతులను జాగృతం చేయాలన్నారు. వనం - మనం కార్యక్రమాన్ని, నీరు-ప్రగతి పనులను వేగంగా అమలుచేయాలన్నారు. గ్రామీణ గృహనిర్మాణ పథకం కింద నిర్మాణంలో ఉన్న 1951 ఇళ్లను వెంటనే పూర్తిచేయాలన్నారు. అర్బన్ ప్రాంతంలో ఇళ్ల నిర్మాణం కోసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వెంటనే పూర్తిచేయాలన్నారు. డీఆర్‌డీఏ అధికారులతో ఆ శాఖకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. కుప్పం పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అధికారులతో సమీక్షించారు. రైతులందరూ ఈ-నామ్ కింద రిజిస్ట్రేషన్ చేసుకుని పంటలను గిట్టుబాటు ధరలకు అమ్ముకునేలా చూడాలన్నారు. ఇళ్ల నిర్మాణం పనుల్లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించడం జరగదన్నారు. 34,694 ఇళ్లకుగాను 12,500 నిర్మాణాలు మొదలుపెట్టడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ కీర్తి, సబ్‌కలెక్టర్ వెట్రిసెల్వి తదితర అధికారులు పాల్గొన్నారు.

సౌకర్యాలెలా ఉన్నాయ్?

- రైల్వే ప్రయాణికులతో మాట్లాడిన సీఈజీఈ ఎస్కే అగర్వాల్
- తిరుపతి రైల్వేస్టేషన్‌లో తనిఖీలు

తిరుపతి (రవాణా): 'వెయిటింగ్ హాలులో ఏసీ సరిగ్గా పనిచేస్తుందా? తాగునీరు లభిస్తుందా? పరిసరాలు శుభ్రంగా ఉన్నాయా?' అంటూ రైల్వే ప్రయాణికులను దక్షిణ మధ్య రైల్వే సీఈజీఈ (చీఫ్ ఎలక్ట్రికల్ జనరల్ ఇంజనీరు) ఎస్కే అగర్వాల్ అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛభారత్ స్వచ్ఛరైలు వారోత్సవాల్లో భాగంగా శనివారం తిరుపతి రైల్వేస్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. ప్లాట్‌ఫారాలు, వెయిటింగ్ హాలు, రైల్వేస్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణపై రైల్వే అధికారులకు సూచనలు చేశారు. దేశ, విదేశాల్లో నుంచే రోజుకు వేలాది మంది శ్రీవారి దర్శనార్థం తిరుపతి రైల్వేస్టేషన్‌కు విచ్చేస్తున్నారని.. శుభ్రత విషయంలో రాజీపడొద్దన్నారు. ఈనెల 31వ తేదీవరకు ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే డివిజన్ ఇంజనీరు చొక్కలింగం, స్టేషన్ మేనేజర్ సుబోధ్‌మిత్ర, ఎల్వో సత్యనారాయణ, సీసీఐ వెంకటేశ్వర్లు, అధికారులు పాల్గొన్నారు.



రైల్వేస్టేషన్‌లో తనిఖీలు చేస్తున్న ఎస్కే అగర్వాల్





టీటీడీ ఈవోను సత్కరిస్తున్న విద్యాసంస్థల ఛైర్మన్ ఎం.మోహన్ బాబు, పక్కన నటుడు విష్ణు - ఫ్రెషర్స్ డేలో పాల్గొన్న విద్యార్థులు

సృజనాత్మకతను మెరుగుపరచుకోండి

● విద్యార్థులకు టీటీడీ ఈవో సింఘాల్ సూచన ● 'శ్రీవిద్యానికేతన్'లో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

చంద్రగిరి: 'ఇతరులతో మిమ్మల్ని పోల్చుకోవద్దు. మీలోనూ ఓ ప్రత్యేకత ఉంటుంది.మీ శక్తి సామర్థ్యాలు నిరుపయోగం చేసుకోవద్దు. మీలోని సృజనాత్మకతను వినియోగించుకోండి. విద్యాసంస్థకి, దేశానికి మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురండి' అని విద్యార్థులకు టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ సూచించారు. చంద్రగిరి మండలం ఎ.రంగంపేటలోని శ్రీవిద్యానికేతన్ విద్యా సంస్థలో శనివారం సాయంత్రం జరిగిన ఫ్రెషర్స్ డే వేడుకల్లో ఈవో మాట్లాడారు. విద్యతో పాటు క్రీడలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కూడా సమయం కేటాయించాలన్నారు. ఫ్రెషర్స్‌ను ర్యాగింగ్ చేయడం మంచి సంస్కృతి కాదన్నారు. సీనియర్లు, జూనియర్లు సఖ్యతగా ఉండి పరస్పరం గౌరవించుకోవాలన్నారు.విద్యార్థులు వందశాతం తరగతులకు వెళ్లి ఉత్తమంగా రాణించాలన్నారు. అంతకముందు టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్‌ను శ్రీవిద్యానికేతన్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఎం.మోహన్‌బాబు, సీఈవో మంచు విష్ణు ఘనంగా సన్మానించారు. అనంతరం మంచు విష్ణు మాట్లాడుతూ.. మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. ఖురాన్, బైబిల్ గ్రంథాలతో పాటు హిందూ మతంలో కూడా మహిళలను గౌరవించాలనే ఉందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవిద్యానికేతన్ విద్యా సంస్థల ప్రత్యేకాధికారి గోపాలరావు, ప్రిన్సిపాల్ కృష్ణమాచారి, డైరెక్టర్ ఆఫ్ ఫైనాన్స్ రవిశేఖర్, డైరెక్టర్ భగవానులు, ఏవో తులసినాయుడు, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అమోఘం.. నాట్య నివేదనం

తిరుపతి (సాంస్కృతికం): చెన్నై, దుబాయ్, యూఎస్ఏ, అబుదాబిల నుంచి వచ్చిన 18 మంది ప్రముఖ నృత్యకళాకారులు తమ గురువు నరసింహాచారికి నాట్య నివేదన సమర్పించారు. ప్రముఖ నాట్యాచార్యుడు ఎంవీ నరసింహాచారి ద్వితీయ వర్ధంతి సందర్భంగా శనివారం తిరుపతి భరత నృత్య కళానికేతన్ ఆధ్వర్యంలో మహతి కళామందిరంలో జరిగిన ఈ కార్యక్రమం ఆహూతులను అబ్బురపరచింది. టీటీడీ ప్రాజెక్టుల ప్రత్యేకాధికారి ఎన్.ముక్తేశ్వరరావు,ఎస్వీ సంగీత కళాశాల ప్రిన్సిపాల్ ఎంవీఎస్ పద్మావతి, తిరుపతి ఫిలిం సొసైటీ చైర్మన్ ఎం.వేణుగోపాలరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. 'తకిట తక తక ధీం' అంటూ ఆడియో రికార్డింగ్ నేపథ్యంలో సాగిన ఈ ప్రదర్శన నరసింహంభజే హం అంటూ ప్రారంభమైంది. భాగవత, రామాయణ పురాణాల్లోని పలు ఘట్టాలకు నృత్యరూపకమిచ్చారు. పంచరాగమాలిక, తాళమాళికలను ప్రదర్శించారు. భరతనాట్య శాస్త్రంలో భరతముని లోకానికి అందించిన 12 రకాలు (రస, భావ, తాళ, అభినయ, ధరణి, వృత్తి, ప్రవృత్తి, సిద్ధి, స్వర, ఆతోచం, గానం, రంగం) నృత్య భంగిమల్లోని వివిధ జతులను, గతులను 10 మంది కళాకారులు ప్రదర్శించారు. ఈ విధానాలను వసంతలక్ష్మి (నరసింహాచారి సతీమణి) వివరించారు.నృత్యనికేతన్ నిర్వాహకులు ధనశ్రీ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



మహతిలో నృత్య ప్రదర్శనలు













టీటీడీ ఈవోను సత్కరిస్తున్న విద్యాసంస్థల ఛైర్మన్ ఎం.మోహన్ బాబు, పక్కన నటుడు విష్ణు - ఫ్రెషర్స్ డేలో పాల్గొన్న విద్యార్థులు

సృజనాత్మకతను మెరుగుపరచుకోండి

● విద్యార్థులకు టీటీడీ ఈవో సింఘాల్ సూచన ● 'శ్రీవిద్యానికేతన్'లో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

'ఇతరులతో మిమ్మల్ని పోల్చుకోవద్దు. మీలోనూ ఓ ప్రత్యేకత ఉంటుంది.మీ శక్తి సామర్థ్యాలు నిరుపయోగం చేసుకోవద్దు. మీలోని సృజనాత్మకతను వినియోగించుకోండి. విద్యాసంస్థకి, దేశానికి మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురండి' అని విద్యార్థులకు టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ సూచించారు. చంద్రగిరి మండలం ఎ.రంగంపేటలోని శ్రీవిద్యానికేతన్ విద్యా సంస్థలో శనివారం సాయంత్రం జరిగిన ఫ్రెషర్స్ డే వేడుకల్లో ఈవో మాట్లాడారు. విద్యతో పాటు క్రీడలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కూడా సమయం కేటాయించాలన్నారు. ఫ్రెషర్స్‌ను ర్యాగింగ్ చేయడం మంచి సంస్కృతి కాదన్నారు. సీనియర్లు, జూనియర్లు సఖ్యతగా ఉండి పరస్పరం గౌరవించుకోవాలన్నారు.విద్యార్థులు వందశాతం తరగతులకు వెళ్లి ఉత్తమంగా రాణించాలన్నారు. అంతకముందు టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్‌ను శ్రీవిద్యానికేతన్ విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ ఎం.మోహన్‌బాబు, సీఈవో మంచు విష్ణు ఘనంగా సన్మానించారు. అనంతరం మంచు విష్ణు మాట్లాడుతూ.. మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. ఖురాన్, బైబిల్ గ్రంథాలతో పాటు హిందూ మతంలో కూడా మహిళలను గౌరవించాలనే ఉందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవిద్యానికేతన్ విద్యా సంస్థల ప్రత్యేకాధికారి గోపాలరావు, ప్రిన్సిపాల్ కృష్ణమాచారి, డైరెక్టర్ ఆఫ్ ఫైనాన్స్ రవిశేఖర్, డైరెక్టర్ భగవానులు, ఏవో తులసినాయుడు, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

- చంద్రగిరి

వైభవంగా శని త్రయోదశి పూజలు

నాగలాపురం మండల పరిధిలోని సురుటుపల్లి శ్రీపల్లికొండేశ్వర, కారణి గ్రామంలోని కారణేశ్వర ఆలయాల్లో శనిత్రయోదశి పూజలు వైభవంగా నిర్వహించారు.పల్లికొండేశ్వరాలయంలో ఉదయం నుంచే భక్తుల రద్దీ కొనసాగింది.ఆలయ ప్రధాన అర్చకుడు కార్తికేశన్ గురుకుల్ సహా తమిళనాడు నుంచి వచ్చిన ఐదుగురు అర్చకులు ఆలయంలోని పరివార దేవతలకు అభిషేకాలు చేసి విశేష పూజలు జరిపారు. సాయంత్రం ప్రదోష మండపంలోని నందీశ్వరుడికి పాలు, పెరుగు, తేనె, నెయ్యి, చందనం, పన్నీరు, నారికేళ జలాలతో అభిషేకాలు చేశారు.ధూపదీప నైవేద్యాలను సమర్పించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో నందీశ్వరుడిని అలంకరించి మహాధీపారాధన చేపట్టారు. ఉత్సవమూర్తులైన వాల్మీకేశ్వరస్వామి, మరగదాంబికలకు ముస్తాబు చేసి ఆలయ ఆవరణలో పాక్రారోత్సవం నిర్వహించారు.ఆలయ ఇన్ చార్జ్ ఈవో మునిశేఖర్‌రెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

- నాగలాపురం





ప్రత్యేకాలంకరణలో లక్ష్మీనరసింహస్వామి

భక్తజనసంద్రమైన రాజనాలబండ



సత్యప్రమాణాలకు నిలయమైన రాజనాలబండ తిరుణాలలో భాగంగా శనివారం శ్రీలక్ష్మీనరసింహస్వామికొండ జనసంద్రమైంది. ఏటా శ్రావణ మాసం ఆఖరు శని, ఆదివారాల్లో ప్రత్యేకంగా తిరుణాల నిర్వహిస్తారు.ఆలయ ప్రధానార్చకులు శనివారం ఉదయాత్పూర్వమే ఆలయాన్ని శుద్ధి చేసి స్వయంభు లక్ష్మీనరసింహస్వామికి, క్షేత్ర పాలకుడైన అభయాంజనేయ స్వామికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. ఉపవాస దీక్షలతో ఉన్న భక్తులు స్వామివారిని దర్శించుకుని ఉపవాస దీక్షను విరమించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచే కాక తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి కూడా భక్తులు తరలిరావడంతో నరసింహస్వామి కొండ కిటకిటలాడింది.ఆలయ నిర్వాహకులు, వెంగళపల్లె యూత్, రాజనాలబండ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఆదివారం కొలింపల్లెలో వెలసిన బోయకొండ గంగమ్మ ఉత్సవమూర్తిని, దాసరపల్లె, ఊటూరు, గాజులవారిపల్లెల దేవరెద్దులను మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా రాజనాలబండకు తీసుకురానున్నారు. మధ్యాహ్నం ఉట్లోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తారు.

- చౌడేపల్లె

శాస్త్రోక్తంగా వసంతోత్సవం



సుబ్రమణ్యస్వామికి హారతి

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా విజ్ఞానగిరిపై కొలువైన సుబ్రహ్మణ్యస్వామి వార్షికోత్సవాలలో భాగంగా శనివారం వసంతోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ముక్కంటి ఆలయంలోని వసంత మండపం వద్ద చేపట్టిన ఈ కార్యక్రమంలో శ్రీవల్లీ దేవసేన సమేత కుమారస్వామికి చందన, క్షీరాభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లను విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ గురవయ్య నాయుడు, ఈవో భ్రమరాంబ, సభ్యులు గుర్రప్పశెట్టి, జయగోపాల్, పీఎంచంద్ర, రమేష్, ప్రమీలమ్మ, ఆలయ తనిఖీదారులు నాగభూషణయాదవ్, సుదర్శన్ , పీఆర్వో హరిబాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం ధ్వజావరోహణ కార్యక్రమాన్ని శాస్త్రోకంగా నిర్వహించారు.

- శ్రీకాళహస్తి



అమోఘం.. నాట్య నివేదనం

చెన్నై, దుబాయ్, యూఎస్‌ఏ, అబుదాబిల నుంచి వచ్చిన 18 మంది ప్రముఖ నృత్యకళాకారులు తమ గురువు నరసింహాచారికి నాట్య నివేదన సమర్పించారు. ప్రముఖ నాట్యాచార్యుడు ఎంవీ నరసింహాచారి ద్వితీయ వర్ధంతి సందర్భంగా శనివారం తిరుపతి భరత నృత్య కళానికేతన్ ఆధ్వర్యంలో మహతి కళామందిరంలో జరిగిన ఈ కార్యక్రమం ఆహూతులను అబ్బురపరచింది. టీటీడీ ప్రాజెక్టుల ప్రత్యేకాధికారి ఎన్.ముక్తేశ్వరరావు,ఎస్వీ సంగీత కళాశాల ప్రిన్సిపాల్ ఎంవీఎస్ పద్మావతి, తిరుపతి ఫిలిం సొసైటీ ఛైర్మన్ ఎం.వేణుగోపాలరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. 'తకిట తక తక ధీం' అంటూ ఆడియో రికార్డింగ్ నేపథ్యంలో సాగిన ఈ ప్రదర్శన నరసింహంభజే హం అంటూ ప్రారంభమైంది. భాగవత, రామాయణ పురాణాల్లోని పలు ఘట్టాలకు నృత్యరూపకమిచ్చారు. పంచరాగమాలిక, తాళమాళికలను ప్రదర్శించారు. భరతనాట్య శాస్త్రంలో భరతముని లోకానికి అందించిన 12 రకాలు (రస, భావ, తాళ, అభినయ, ధరణి, వృత్తి, ప్రవృత్తి, సిద్ధి, స్వర, ఆతోచం, గానం, రంగం) నృత్య భంగిమల్లోని వివిధ జతులను, గతులను 10 మంది కళాకారులు ప్రదర్శించారు. ఈ విధానాలను వసంత లక్ష్మి (నరసింహాచారి సతీమణి) వివరించారు.నృత్యనికేతన్ నిర్వాహకులు ధనశ్రీ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

- తిరుపతి (సాంస్కృతికం)



మహతిలో నృత్య ప్రదర్శనలు







అవినీతి రహిత సమాజాన్ని నిర్మిద్దాం

కురబలకోట: అవినీతి సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఉపసర్పంచ్ దస్తగిరి పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని అంగళ్లు, కురబలకోట, ముదివేడు, మట్లివారిపల్లె, పిచ్చలవారిపల్లె, తెట్టు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సంకల్పసిద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ భూమిరెడ్డి, టీడీపీ నేతలు పి.సురేంద్రయాదవ్,రుద్ర బాలకృష్ణ, సర్పంచ్ రుద్ర సరస్వతి, కార్యదర్శి ఎంటీజీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


ఉపసర్పంచ్ దస్తగిరి ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ

ఘనంగా పట్టాభిరాముడి కల్యాణోత్సవం


కల్యాణోత్సవం నిర్వహిస్తున్న వేదపండితులు

వాల్మీకిపురం: మండల కేంద్రంలో పట్టాభిరాముడి కల్యాణోత్సవం పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని శనివారం వేదపండితులు వైభవంగా నిర్వహించారు. సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపి అర్చన, అభిషేకం, తోమాలసేవ, యాగశాలవైదిక కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. తదుపరి సీతాలక్ష్మణ సమేత పట్టాభిరాముల ఉత్సవమూర్తులను మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ కల్యాణ మండపానికి తీసుకొచ్చారు. అనంతరం ఆలయ అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యుల ఆధ్వర్యంలో వేదపండితులు కల్యాణోత్సవాన్ని కడు రమణీయంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఇన్ స్పెక్టర్ సాయికృష్ణ, భక్తులుపాల్గొన్నారు.

నవభారత నిర్మాణానికి కృషి చేద్దాం

- సంకల్ప సిద్ధి కార్యక్రమంలో వక్తల పిలుపు




వాల్మీకిపురంలో సర్పంచ్ రాజేంద్రాచారి , ములకలచెరువులో ఎంపీడీవో రాజగోపాల్, బి. కొత్తకోటలో ఎంపీడీవో ధనలక్ష్మి ఆధ్వర్యంలో సంకల్పసిద్ధి ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

వాల్మీకిపురం: నవభారత నిర్మాణం కోసం కలసికట్టుగా పనిచేయాలని సర్పంచ్ రాజేంద్రాచారి, పంచాయతీ కార్యదర్శి ఉదయ్‌కుమార్‌రెడ్డిలు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన గ్రామసభలో వీరు మాట్లాడుతూ స్వచ్ఛభారత్ సాధనకు, పేదరిక, అవినీతి రహిత భారత్ కోసం, మతతత్వ, కులతత్వ రహిత భారత్ కోసం అందరం పాటుపడతామని ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో ఏపీఎం నరసింహులు, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

ములకలచెరువులో...

సమాజానికి కీడు చేస్తున్న దుర్గతులను దేశం నుంచి పారదోలాలని ఎంపీడీవో రాజగోపాల్ పిలుపునిచ్చారు. మండలంలో శనివారం అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సంకల్పసిద్ధి కార్యక్రమం నిర్వహించారు. దీక్షకు ప్రజలు పెద్దఎత్తున హాజరయ్యారు.కార్యక్రమంలో ఈవోఆర్డీ అబ్దుల్‌షుకూర్, సర్పంచ్ దిన్నెపాటి రవీంద్రారెడ్డి, ఎంపీటీసీ ప్రసాద్‌రెడ్డి, ఉపసర్పంచ్ అన్వర్‌బాషా, కార్యదర్శి మురళీమోహన్ , తదితరులు పాల్గొన్నారు.

బి.కొత్తకోటలో...

బి.కొత్తకోట పంచాయతీ కార్యాలయంలో సంకల్పసిద్ధి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ధనలక్ష్మి మాట్లాడుతూ పారిశుద్ధ్యం, పేదరికం, కులతత్వం, మతతత్వం, ఉగ్రవాదం, అవినీతి అను అంశాలపై వ్యక్తిగత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఇన్ చార్జి కార్యదర్శి లక్ష్మీదేవి, ఉపాధి హామీ ఈసీ రామేశ్వరరెడ్డి, కృష్ణయ్య, ఎండీ మస్తాన్ , రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఉలవల కోసం క్యూ


ఉలవల కొనుగోలుకు క్యూలో నిలబడిన రైతులు

ములకలచెరువు: ప్రభుత్వం సబ్సిడీతో అందిస్తున్న ఉలవల కోసం రైతన్నలు క్యూ కట్టారు. స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతులకు ప్రభుత్వం వందశాతం సబ్సిడీతో అందిస్తున్న ఉలవలను శనివారం వ్యవసాయ శాఖ సిబ్బంది పంపిణీ చేశారు.ఉలవలను తీసుకునేందుకు రైతులు పెద్దఎత్తున తరలివచ్చారు. దీంతో రైతుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులకు నచ్చజెప్పి ఉలవల పంపిణీని ప్రశాంతంగా జరిగేలా చూశారు. తొలిరోజు 188మంది రైతులకు ఐదుటన్నుల ఉలవలను పంపిణీ చేసినట్లు ఏఈవో సుబ్రహ్మణ్యం తెలిపారు.

విద్యార్థులు నైపుణ్యతను పెంచుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి

కురబలకోట: మేనేజ్‌మెంటు విద్యార్థులు పరిశ్రమలకు తగ్గట్టుగా నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని ఎస్వీటీఎం ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ , క్యాప్ జెమిని కంపెనీ ప్రతినిధి ప్రభాకర్ దర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఎస్వీటీఎం ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబీఏ విద్యార్థులకు ఓరియెంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా మేనేజ్‌మెంటు విద్యార్థులు స్కిల్స్, నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు మేనేజ్‌మెంటు రంగాలకు ఎంతో అవసరమన్నారు. ముఖ్యంగా పరిశ్రమల స్థాపనకు వాటి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లకు వ్యక్తిగత నైపుణ్యాలు, ఓపిక, సహనంతో ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు ఉద్యోగాల కోసమే కాకుండా పరిశ్రమలను స్థాపించి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటరమణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆదినారాయణ, విభాగాధిపతి రామకృష్ణ పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలకు నీటిశుద్ధి యంత్రం వితరణ

తంబళ్లపల్లె: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు దాత మల్లయ్యకొండ మాజీ చైర్మన్ , అఖిలభారత రెడ్లసంఘం ఉపాధ్యక్షుడు కసుగొండ మద్దిరెడ్డి రూ.లక్ష విలువ చేసే నీటి శుద్ధి యంత్రాన్ని పాఠశాలకు వితరణగా అందజేశారు. కుమారుడు కసుగొండ విక్రంరెడ్డి 37వ జన్మదినం సందర్భంగా పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం నీటిశుద్ధి యంత్రాన్ని అందజేశామన్నారు. 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు మొదటి మూడు స్థానాల్లో ప్రతిభ చూపిన వారికి ప్రోత్సాహక నగదు అందజేశారు. విశ్వం గ్రూపు సంస్థల అధినేత విశ్వం ప్రభాకర రెడ్డి విద్యార్థులకు చదువులో ప్రోత్సహించే విధంగా ప్రతి ఏడాది నగదు ప్రోత్సాహకాలు అందజేస్తానన్నారు. 50మంది విద్యార్థినులకు ప్రోత్సాహక బహుమతులుగా డిక్షనరీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం వెంకటరమణ, ఉపాధ్యాయులు, ఎస్‌వో భాగ్యలక్ష్మి, నాయకులు మాజీ కోఆప్షన్ మెంబర్ మహబూబ్‌బాషా, వెంకటస్వామిరెడ్డి, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.


నీటి శుద్ధి యంత్రాన్ని అందజేస్తున్న మద్దిరెడ్డి

ర్యాగింగ్‌కు పాల్పడి జీవితాలు నాశనం చేసుకోవద్దు



మాట్లాడుతున్న జిల్లా జడ్జి కేవీ మహాలక్ష్మీ

కురబలకోట: విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని మదనపల్లె రెండవ అదనపు జిల్లా జడ్జి కేవీ మహాలక్ష్మీ పేర్కొన్నారు. మండలంలోని అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం యాంటీర్యాగింగ్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ సీనియర్లు, జూనియర్లు అనే తారతమ్యం లేకుండా సోదరభావంతో కలిసిమెలిసి మెలగాలన్నారు. అలాగే ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలగాలన్నారు. ర్యాగింగ్ మెడికల్ కళాశాలల్లో ఎక్కువగా ఉందని ఇంజనీరింగ్ కళాశాలల్లో తక్కువగా ఉందన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడే వారిని కళాశాల నుంచి సస్పెండ్ చేయడంతో పాటు ఇతర కళాశాల్లో ప్రవేశం లేకుండా చట్టపరమైన చర్యలు తీసుకుని వారి సర్టిఫికెట్లను రద్దు చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ర్యాగింగ్ సమస్యలు ఎదురైతే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్‌జడ్జి ఎన్ .విజయబాబు, ప్రిన్సిపాల్ యువరాజ్, అదనపు జూనియర్ సివిల్‌జడ్జి ఎస్‌సీ కమల, వైస్‌ప్రిన్సిపాల్ హంపమ్మ, డీఎస్ తులసీరామ్‌నాయుడు పాల్గొన్నారు.

కార్పొరేషన్ రుణాలకు ముగిసిన ఇంటర్వ్యూలు

పెద్దమండ్యం: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు జరిగాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు 155 యూనిట్లు గానూ 1047 మంది దరఖాస్తు చేసుకున్నారు.

దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు కమిటీ సభ్యులు, అధికారులు, బ్యాంకు అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, ఎంపీడీవో యుగంధర్, సభ్యులు, మండల టీడీపీ ఉపాధ్యక్షుడు హసీన్ సాహెబ్, మాజీ కన్వీనర్ విశ్వనాథరెడ్డి, సర్పంచ్ వేమయ్య, మండల టీడీపీ అధ్యక్షుడు నానబాల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

సమ్మెలో తపాలా ఉద్యోగులు

గుర్రంకొండ: గ్రామీణ తపాలా ఉద్యోగులకు ప్రభుత్వం 7వ వేతన కమిషన్ ను వెంటనే అమలు చేయాలని ఉద్యోగులు నిరవధిక సమ్మె చేపట్టారు. గ్రామీణ తపాలా ఉద్యోగులను సివిల్‌సర్వెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపాలా సిబ్బంది సత్యానంద, కవిత, భాస్కర్, ఇస్మాయిల్, వెంకటాద్రి, కృష్ణమూర్తి నాయుడు, ఓబన్న, వెంకటనర్సు, మహబూబ్, తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీకి విద్యార్థిని ఎంపిక


దివ్య

గుర్రంకొండ: తరిగొండ హైస్కూల్ విద్యార్థిని ఎ.దివ్య ట్రిపుల్‌ఐటీకి ఎంపికైంది. బాలిక పదో తరగతి ఫలితాల్లో 9.5 మార్కులు సాధించింది. బీసీఏ కోటాలో స్థానం దక్కించుకుంది. విద్యార్థిని ట్రిపుల్‌ఐటీకి ఎంపిక కావడంతో హెచ్ ఎం వైవీ రమణ, ఉపాధ్యాయులు అభినందించారు.

నేటి నుంచి శంకరయ్య ఆరాధనోత్సవాలు

బి.కొత్తకోట: మండలంలోని బీరంగి పంచాయతీ శంకరాపురంలో వెలసిన శ్రీశంకరయ్యస్వామి ఆరాధనోత్సవాలు ఆదివారం నుంచి బుధవారం వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఆదివారం కలశస్థాపన, గణపతిహోమం, సోమ, మంగళవారం వరుణయాగం, భజన కార్యక్రమాలు, అన్నదానం, బుధవారం పూర్ణాహుతి, మహామంగళహారతి, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఆంధ్రజ్యోతి
చిత్తూరు
శ్రీకాళహస్తి జోన్
4
ఏర్పేడు • బుచ్చినాయుడుకండ్రిగ • వరదయ్యపాళెం
• కేవీబీపురం • తొట్టంబేడు
ఆదివారం
20 ఆగస్టు 2017

గ్రావెల్ అక్రమ రవాణాను అరికట్టండి

వరదయ్యపాళెం: మండలంలోని చిలమత్తూరు పరిధిలోని చెరువు నుంచి జరుగుతున్న గ్రావెల్ అక్రమ రవాణాను అడ్డుకోవాలని స్థానిక చెరువ ఆయకట్టు రైతులు డిమాండ్ చేస్తున్నారు.ఆ మేరకు వారు మంగళ వారం తహసీల్దారు కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం రెవెన్యూ అధికారులకు వినతి పత్రాన్ని సమర్పించారు. అలాగే స్థానిక ఎస్ఐ షేక్ షావల్లికి కూడా రైతులు వినతిపత్రాన్ని అందించారు.



వినతి పత్రాన్ని అందిస్తున్న చిలమత్తూరు రైతులు

యథావిధిగా ఇసుక అక్రమ రవాణా

పట్టించుకోని అధికారులు

ఏర్పేడు: మండలంలోని కొత్తవీరాపురం, మాధవమాల మార్గంలోని గొడ్డుమడుగు వద్ద స్వర్ణముఖి నది నుంచి అక్రమార్కులు ఇసుకను యథావిధిగా తరలిస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. నదివద్దే గుడా రాలు వేసుకుని దిష్టవేసి ప్రతి రోజూ సుమారు 80 నుంచి 100 వరకు ట్రాక్టర్ల ఇసుకను తరలిస్తున్నారు. కొత్తవీరాపురం నుంచి మాధవమాల మీదుగా రేణిగుంట పట్టణంలోని చిన్నచిన్న కర్మాగారాలకు ఒక్కో ట్రాక్టర్ ఇసుకను సుమారు రూ.3 వేలకు విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై కోబాక, కొత్తవీరాపురం, మడిబాక, మాధవమాల గ్రామాల రైతులు పలుమార్లు అధికారులకు సమాచారం అందించినా పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. ఉన్నతాధికారులు ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.



ఇసుకను తవ్వుతున్న కూలీలు

కొనసాగుతున్న తపాలా ఉద్యోగుల నిరసన

బుచ్చినాయుడుకండ్రిగ: కేంద్ర ప్రభుత్వం విధానాలను వ్యతిరేకిస్తూ తపాలా ఉద్యోగులు బీఎX కండ్రిగ సబ్‌పోస్టాఫీసు ఎదుట శనివారం కూడా ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా యూనియX నాయకులు సత్యనారాయణ మాట్లాడుతూ... నాలుగు రోజులుగా తపాలా ఉద్యోగులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. తపాలా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేవరకూ సమ్మె విరమించేది లేదని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఉద్యోగులు వెంకటేశ్వర్లు, వెంకటయ్య, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

నేడు సాక్షరభారత్ పరీక్ష

కేవీబీపురం: సాక్షరభారతX పరీక్షలు ఆదివారం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో సీతారామయ్య తెలిపారు. శనివారం ఆయన సాక్షరభారతX పరీక్షకు సంబంధించిన ప్రశ్నాపత్రాలను ఆయా గ్రామాల కో-ఆర్డినేటర్లకు అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దారు ప్రకాష్‌బాబు మాట్లాడుతూ సాక్షరభారతిని వయోజనులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అందరూ చదవడం, రాయడం నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచX భారతి, ఈవోపీఆర్డీ గోవిందస్వామి, అంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

శ్రీసిటీలో దొడ్ల డెయిరీ ప్రారంభం

శ్రీసిటీ (వరదయ్యపాళెం): శ్రీసిటీలోని కొబెల్కో సర్కిల్ ఆవరణలో శనివారం దొడ్ల డెయిరీని సంస్థ నిర్వాహకులు ప్రారంభించారు. కార్యక్రమంలో డెయిరీ ఎండీ సునీల్‌రెడ్డి, సీఈవో బీ.వీ.కే.రెడ్డి, శ్రీసిటీ ప్రతినిధులు సతీష్ కామత్, రమేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



డెయిరీని ప్రారంభిస్తున్న నిర్వాహకులు

ఉపాధి కూలీలకు టార్పాలిX పట్టల పంపిణీ

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని ఉపాధి కూలీలకు ఉపాధిహామీ ఈసీ రమేష్‌రెడ్డి శనివారం టార్పాలిX పట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలు పనులు చేసే చోట నీడన కూర్చోవడానికి ఈ పట్టలను ప్రభుత్వం పంపిణీ చేస్తోందన్నారు. టెక్నికల్ అసిస్టెంట్లు వెంకటయ్య, నాగరాజు, క్షేత్రసహాయకులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి





కేవీబీపురం, బీఎX కండ్రిగలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, డ్వాక్రా మహిళలు

కేవీబీపురం: మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఎంపీడీవో సీతారామయ్య పిలుపునిచ్చారు. కేవీబీపురం మండలంలో శనివారం ఆయన సంకల్పసిద్ధి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు... మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే కుటుంబం అభివృద్ధి చెందుతుందన్నారు. అందుకుగాను ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం మహిళలచే సంకల్ప దీక్ష ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచX లు, ఈవోపీఆర్డీ, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో వెలుగు ఆధ్వర్యంలో ఈవోపీఆర్డీ విజయకుమారి డ్వాక్రా మహిళలతో సంకల్పసిద్ధి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందించే రుణాలతో మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నారు. అనంతరం మహిళల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఏపీఎం పళనీకుమార్, రమేష్ యాదవ్, వీరభద్రయ్య, పెద్ద సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్ష పత్రాల పంపిణీ

తొట్టంబేడు: మండలంలోని వ్యవసాయశాఖ కార్యాలయంలో శనివారం రైతులకు భూసార పరీక్ష పత్రాలను మండల టీడీపీ అధ్యక్షుడు మురళీ నాయుడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను రైతులు వినియోగించుకోవాలన్నారు. ఏవో మణి, ఏఈవో సత్యవేణి, ఎంపీఈవో జయమ్మ, శిరీష పాల్గొన్నారు.

నోటు పుస్తకాల వితరణ



నోటుపుస్తకాలు అందిస్తున్న దుర్గాప్రసాద్

తొట్టంబేడు: మండలంలోని కాసరం ఉన్నత పాఠశాల, గుండేలిగుంట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం పిళ్లారి ఫౌండేషX ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషX అధినేత దుర్గాప్రసాద్, హెచX ఎం కృష్ణయ్య, సర్పంచX యానాదయ్య, ఎంపీటీసీ సంపూర్ణమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయినులకు సన్మానం



సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

శ్రీకాళహస్తి: పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయినులను శనివారం ఘనంగా సన్మానించారు. స్థానిక కౌన్సిలర్ జయ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 14 మంది ఉపాధ్యాయినులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచX ఎం సుబ్రహ్మణ్యం రెడ్డి, 19వ వార్డు కౌన్సిలర్ విజయకుమార్, టీడీపీ నేత హరినాథ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ బాధ్యతగా తీసుకోవాలి

కేవీబీపురం: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటి సంరక్షణను బాధ్యతగా తీసుకోవాలని డీఆర్వో జీవరత్నం పిలుపునిచ్చారు. కేవీబీపురం మండలంలోని పెరిందేశం పంచాయతీ భవనం వద్ద ఉన్న ఖాళీ స్థలంలో శనివారం శ్రీకాళహస్తి అటవీశాఖ అధికారులు వనం మనం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక పాఠశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ మొక్కలు పెంచడం వలన వాతావరణంలో సమతుల్యత ఏర్పడుతుందన్నారు. అటవీశాఖాధికారులు రమణయ్య, సర్పంచX కృష్ణమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న జీవరత్నం

మేనల్లుడి చేతిలో వృద్ధురాలి హతం

శ్రీకాళహస్తి అర్బన్ : మేనల్లుడే అత్తను గొంతు నులిమి హత్యచేసిన ఘటన శనివారం రాత్రి శ్రీకాళహస్తి పట్టణంలోని స్వర్ణముఖి నది ఒడ్డున ఉన్న ప్రాజెక్టువీధిలో చోటుచేసుకుంది. శ్రీకాళహస్తి 1వ పట్టణ సీఐ చిన్నగోవిందు కథనం మేరకు... చంద్రగిరి ప్రాంతానికి చెందిన పాపమ్మ (65)కు ఓ కుమారుడు ఉన్నాడు. ఆమెకు కొడుకుతో విభేదాలు రావడంతో శ్రీకాళహస్తిలో ఉంటున్న తమ్ముడు అంకయ్యవద్దకు చేరింది. అంకయ్య కొడుగు చిన్నప్పరెడ్డి(35) పట్టణంలోని ఓ లాడ్జిలో పనిచేస్తున్నాడు. వీరు ముగ్గురూ ఒకే ఇంట్లో ఉంటున్నారు. ఈ నేపథ్యంలో శనివారం రాత్రి చిన్నప్పరెడ్డి పాపమ్మను గొంతు నులిమి హత్య చేశాడు. దీనిని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. అయితే దీనిని సహజ మరణంగా చిత్రీకరించేందుకు చేసిన ప్రయత్నం విఫలం కావడంతో చిన్నప్పరెడ్డి పోలీసుల ఎదుట లొంగిపోయాడు. అంకయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. కాగా, ఆస్తి కోసమే ఈ హత్య జరిగినట్టు స్థానికులు చెబుతున్నారు. హత్యకుగల కారణాలు పోలీసుల విచారణలో వెల్లడి కావాల్సి ఉంది.





పాపమ్మ మృతదేహం - నిందితుడు చిన్నప్పరెడ్డి

రసాయనిక ఎరువుల వాడకం తగ్గించండి

ఏర్పేడు: రైతులు రసాయనిక ఎరువులు వాడకాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువులను వాడాలని మండల వ్యవసాయ విస్తరణాధికారి నాయక్ సూచించారు. ఏర్పేడులో శనివారం ఆయన రైతులకు 75 శాతం సబ్సిడీతో జీలగలు, పిల్లిపెసర విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి, వేరుశనగ పంటలలో వచ్చే వ్యాధులను నివారించడానికి ఈ విత్తనాలను పొలాల్లో వేయాలన్నారు. ఈ విత్తనాల వాడకం వల్ల నత్రజని ఎరువులు పెద్దగా వాడాల్సిన అవసరం ఉండదన్నారు. ఈ విత్తనాలు కావాల్సిన రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డుతో తమ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ పరపతి సంఘం కార్యదర్శి వేములయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.



విత్తనాలు పంపిణీ చేస్తున్న నాయక్

జిప్సంను సద్వినియోగం చేసుకోండి

భూసార పరీక్ష చేసుకుని, భూసార శాతం తక్కువ ఉన్న పొలం రైతులు ప్రభుత్వం అందిస్తున్న జిప్సంను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి సుహర్‌లత ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 21వ తేదీ నుంచి ఏర్పేడు మండల వ్యవసాయ పరపతి సంఘ కార్యాలయంలో భూసార పరీక్షా పత్రం కలిగిన రైతులకు ఒక్కొక్కరికి 100 కేజీల జిప్సంను ఉచితంగా అందిస్తామన్నారు. రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డుతో కార్యాలయంలో సంప్రదించాలని ఆమె సూచించారు.



అత్త హత్యకేసులో అల్లుడి అరెస్ట్

మదనపల్లె అర్బన్: అత్తను హత్య చేసిన కేసులో అల్లుడిని అరెస్ట్ చేసి రిమాండుకు తరలించినట్లు డీఎస్పీ కె.నారాయణస్వామిరెడ్డి తెలిపారు. పట్టణంలోని రామకృష్ణవీధికి చెందిన గోపాల్‌రెడ్డి భార్య సరోజమ్మ(60)ను ఆమె అల్లుడు లోకేష్‌నాయుడు ఈనెల 10న హత్యచేసిన సంగతి విదితమే. ఈకేసులో శనివారం లోకేష్‌నాయుడిని అరెస్ట్ చేసి రిమాండుకు తరలించినట్లు డీఎస్పీ చెప్పారు. సమావేశంలో సీఐ నిరంజనX కుమార్, ఎస్ఐ నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

అవినీతి రహిత పాలనకు
ప్రజలు సహకరించాలి





మదనపల్లె, నిమ్మనపల్లెలో సంకల్పసిద్ధి ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

మదనపల్లె రూరల్/నిమ్మనపల్లె: అవినీతి రహిత పాలనకు ప్రజలు సహకరించాలని ఎంపీడీవో లక్ష్మీపతి పిలుపు నిచ్చారు. శనివారం సంకల్పసిద్ధి కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామపంచాయతీల్లో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ అవినీతి రహిత పాలన అందించేందుకు ప్రజలు సహకరించాలని, చెత్తలేని గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలు అర్హులకు అందేలా చర్యలు తీసుకుంటుంన్నామన్నారు. పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో వుంటూ సుపరిపాలన అందించాలన్నారు. కార్యక్రమాల్లో ఈవోఆర్డీ లీలామాధవి, సర్పంచX లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

నిమ్మనపల్లెలో...

మహాసంకల్పం ద్వారా ఆరు సూత్రాలు ప్రతి ఒక్కరూ పాటించాలని ఎంపీడీవో గంగయ్య, తహసీల్దార్ లోకేశ్వరిలు పేర్కొన్నారు. శనివారం రెడ్డివారిపల్లె, కొండయ్యగారిపల్లె, అగ్రహారం పంచాయతీల్లో మహాసంకల్పం గుర్తించి గ్రామసభలు నిర్వహించారు. ఈనెల 23న స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి మహాసంకల్ప సభ నిర్వహించనున్నట్లు ఎంపీపీ పారిజాత తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచX లు లక్ష్మీప్రసన్న, రేష్మాబీ, నారాయణమ్మ, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు కనుమరుగు

డీఎస్పీ నారాయణస్వామి రెడ్డి



వాహనదారులకు గులాబీపువ్వు ఇచ్చి అభినందిస్తున్న డీఎస్పీ, సిబ్బంది

మదనపల్లె అర్బన్: వాహనదారులు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు కనుమరుగవుతాయని డీఎస్పీ కె.నారాయణస్వామిరెడ్డి పేర్కొన్నారు. ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక మల్లికార్జున సర్కిల్‌లో రోడ్డుప్రమాదాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డీఎస్పీ మాట్లాడుతూ టూ, ఫోర్‌వీలర్ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు, సీటుబెల్టు ధరించి డ్రైవ్ చేయాలన్నారు. అదేవిధంగా సెల్‌ఫోనX డ్రైవింగ్, ఓవర్‌స్పీడు, ఓవర్‌లోడు తగ్గించే వాహనాలు నడపాలన్నారు. వీటిల్లో కూడా వాహనదారుడికి డ్రైవింగ్ లైసెనX్స, వాహనానికి ఆర్సీ ఉండాలన్నారు. ఇవేమీ లేకుండా వాహనాలు నడిపితే జరిమానాతో పాటు కేసులు నమోదు చేస్తామన్నారు. ముఖ్యంగా పాతికేళ్లలోపు యువకులు లైసెనX్స తీసుకోకుండా విచ్చలవిడిగా వాహనాలు డ్రైవ్ చేస్తూ రోడ్డుప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ఈ ప్రమాదాల్లో చాలామంది యువత ప్రాణాలు కోల్పోవడమే కాకుండా జీవితకాలం క్షతగాత్రులుగా మిగిలిపోతున్నారన్నారు. అనంతరం సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ హైస్పీడు వాహనాలతోనే తరచూ రోడ్డుప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు ఆ రకమైన వాహనాలు కొనిస్తూ..ప్రమాదాలకు కారకులవుతున్నారన్నారు. కొత్త చట్టం ప్రకారం లైసెనX్సలేని యువకులకు, డ్రైవింగ్ రాని వారికి టూ, ఫోర్‌వీలర్స్ చేతికిచ్చిన తరువాత రోడ్డుప్రమాదాలు జరిగితే 304పార్టు-2 సెక్షనX ప్రకారం వారిపై కూడా కేసునమోదు చేస్తామన్నారు. పోలీసులు హెల్మెట్లు, సీటు బెల్టు ధరించి వాహనాలు నడుపుతున్న వాహనదారులకు గులాబీపువ్వు ఇచ్చి అభినందించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్ఐ చంద్రయ్య, విజయభారతి ప్రైవేటు స్కూల్ ప్రిన్సిపల్ ఎనX .సేతు పాల్గొన్నారు.

కారు ఢీకొని వృద్ధురాలి మృతి



ప్రమాదంలో మృతి చెందిన వృద్ధురాలు చెన్నమ్మ

మదనపల్లె అర్బన్: రోడ్డుదాటుతున్న ఓ వృద్ధురాలిని ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో మృతిచెందింది. ఈసంఘటన శనివారం మదనపల్లె మండలంలో చోటు చేసుకుంది. పెద్దమండ్యం మండలం పాపేపల్లె పంచాయతీ యల్లంవారిపల్లెకు చెందిన కొత్తపల్లె పెదపాపిరెడ్డి భార్య కె.చెన్నమ్మ(82)ఐదేళ్లుగా మదనపల్లె మండలం ఓబుల్‌రెడ్డిగారిపల్లెలో కుమార్తె శకుంతలమ్మ ఇంట్లో ఉంటోంది. ఈక్రమంలో వృద్ధురాలు శనివారం పొలం వద్దకు బయలుదేరింది. కాగా మార్గమధ్యలో ఐదవమైలు వద్ద రోడ్డుదాటుతుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొంది. ఈప్రమాదంలో చెన్నమ్మ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకున్న వృద్ధురాలి కుటుంబీకులు సంఘటనా స్థలానికి చేరుకుని బోరున విలపించారు. సమాచారం అందుకున్న రూరల్ ఎస్ఐ సునీల్‌కుమార్ ఐదవమైలు వద్దకు చేరుకుని విచారణ చేపట్టారు. కాగా ఘటన జరిగిన వెంటనే కారు అక్కడి నుంచి వేగంగా వెళ్లిపోతుండగా కొందరు యువకులు ద్విచక్రవాహనాల్లో దాన్ని వెంబడించి పట్టుకున్నారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ప్రమాదానికి కారణమైన కారును పోలీసులు స్టేషనX కు తరలించారు.

భావాతీత ధ్యానంపై
అవగాహన పెంచుకోవాలి



ధ్యానంపై అవగాహన కల్పిస్తున్న విదేశీ సాధకులు

మదనపల్లె రూరల్: విద్యార్థులు భావాతీత ధ్యానంపై అవగాహన పెంచుకోవాలని అమెరికాకు చెందిన మహర్షి మహేష్‌యోగి వేదిక్ యూనివర్శిటీ నిపుణులు ఆర్లిక్, సిత్వా, గ్రెగ్, డేనX లు పేర్కొన్నారు. స్థానిక జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో శనివారం భావాతీత ధ్యానంపై విద్యార్థులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్వీ యూనివర్శిటీతో, మహేష్‌యోగి వేదిక్ యూనివర్శిటీ ఎంఓయూ ఒప్పందం కుదుర్చుకుందని ఇందులో భాగంగా యూనివర్శిటీ పరిధిలోని కళాశాలల్లో విద్యార్థులకు ధ్యానంపై తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ ధ్యానం వలన విద్యార్థుల్లో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, ఆత్మస్థైర్యం, ఆరోగ్యం పెరుగుతుందన్నారు. మనసు, శరీరం సంయుక్తంగా పనిచేస్తూ చదువులో అగ్రస్థానంలో నిలబెడుతుందన్నారు. విద్యార్థులు ఈ దిశగా అభ్యసనం చేసి భావాతీత ధ్యానం సాధన చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.



చైనా వస్తువులను బహిష్కరిద్దాం

మన దేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చైనా వస్తువులను బహిష్కరించాలని చైతన్యటెక్నో హైస్కూల్ రెండవబ్రాంచి విద్యార్థులు శనివారం ప్రదర్శన నిర్వహించారు.60 మీటర్ల జాతీయజెండాతో ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అమృత, ఏజీఎం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

-మదనపల్లె రూరల్

ఆర్యవైశ్య కార్పొరేషన్
ఏర్పాటు చేయాలి

మదనపల్లెటౌన్: ఆర్యవైశ్యులకు కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని ఆర్యవైశ్య ప్రపంచ మహాసభ అధ్యక్షుడు టంగుటూరి రామకృష్ణ డిమాండ్ చేశారు. ఆర్యవైశ్యులకు కార్పోరేషన్ ఏర్పాటు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చే క్రమంలో రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలో పర్యటించి వైశ్యులను చైతన్యపరచే కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన మదనపల్లెకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మదనపల్లె ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు పూనగంటి ఓంప్రకాష్ టంగుటూరి రామకృష్ణకు ఘనస్వాగతం పలికారు. అనంతరం స్థానిక కన్యకాపరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆర్యవైశ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు కార్పోరేషన్ ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌తో త్వరలో రాష్ట్రస్థాయిలో మహాసభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

జూనియర్ సివిల్‌జడ్జి జియావుద్దీనX



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి జియావుద్దీనX

మదనపల్లె అర్బన్: ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జూనియర్ సివిల్‌జడ్జి జియావుద్దీనX పేర్కొన్నారు. పట్టణంలోని నీరుగట్టువారిపల్లె రామిరెడ్డి లేఅవుట్‌లో శనివారం న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. సదస్సు 35వవార్డు కౌన్సిలర్ రామిశెట్టి ఆంజనేయులు ఆధ్వర్యంలో లీగల్‌సెల్ అథారిటీ నిర్వహించింది. సమావేశంలో న్యాయమూర్తి మాట్లాడుతూ మనిషి ప్రవర్తనలో వచ్చే మార్పులు కారణంగానే నేరాలు జరుగుతున్నట్లు చెప్పారు. వీటి నివారణకు ప్రతిఒక్కరూ చట్టాలపై అవగాహన కల్గివుండాలన్నారు. ముఖ్యంగా పట్టణ శివారుప్రాంతాలు, గ్రామాల్లోని ప్రజలకు చట్టాలపై అవగాహన లేక వివిధ నేరాలకు పాల్పడు తున్నారన్నారు. నేరాలకు పాల్పడిన వారు కుటుంబాలకు దూరంగా ఉంటూ దుర్భర జీవితం గడపాల్సి ఉంటుందన్నారు. మహిళలు తమ హక్కులు కోసం పోరాడాలన్నా చట్టాలపై అవగాహన కల్గివుండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి అడ్వైజరీ కమిటీ సభ్యులు బొమ్మిశెట్టి పురుషోత్తం, వార్డు అధ్యక్షుడు కృష్ణమనాయుడు, వెంకట్రమణారెడ్డి, బాబునాయుడు, రమేష్‌నాయుడు, సుధాకర్‌రెడ్డి, వివేకానంద మున్సిపల్ హైస్కూల్ హెచX ఎం శ్రీనివాసులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

కోడిపిల్లల పంపిణీ

పెద్దమండ్యం: స్థానిక స్త్రీశక్తి భవనం వద్ద వెలుగు సంఘ మహిళలకు శనివారం కోడిపిల్లల పంపిణీ జరిగింది. ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, ఎంపీడీవో యుగంధర్, ఏపీఎం సాంబశివలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఏపీఎం సాంబశివ మాట్లాడుతూ వెలుగు సంఘాలు ఆర్థికాభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం సబ్సిడీతో కోడిపిల్లలను పంపిణీ చేశారు. మండలానికి 108యూనిట్లు వచ్చినట్లు ఏపీఎం చెప్పారు. ఒక్కొక్క గ్రూపుకు 43కోడిపిల్లలు పంపిణీ చేసినట్లు చెప్పారు.

సినిమాగైడ్

మదనపల్లె

ఏఎస్ఆర్	:	ఆనందో బ్రహ్మ
ఎంఎస్ఆర్	:	జయ జానకి నాయక
సిద్ధార్థ	:	ప్రతిక్షణం
మినీసిద్ధార్థ	:	నేనే రాజు నేనే మంత్రి
శ్రీకృష్ణ	:	నిన్ను కోరి
సాయిచిత్ర	:	నేనే రాజు నేనే మంత్రి
రవి	:	జయ జానకి నాయక
సునిల్	:	ఫిదా

నవభారత నిర్మాణానికి నడుం బిగిద్దాం



కార్యక్రమంలో పాల్గొన్న సుధీర్ తదితరులు

బొజ్జల సుధీర్‌రెడ్డి

శ్రీకాళహస్తి: నవభారత నిర్మాణానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని టీడీపీ నాయకుడు బొజ్జల సుధీర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఆయన రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మెప్మా ఆధ్వర్యంలో పట్టణంలోని ముత్యాలమ్మ గుడి ప్రాంగణంలోని కల్యాణమండపంలో సంకల్ప సిద్ధి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ... 1942లో దేశస్వాతంత్ర్య సమరయోధులు క్విట్ ఇండియా నినాదంతో 1947 నాటికి స్వాతంత్ర్యం సాధించారన్నారు. అదే తరహాలో 2022 నాటికి నవభారత నిర్మాణ సిద్ధికి అందరూ కలిసి ప్రతిజ్ఞ చేయాలని చెప్పారు. మెప్మా సభ్యుల చేత స్వచ్ఛభారత్ సాధన, పేదరికం లేని భారత్, అవినీతి రహిత భారత్, ఉగ్రవాద రహిత భారత్, మతతత్వ రహిత భారత్, కులతత్వ రహిత భారత్ కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. దీనిని ప్రతి ఒక్కరూ అంకితభావంతో అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ వైస్‌చైర్మన్ పార్థసారథి, ధర్మకర్తల మండలి సభ్యులు రమేష్, కౌన్సిలర్లు పుష్ప, దుర్గాప్రసాద్, విజయలక్ష్మి, మెప్మా సిబ్బంది ప్రమీల, దివాకర్, తదితరులు పాల్గొన్నారు.

మునిదిలీష్ సాయికుమార్‌కు శ్రీకళామణి పురస్కారం

శ్రీకాళహస్తి అర్బన్: శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న మునిదిలీష్ సాయికుమార్ శ్రీకళామణి పురస్కారానికి ఎంపికయ్యాడు. గాత్ర సంగీతంలో విశేష ప్రతిభ కనబరచడంతో మునిదిలీష్ ఈ పురస్కారానికి ఎంపికైనట్లు హెచ్ఎం విజయలక్ష్మి తెలిపారు.ఈ మేరకు కృష్ణాజిల్లా కంకిపాడుకు చెందిన యువగోపాల కల్చరల్ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 26న విజయవాడలో అన్నమయ్య పదనృత్య యజ్ఞం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ వేదికపై మునిదిలీష్ సాయికుమార్‌కు పురస్కారం అందజేయనున్నట్లు నిర్వాహకురాలు అరుణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మునిదిలీష్ సాయికుమార్‌ను శనివారం పాఠశాల విద్యార్థులు, సిబ్బంది అభినందించారు.

కల్వర్టుకు మరమ్మతులు



కల్వర్టుకు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

శ్రీకాళహస్తి: పట్టణంలోని కూరగాయల మార్కెట్ సమీపంలో గల కల్వర్టుకు అధికారులు మరమ్మతు పనులు చేస్తున్నారు.ఆంధ్రజ్యోతిలో ఈ నెల 17వ తేదీన 'నడిరోడ్డుపై ఉన్న గుంట కనిపించదా!' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది.దీనిపై పురపాలక సంఘ అధికారులు స్పందించారు. కల్వర్టుకు శనివారం నుంచి మరమ్మతులను చేపట్టారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేస్తామని అధికారులు చెప్పారు.

రెవెన్యూ సిబ్బంది రైతులకు న్యాయసహాయం అందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి సంధ్యారాణి

శ్రీకాళహస్తి అర్బన్: గ్రామ రెవెన్యూ అధికారులు రైతులకు అవసరమైన న్యాయ సహాయం అందించాలని శ్రీకాళహస్తి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సంధ్యారాణి సూచించారు. శనివారం ఆమె పట్టణంలోని న్యాయస్థాన భవనంలో శ్రీకాళహస్తి, ఏర్పేడు, తొట్టంబేడు, కేవీబీపురం బుచ్చినాయుడుకండ్రిగ మండలాల వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హైకోర్టు, దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు రైతుల న్యాయపరమైన చిక్కులు తగ్గించేందుకు కృషి చేయాలని సూచించారు. వీఆర్వోలు రైతులకు చట్టాలపై అవగాహన కల్పించాలని, ఫిర్యాదుదారులు, కక్షిదారులకు అవసరమైన రికార్డులు అందజేసి, న్యాయస్థానంలో రైతులకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి అర్చన, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు దంతవైద్య శిబిరం

శ్రీకాళహస్తి: పట్టణంలోని రిపబ్లిక్ క్లబ్ ఆవరణలో ఆదివారం ఉచిత దంతవైద్య శిబిరం నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్షుడు కృష్ణకుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తిరుపతికి చెందిన పార్థ డెంటల్ వైద్యశాల ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు చారిటీ షో

శ్రీకాళహస్తి అర్బన్: వృద్ధులు, ప్రత్యేక ప్రతిభావంతుల సహాయార్థం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో ఆదివారం చారిటీ షో నిర్వహించనున్నట్లు వే ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు నవీన్ తెలిపారు. సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు జరిగే ఈ షోలో మిమిక్రీ, సంగీతం, కామెడీ కార్యక్రమాలు ఉంటాయన్నారు. పెద్దసంఖ్యలో ప్రజలు టికెట్లు కొని, కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

పట్టణ అభివృద్ధే టీడీపీ ధ్యేయం : సుధీర్‌రెడ్డి

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణాభివృద్ధే ధ్యేయమని టీడీపీ నాయకుడు బొజ్జల సుధీర్‌రెడ్డి చెప్పారు. శనివారం ఆయన పట్టణంలోని న్యాయస్థానం సముదాయం నుంచి నల్లగంగమ్మ ఆలయం వరకు రూ.2 కోట్లతో నిర్మించనున్న సిమెంటు రోడ్ల పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తిని అమృతపట్టణ జాబితాలోకి చేర్పించడానికి తన తండ్రి, ఎమ్మెల్యే గోపాలకృష్ణారెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. అమృత నిధులతో శ్రీకాళహస్తిని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో పురపాలక సంఘ వైస్‌చైర్మన్ పార్థసారథి, మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్య నాయుడు, టౌన్ బ్యాంకు వైస్‌చైర్మన్ పులి రామచంద్ర, కౌన్సిలర్లు సుప్రజ, దుర్గాప్రసాద్, ధర్మకర్తల మండలి సభ్యులు రమేష్, టీడీపీ నేతలు ఉష, అస్మత్, భాస్కర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి



తపాలా ఉద్యోగులకు మద్దతు తెలుపుతున్న బత్తెయ్యనాయుడు

శ్రీకాళహస్తి: తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని పీసీసీ కార్యదర్శి బత్తెయ్యనాయుడు డిమాండ్ చేశారు. కేంద్ర కమిటీ పిలుపు మేరకు గ్రామీణ తపాలా ఉద్యోగులు చేపట్టిన సమ్మె శనివారం నాటికి నాలుగవ రోజుకు చేరింది. ఈ సమ్మెకు కాంగ్రెస్ నేత బత్తెయ్య నాయుడు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తపాలా ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించకపోవడం బాధాకరమన్నారు. నాలుగు రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించలేదన్నారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జానీబాషా, శివ, వెంకటమునిి, నాగూరయ్య, వాసుదేవ, చిరంజీవులు, దర్శయ్య,శ్రీనివాస్‌కుమార్,సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. కాగా, తపాలా ఉద్యోగులకు వైసీపీ నాయకులు ఎ.శ్రీనివాసులు, మధుశేఖర్, సిరాజ్‌బాషా, జయశ్యామ్, కృష్ణయ్య, తదితరులు కూడా మద్దతు తెలిపారు.

ముక్కంటి సేవలో ప్రముఖులు





ముక్కంటి దర్శనానికి విచ్చేసిన జస్టిస్ భట్ - నిఖిల్ దేశాయ్

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరుడిని శనివారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్వీ భట్, గోవా టూరిజంశాఖ మేనేజింగ్ డైరెక్టర్ నిఖిల్ దేశాయ్ వేరువేరుగా దర్శించుకున్నారు. వారికి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ గురవయ్య నాయుడు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి న్యాయమూర్తులు అర్చన, సంధ్య, శ్రీకాంత్, ధర్మకర్తల మండలి సభ్యులు ప్రమీలమ్మ, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్‌ఫోన్ పేరుతో బురిడీ



పోస్టులో వచ్చిన వస్తువులను చూపుతున్న బాధితుడు

శ్రీకాళహస్తి అర్బన్: తక్కువ ధరకే బ్రాండెడ్ స్మార్ట్‌ఫోన్ పంపిస్తామని ఇత్తడి రేకులు అంటగట్టిన ఘటన శ్రీకాళహస్తి పట్టణంలో వెలుగులోకి వచ్చింది. బాధితుడి కథనం మేరకు... పట్టణంలోని వడ్డిపాళెంకు చెందిన మోహన్ కృష్ణ పూల దుకాణంలో పనిచేస్తున్నాడు. అతడి సెల్‌ఫోన్ నెంబరు 99663 40031కు 10 రోజుల క్రితం ఓ ఫోన్ కాల్ వచ్చింది. తాము సామ్‌సంగ్ కంపెనీ నుంచి మాట్లాడుతున్నామని, మీ నెంబర్‌కు కంపెనీ ఓ మంచి ఆఫర్ ఇస్తోందని తెలిపారు. సామ్‌సంగ్ జె7 ప్రైమ్ మోడల్ స్మార్ట్‌ఫోన్ ప్రస్తుతం మార్కెట్ ధర రూ.16,999 కాగా, మీ నెంబర్ ఎంపికైన సందర్భంగా దానిని మీకు కేవలం రూ.3,200కే అందిస్తామని నమ్మబలికారు. దీంతో మోహన్ కృష్ణ ఫోన్ ఆర్డర్ చేశాడు.నాలుగు రోజుల తరువాత అతడికి పోస్ట్‌లో ఓ పార్శిల్ వచ్చింది. ముందుగా నగదు చెల్లించాలని పోస్టల్ సిబ్బంది చెప్పడంతో పోస్టల్ ఖర్చులతో కలిపి రూ.3,340 చెల్లించి పార్శిల్ తీసుకున్నాడు. బాక్స్‌లో ఫోన్ కు బదులు లక్ష్మీదేవి ప్రతిమలు ఉన్న ఇత్తడి రేకులు ఉండడాన్ని చూసిన మోహన్ కృష్ణ మోసపోయినట్టు గ్రహించాడు. గతంలో తనకు ఫోన్ చేసినవారికి తిరిగి ఫోన్ చేయగా ఎలాంటి స్పందన లేదని తెలిపాడు. ఈ ఘటనపై ఎలాంటి కేసు నమోదు కాలేదు.

మట్టి గణపతినే పూజిద్దాం



ప్రచారంలో పాల్గొన్న బాలాజీ తదితరులు

శ్రీకాళహస్తి: పర్యావరణ పరిరక్షణకు వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతినే పూజించాలని శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపో మేనేజర్ బాలాజీ పిలుపునిచ్చారు. ఆమేరకు శనివారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు ఆవరణంలో పౌరసంక్షేమ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ రసాయనాలతో చేసిన విగ్రహాలను వాడటం వలన పర్యావరణం కలుషితమవుతుందని చెప్పారు. కార్యక్రమంలో పౌరసంక్షేమ సంస్థ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అలాగే, చవితి సందర్భంగా మట్టి గణపతినే పూజించాలని బీజేపీ నేత కోలా ఆనంద్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

రేపు చిత్తూరులో గిరిజనుల నిరసన

గిరిజనుల హక్కుల సాధనకై సోమవారం చిత్తూరులో అన్ని గిరిజన సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టనున్నట్లు ఏపీ యానాది సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోటయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఆదివాసీలు, గిరిజనుల బతుకుల్లో ఎలాంటి మార్పు రావడం లేదన్నారు. భావితరాల కోసం ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.చిత్తూరులో కొత్త కలెక్టరేట్ భవనం వద్ద జరిగే నిరసనలకు గిరిజనులు భారీగా తరలిరావాలని కోటయ్య కోరారు.

22న చలో అమరావతి

శ్రీకాళహస్తి అర్బన్: కార్మికుల కడుపు కొట్టి, ధనికులకు లబ్ధి చేకూర్చుతున్న జీవో నెం.279ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 22న చలో అమరావతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు సీఐటీయూ డివిజన్ కార్యదర్శి కుమార్ తెలిపారు. ఆమేరకు శ్రీకాళహస్తి పట్టణంలోని పలు కూడళ్లలో శనివారం జీవోకు వ్యతిరేకంగా కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ చలో అమరావతి కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రఘు, వెంకటేశు, కనకయ్య, పళని, చిన్న, బాషా, తదితరులు పాల్గొన్నారు.

23, 24 తేదీల్లో కార్పొరేషన్ ఇంటర్వ్యూలు

కేవీబీపురం : మండలంలోని నిరుద్యోగ యువతకు ఈ నెల 23, 24 తేదీలలో కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సీతారామయ్య శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి ఎస్‌బీఐ కోవనూరుశాఖ, ఎస్‌బీఐ రాజులకండ్రిగ శాఖ, శ్రీకాళహస్తి సప్తగిరి గ్రామీణ బ్యాంకు, కేవీబీపురం సప్తగిరి బ్యాంకు అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ ధ్రువపత్రాలతో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని ఎంపీడీవో సూచించారు.

క్రీడలతో మానసికోల్లాసం

శ్రీకాళహస్తి రూరల్: క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం విద్యార్థులకు సూచించారు. శనివారం ఆయన మండలంలోని బొక్కిసంపాళెం ప్రభుత్వ పాఠశాల, కొత్తపాళెం మిట్టహరిజనవాడ పాఠశాలలకు క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. అంగన్ వాడీ కేంద్రానికి సీలింగ్ ఫ్యాన్లు అందజేసి, దాత మహేశ్వర‌రెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో దాత మహేశ్వరరెడ్డి, హెచ్ ఎంలు సాయి ప్రసూన, పరిమళ, తదితరులు పాల్గొన్నారు.

సినిమాగైడ్

శ్రీకాళహస్తి

సాయిరాం	: లై
బలరాం	: గౌతమ్‌నందా
శ్రీనివాస	: పిదా
విజయలక్ష్మి	: నేనే రాజు నేనే మంత్రి
ఆర్.ఆర్	: దర్శిగేమ్
రామచంద్ర	: జయ జానకీ నాయక

పక్కా ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయండి

కేవీపల్లె: పక్కాఇళ్ల నిర్మాణాలను వేగవతం చేయాలని హౌసింగ్ ఏఈ సురేంద్రరెడ్డి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ మండలానికి ఎన్టీఆర్ గృహకల్ప పథకంలో మొదటి విడతలో 164 ఇళ్లు, రెండో దశలో 283 ఇళ్లు మంజూరయ్యాయని, వీటిని పూర్తి చేసేందుకు గ్రామాల్లో పర్యటించి లబ్ధిదారులు పనులు ప్రారంభించేలా చూస్తున్నామన్నారు. లబ్ధిదారులకు సిమెంట్ అందుబాటులో వుందని స్టీలు కొరత ఉన్నా మౌల్డింగ్ సమయానికి అందజేస్తామన్నారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పనులు వీలైనంత త్వరలో పూర్తి చేసేందుకు లబ్ధిదారులు సహకరించాలని ఆయన కోరారు.

జగన్ జైలుకెళ్లడం ఖాయం


సమావేశంలో మాట్లాడుతున్న నాని

పీలేరు: ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ జైలుకెళ్లడం ఖాయమని టీడీపీ జిల్లా అధ్యక్షుడు పులివర్తి నాని అన్నారు. శనివారం పీలేరులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నంద్యాల ఉపఎన్నిక సందర్భంగా ప్రతిపక్ష నేత ముఖ్యమంత్రి చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా ముందుకు పోతున్న ముఖ్యమంత్రి ప్రతిష్టే నంద్యాలలో టీడీపీ గెలుపునకు బాట వేస్తుందని అన్నారు. ఎమ్మెల్యే రోజా వ్యాఖ్యలు టీడీపీకి వరం లాంటివని, ఆమె ఎంత ఎక్కువగా టీడీపీని విమర్శిస్తే అది పార్టీకి అంత అనుకూలంగా మారుతుందన్నారు. జిల్లా అధికారులు రాజీకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా వైసీపీ ఎమ్మెల్యేలు చింతల రామచంద్రారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, నారాయణస్వామి విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. సమావేశంలో టీడీపీ ఇన్‌చార్జి ఇక్బాల్, సమన్వయకర్తలు కోటపల్లెబాబురెడ్డి, చింతగింజల శ్రీరాం, మండల అధ్యక్షుడు కేశవర్ధన్, ఉపాధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి, జాండ్ల సర్పంచు శ్రీనివాసులు, నాయకులు లద్దూజాఫర్, సుబ్రహ్మణ్యం, షౌకత్ అలీ, స్వోర్డ్ మల్లి, డీలరు ఆంజి, రమాదేవి, రమణ తదితరులు పాల్గొన్నారు.

విభేదాలు వీడి అభివృద్ధిపై దృష్టి సారించండి

టీడీపీ శ్రేణులకు జిల్లా అధ్యక్షుడు నాని పిలుపు


సమావేశంలో మాట్లాడుతున్న పులివర్తి నాని

కేవీపల్లె: విభేదాలు వీడి గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించాలని టీడీపీ నాయకులకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పులివర్తినాని సూచించారు. శనివారం కేవీపల్లె మండల టీడీపీ సమావేశం పీలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఇక్బాల్‌అహ్మద్ ఆధ్వర్యంలో జరిగింది. సమావేశానికి విచ్చేసిన పార్టీ జిల్లా అధ్యక్షుడు నాని మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి వచ్చేందుకు కార్యకర్తలు, నాయకులు ఇప్పటినుంచే శ్రమించాలన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేసేందుకు కృషిచేయాలని చెప్పారు. గ్రామస్థాయి నాయకులు ఆయాగ్రామాల్లో అభివృద్ధి పనులు చూడాలని ఇతర గ్రామాల్లో కల్పించుకోవద్దన్నారు. అర్హులకు ప్రభుత్వ పథకాలు చేరేలా చూడాలన్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఇక్బాల్ మాట్లాడుతూ నీరు- చెట్టు పనులతోపాటు గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి వుందని, త్వరలో అడవిపల్లె ప్రాజెక్టునుంచి సాగునీరు అందడంతో ఈప్రాంతం సస్యశ్యామలంగా మారుతుందన్నారు. నియోజకవర్గ సమన్వయకర్తలు చింతగింజల శ్రీరాం, కారపాకుల భాస్కర్‌నాయుడు, కోటపల్లె బాబురెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలు, నాయకులపై ఉందన్నారు. సమావేశంలో ఎంపీపీ కుసుమకుమారి, రఘురామిరెడ్డి, దద్దాల హరిప్రసాద్‌నాయుడు, నిజాముద్దీన్, మల్లికార్జునరెడ్డి, తిరుపతి నాయుడు, కేవీపీ కరీముల్లా, రాజశేఖర నాయుడు, ప్రత్యేక ఆహ్వానితుడు రమణ, వైస్ ఎంపీపీ రాజమ్మ, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, దళిత నాయకుడు ఆంజి తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌హెచ్‌జీలకు రూ.1.10కోట్లు పంపిణీ


రుణాలు పంపిణీ చేస్తున్న ఆర్ఎం మాణిక్యంశెట్టి

భాకరాపేట: చిన్నగొట్టిగల్లు మండలం వెలుగు ఆధ్వర్యంలోని స్వయం సహాయక సంఘ గ్రూపులకు శుక్రవారం సప్తగిరి గ్రామీణ బ్యాంకు ఆర్ఎం మాణిక్యం శెట్టి రూ.1.10కోట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసి ఆర్థికంగా స్థిరపడాలని, సకాలంలో చెల్లిస్తే రెట్టింపు రుణాలను ఇస్తామని అన్నారు. సమావేశంలో రీజనల్ అధికారి శరత్‌బాబు, సప్తగిరి గ్రామీణ బ్యాంకు మేనేజర్ రాజ్యలక్ష్మి, బ్యాంకు అధికారి రమేష్, ఏపీఎం రాధమ్మ, సీసీలు ధనుంజయ, మధుసూదనరెడ్డి, చెంగల్రాయులు తదితరులు పాల్గొన్నారు.

తేనేటీగల పెంపకం లాభదాయకం


సమావేశంలో మాట్లాడుతున్న కోటేశ్వరరావు

భాకరాపేట/కలికిరి: తేనేటీగల పెంపకం లాభదాయకమని తిరుపతి ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యుడు ఎస్ఆర్ కోటేశ్వరరావు అన్నారు. ప్రపంచ తేనేటీగల దినోత్సవం సందర్భంగా శనివారం చిన్నగొట్టిగల్లు మండలం చిట్టేచెర్లలో రాస్ కేవీకే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయానికి ప్రత్యామ్నాయంగా తేనేటీగల పెంపకాన్ని చేపడితే ఆర్థికంగా లాభం చేకూరుతుందని, ఈ దిశగా రైతులు ఆసక్తి చూపాలని కోరారు. శాస్త్రవేత్త శ్రీనివాసులు తేనేటీగల పెంపకం విధానం, మార్కెటింగ్ సౌకర్యం తదితర వాటిపై వివరించారు. సమావేశంలో మేనేజర్ మోహన్, శాస్త్రవేత్త సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.● కలికిరి కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన తేనేటీగల దినోత్సవంలో వ్యవసాయ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తేనేటీగలు తేనెను ఇవ్వడమే కాక పంటల దిగుబడిలో కూడా ప్రముఖ పాత్ర వహించే రైతు నేస్తాలని అన్నారు. తేనేటీగల పెంపకాన్ని స్వయం ఉపాధిగా చేపట్టవచ్చని, సాంకేతిక సహకారాలను కలికిరి కేవీకే శాస్త్రవేత్తలు అందిస్తారన్నారు. సమావేశంలో శాస్త్రవేత్త ప్రసన్నలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాలు గిరిజనుల అభివృద్ధికి కృషి చేయాలి

ఎర్రావారిపాళెం: జిల్లాలో గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాలని రాష్ట్ర గిరిజన నాయకుడు జీవీ రమణ అన్నారు. శనివారం ఎర్రావారిపాళెం పర్యటనలో భాగంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజనవాడల్లో శ్మశానవాటికల కోసం రెండు ఎకరాల భూమి కొనుగోలు చేసి ఇవ్వాలని, భూమిలేని గిరిజనులకు సాగు భూమి ఇవ్వాలని, గిరిజనులు నివసించే ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు వెంకటరమణ, వెంకటేష్, మనోహర్, రమణయ్య పాల్గొన్నారు.

నవభారత నిర్మాణంలో భాగస్వాములు కండి


కేవీపల్లెలో అధికారులు, పులిచెర్ల మండలం దేవలంపేటలో మహిళలు ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

పీలేరు/కల్లూరు/రొంపిచెర్ల/భాకరాపేట/కేవీపల్లె: నవభారత నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పీలేరు వెలుగు ఏపీఎం తిరుమల మధుసూదన్ అన్నారు. శనివారం పీలేరు వెలుగు కార్యాలయంలో సంకల్పసిద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో వసుంధర అధికారులతో సంకల్పసిద్ధి ప్రతిజ్ఞ చేయించారు. మండలంలోని అన్ని పంచాయతీ పరిధిల్లో సర్పంచుల ఆధ్వర్యంలో సంకల్పసిద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌ఆర్‌డీ దేవేంద్రబాబు, ఏపీవో ధనయ్య, కార్యదర్శి వరప్రసాద్, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు. ● పులిచెర్ల మండలంలోని 25పంచాయతీ కార్యాలయాల్లో సంకల్పసిద్ధి కార్యక్రమం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సౌభాగ్యం, తహసీల్దార్ రహంతుల్లా, ఈవోపీఆర్‌ఆర్‌డీ రాజేశ్వరి, ఏఎంసీ ఉపాధ్యక్షుడు ధనుంజయ నాయుడు, సర్పంచులు రాణి, జయసుధ, షబానా, చెంద్రాయులు, వెంకటాచలం, టీడీపీ నాయకులు రామనాథంనాయుడు, కృష్ణమూర్తినాయుడు, నాగరాజు నాయుడు, ఏపీఎం సుజాత, ఏపీవో గురునాథరెడ్డి, సీసీలు తేజ, మంజుల, లక్ష్మి, కార్యదర్శులు సుబాన్, జరీనాతాజ్, రెడ్డప్ప ఆచారి, నాగరాజు పాల్గొన్నారు. ● చిన్నగొట్టిగల్లు స్త్రీశక్తి భవనంలో సంకల్పసిద్ధి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌ఆర్‌డీ రమణయ్య, సర్పంచు శివకుమార్, కార్యదర్శులు వెంకటరత్నం, సతీష్, ఉమారాణి, భువనేశ్వరి, ఏపీఎం రాధమ్మ, సీసీలు ధనుంజయ, మధుసూదన్‌రెడ్డి, చెంగల్రాయులు పాల్గొన్నారు.● రొంపిచెర్ల మండలంలోని పంచాయతీల్లో సంకల్పసిద్ధి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలచే ప్రతిజ్ఞ చేయించారు. ఎంపీడీవో ఉమాలక్ష్మి, ఎంపీటీసీ మల్లెల చంద్రమ్మ, సర్పంచులు జయరామయ్య, సిరాజ్‌వున్నీసా, చల్లా సుప్రియారెడ్డి, ఈవోపీఆర్‌ఆర్‌డీ మాలతి, వీవో లీడర్లు పాల్గొన్నారు. ● కేవీపల్లె మండలంలోని పంచాయతీల్లో సంకల్పసిద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాము, సర్పంచు రమణారెడ్డి, కార్యదర్శి రెడ్డెప్ప, సంఘమిత్ర ఉమ తదితరులు పాల్గొన్నారు.

తల్లిరుణం తీర్చుకోలేనిది: కేంద్ర మాజీ మంత్రి సాయిప్రతాప్


మాట్లాడుతున్న సాయిప్రతాప్

కలకడ: తల్లిరుణం జన్మజన్మలకు తీర్చుకోలేనిదని కేంద్ర మాజీ మంత్రి సాయిప్రతాప్ అన్నారు. మండలంలోని గోపాలపురంలో ఉన్న సాయివృద్ధాశ్రమ ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు మించిన దైవం లేదని, వారిని వృద్ధాప్యంలో నిరాదరణకు గురిచేయకూడదన్నారు. తల్లిదండ్రులకు బిడ్డలు ఆసరాగా ఉండాలన్నారు. కార్యక్రమంలో వృద్ధాశ్రమ వ్యవస్థాపకుడు నాగయ్యస్వామి, టీడీపీ మండల అధ్యక్షుడు వెంకటరమణ నాయుడు, జిల్లా కార్యదర్శి సయ్యద్ సాబ్, మాజీ సర్పంచు గుర్రప్ప, వైద్యుడు పురుషోత్తంరెడ్డి, విశ్రాంత ఎంఎల్‌వో జయరామయ్య, చింతర్ల మల్లికార్జునస్వామి, శ్రీనివాసులుస్వామి, శివప్రసాద్‌స్వామి, సుధాకర్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.

23న వాహనాల వేలం

పీలేరు: పీలేరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన 15 ద్విచక్ర వాహనాలను ఈ నెల 23న పీలేరు ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో వేలం వేస్తున్నట్లు సీఐ మురళీకిషోర్ తెలిపారు. వివరాలకు 9440902529ను సంప్రదించాలన్నారు.

హత్యకు గురైన వ్యక్తి ఆచూకీ లభ్యం

కలకడ: మండలంలోని పోతువారిపల్లె సమీపంలో హంద్రీ-నీవీ కాలువ గట్టుపై ఈ నెల 2న హత్యకు గురైన వ్యక్తి ఆచూకీ లభ్యమైనట్లు వాల్మీకిపురం సీఐ శ్రీధర నాయుడు తెలిపారు. హత్యకు గురైన వ్యక్తి కడపజిల్లా పోరుమామిళ్ల పట్టణానికి చెందిన బైరి ప్రభాకర్(47) అని, ఈయన బ్రహ్మంగారిమఠం తెలుగుగంగ ప్రాజెక్టు ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్‌గా ఉన్నారని, మృతుడి భార్య జ్యోతి, ధరించిన దుస్తులు, ఫొటో ఆధారంగా గుర్తు పట్టిందని సీఐ తెలిపారు. ప్రభాకర్‌ను ఎవరు చంపారన్న విషయం దర్యాప్తులో తేలాల్సి ఉందని సీఐ అన్నారు.

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

పీలేరు: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పీలేరు ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని అయ్యప్పరెడ్డికాలనీలోని గిరిజన బాలికల పాఠశాలలోని 345మంది విద్యార్థినులకు విద్యాసామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అల్తాఫ్, కార్యదర్శి మూర్తి, సభ్యులు షఫీర్, ప్రకాష్, సుబ్రహ్మణ్యం, రమేష్, మునిరత్నం పాల్గొన్నారు.


విద్యాసామగ్రి పంపిణీ చేస్తున్న దృశ్యం

మంత్రి లోకేశ్‌ను కలిసిన టీడీపీ నాయకులు


మంత్రి లోకేశ్‌తో గౌస్‌మొహిద్దీన్

పీలేరు: రాష్ట్ర మంత్రి నారా లోకేశ్‌ను పీలేరు టీడీపీ సీనియర్ నాయకుడు, మైనారిటీ నేత గౌస్‌మొహిద్దీన్ శనివారం కలిశారు. ఈ సందర్భంగా ముస్లింల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని, మైనారిటీలకు పెద్ద సంఖ్యలో పక్కాగృహాలు మంజూరు చేయాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈయన వెంట టీడీపీ నాయకుడు అంజిబాబు ఉన్నారు.

సినిమా గైడ్

షుకూర్	లై
ఎస్వీ మహల్	నక్షత్రం
ఎస్వీ డీలక్స్	నేనే రాజు నేనే మంత్రి
అజంతా	జయ జానకి నాయక

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత: ఎంపీపీ



నగరి: పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని ఎంపీపీ మీర కోరారు. శనివారం నగరి మండలంలోని మాంగాడు-కాకవేడు రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో వీధులు, పాఠశాలలు, నివాస గృహాల వద్ద తప్పని సరిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.

సంకల్ప సిద్ధిపై గ్రామసభలు





నగరిలో సంకల్పసిద్ధి కార్యక్రమంలో చైర్‌పర్సX శాంతి తదితరులు - పిచ్చాటూరు, నింద్రలో జరిగిన సంకల్ప సిద్ధి కార్యక్రమాలు

నింద్ర: సంకల్ప సిద్ధి కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ గ్రామసభల్లో నవభారత నిర్మాణం కొరకు ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ బాబు మాట్లాడుతూ 1942లో దేశ స్వాతంత్ర్య సమరవీరులు తీసుకున్న ప్రతిజ్ఞ క్విట్ ఇండియా ఫలితంగా 1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని, 2022 నాటికి నవ భారత నిర్మాణ సిద్ధికి ప్రతిజ్ఞ చేయాలన్నారు. స్వచ్ఛభారతX , పేదరికం, అవినీతి , ఉగ్రవాద, మత, కులతత్వ రహిత భారతX కోసం అందరూ కలసి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సతీష్, సర్పంచX లు, కార్యదర్శులు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

నగరి: నగరి మున్సిపాలిటీ, మండలంలో శనివారం సంకల్ప సిద్ధి కార్యక్రమం జరిగింది. స్వచ్ఛభారతX , పేదరికం, అవినీతి , ఉగ్రవాద, మత, కులతత్వ రహిత భారతX కోసం అందరూ కలసి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సX శాంతి, తహసీల్దార్ వెంకటరమణ, సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

పిచ్చాటూరు: ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం మండలంలోని 21 గ్రామ పంచాయతీల్లో సంకల్ప సిద్ధి కార్యక్రమం జరిగింది. స్వచ్ఛభారతX , పేదరికం, అవినీతి, ఉగ్రవాదం, కులతత్వం, మతతత్వం అంశాలపై ప్రజలకు వివరించారు. పై కార్యక్రమం విజయవంతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ధృవపత్రాలు అందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఉషాసుందరి, సర్పంచX తిరుమల మహేశ్వరి, ఎంపీటీసీ ధరణి, కార్యదర్శి షణ్ముగం, సీనియర్ అసిస్టెంట్ శ్రీహరిరాజు పాల్గొన్నారు.

విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయండి



నగరి: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అన్ని విధాలా ఉపాధ్యాయులు ప్రోత్సాహం అందించాలని ఎంఈవో శ్రీదేవి కోరారు. శనివారం నగరి మున్సిపాలిటీ చింతలపట్టెడ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ చింతలపట్టెడలో ప్రాథమికోన్నత పాఠశాల ఉన్నత స్థాయికి అప్‌గ్రేడ్ కావడం అందరి కృషి ఫలితమేనన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జరిగిన పోటీల్లో విజేతలకు మున్సిపల్ వైస్‌ఛైర్మX నీలమేఘం బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమం లో కౌన్సిలర్లు కుప్పస్వామి, జీవా పాల్గొన్నారు.

భూ కబ్జా చేసిన వారిపై కేసు నమోదు చేయాల్సిందే

రైతుల ధర్నా



పోలీసులతో మాట్లాడుతున్న జయచంద్రరాజు

నాగలాపురం: రైతుల భూములను కబ్జా చేసిన వారిపై కేసు నమోదు చేయాల్సిందేనని విశ్రాంత సీఐ జయచంద్ర రాజు ఆధ్వర్యంలో రైతులు శనివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించారు. ఈ సందర్భంగా ద్వారకానగర్‌కు చెందిన శ్రీనివాసులు యాదవ్, నారాయణశెట్టికి చెందిన భూములకు వేరొకరి పట్టాదారు పుస్తకాలు ఇవ్వడంపై ఈనెల 18న నాగలాపురం పోలీస్‌స్టేషX వద్ద బైఠాయించిన విషయం విదితమే. ఇందులో భాగంగా భూమిని ఆక్రమించుకు వారిపై పోలీసులు కేసు నమోదు చేయకపోవడాన్ని నిరసిస్తూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించారు. సమాచారం అందుకుని సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్ఐ మునిస్వామి రైతులతో మాట్లాడారు. ప్రస్తుతం సీఐ నరసింహులు నంద్యాలలో ఉన్నారని ఆయన వచ్చిన అనంతరం వాస్తవాలను పరిశీలించి కేసు నమోదు చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు వెనుదిరిగారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

శ్రీరంగరాజపురం: ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని కార్వేటినగరం ఫారెస్టు అధికారి చంద్రశేఖర్ అన్నారు. శనివారం ఎస్ఆర్ పురం జిల్లా పరిషతX ఉన్నత పాఠశాల ఆవరణలో వనం-మనం కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల చుట్టూ మొక్కలు నాటారు. ఇక వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత విద్యార్థులేదని చెప్పారు. మొక్కలు నాటడం వల్ల కలిగే ఉపయోగాలను గ్రామాల్లో తెలియజేయాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచX శ్యాంమోహాX తదితరులు పాల్గొన్నారు.

పెసర పంట పరిశీలన



వయ్యారిభామ నిర్మూలనను వివరిస్తున్న శాస్త్రవేత్తలు

సత్యవేడు: సత్యవేడు మండలపరిధిలోని రాజగోపాలపురంలో పెసరపంట ప్రదర్శన క్షేత్రాన్ని రాస్ కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త ఎస్ శ్రీనివాసులు బృందం శనివారం సందర్శించింది. పంట బెట్టకు గురవుతన్నట్లు గుర్తించి మల్టికే లేదా మూడు19 ఎరువును లీటరు నీటికి 2-4గ్రాములు కలిపి పిచికారీ చేయాలన్నారు. పంటలో చిత్తపురుగు బెడద నివారణకోసం 2.5 క్లోరోఫైరిఫాస్ లేదా ఎసిఫేట్ 1 గ్రాము, లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మిల్లీలను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. అనంతరం పార్థీనియం(వయ్యారిభామ) మొక్కలను నిర్మూలించారు. ఒక మొక్క పొలంలో ఉంటే పంటలో 40 శాతం, పశుగ్రాసంలో 90శాతం దిగుబడి తగ్గుతుందని చెప్పారు. అంతేకాకుండా ఈ మొక్క కొన్ని రకాల వైరస్‌లకు ఆశ్రయమిస్తుందన్నారు. ఈ మొక్క పూత దశకు రాకముందే పీకివేయడం, రసాయన మందులు పిచికారీ చేయాలన్నారు. శాస్త్రవేత్త శ్రావణ్‌కుమార్, రాజగోపాలపురం రైతులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీరోడ్డుకు శాశ్వత మరమ్మతులు



రోడ్డుపై కంకర తోలిన దృశ్యం

సత్యవేడు: సత్యవేడు పట్టణంలోని గాంధీ రోడ్డును రోడ్లు భవనాల శాఖ అధికారులు శాశ్వత ప్రాతిపదికన మరమ్మతు పనులు చేపట్టారు. రోడ్ల దుస్థితిపై 'ఎన్నాళ్లీ తాత్కాలిక పనులు' అనే శీర్షికన ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించారు. ఛిద్రమైన గాంధీరోడ్డులో శాశ్వతప్రాతిపదికన అతుకులను పూడ్చి దానిపై తారు వేసేందుకు చర్యలు తీసుకున్నారు. శనివారం పట్టణంలోని గాంధీరోడ్డులో రోడ్డు నిర్మాణానికి కంకరతోలి గుంతలు పూడ్చారు. దానిని చదును చేసి తారు వేస్తామని ఆర్‌ఆండ్‌బీ ఏఈ గిరిషకుమార్ తెలిపారు. దీనిపై స్థానిక దుకాణదారులు, పాదచారులు అధికారుల త్వరితగతిన స్పందించి అవస్థలు తీర్చినందుకు వారి అభినందనలు తెలిపారు.

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం



మొక్క నాటుతున్న ఫొటోగ్రాఫర్లు

నగరి: ప్రపంచ ఫొటోగ్రఫి దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నగరి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. వైద్య విధాన పరిషతX ఆస్పత్రినుంచి జాతీయ రహదారికి ఇరువైపులా నగరి పట్టణం వరకు మొక్కలు నాటారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ వద్ద అన్నదానం చేశారు. కార్యక్రమంలో నగరి ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషX అధ్యక్షుడు అన్నాదొరై, కార్యదర్శి రవీంద్ర బాబు, రాజేంద్ర, సెల్వరాజX , శ్రీహరి, శంకర్, శివ, ఏసువేలు, మహేష్, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోగా బాలగణేష్

విజయపురం: విజయపురం ఎంపీడీవోగా బాలగణేష్ శనివారం పదవీ బాధ్యతలు సీక్వరించారు. ఆయన చిత్తూరు ఇంజనీరింగ్ విభాగంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై ఎంపీడీవోగా విజయపురం వచ్చినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాన్ని అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

అక్రమ వాహనాల సీజ్



సత్యవేడు: ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నడుపుతున్న రెండు లారీలు సహా క్వారీ నుంచి అధిక లోడ్‌తో వెళుతున్న మూడు టిప్పర్లను పుత్తూరు ఎంవీఐ దామోదరనాయుడు శనివారం సీజ్ చేశారు. సీజ్ చేసిన వాహనాలను సత్యవేడు ఆర్టీసీ డిపోకు తరలించారు. ప్రతి వాహనదారుడు లైసెXస్‌లు తప్పని సరిగా ఉంచుకోవాలన్నారు. లేకపోతే వాహనాలను సీజ్ చేసి, జరిమానా విధిస్తామన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



ఆటోల వెనుక వెల్డింగ్ చేయిస్తున్న పోలీసులు

విజయపురం: ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే విజయపురానికి ప్రమాద రహిత మండలంగా గుర్తింపు వస్తుందని ఎస్ఐ ప్రసాద్‌రావు తెలిపారు. శనివారం మండలం కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రోడ్డుభద్రతపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతపై సక్రమైన అవగాహన లేక పోవడం వలనే ప్రమాదాలు సంభవిస్తున్నాయని చెప్పారు. సెల్‌ఫోX లో మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ఎక్కువగా ప్రమాదాలు సంభవిస్తున్నాయని చెప్పారు. అనంతరం పన్నూరు సబ్‌స్టేషన్‌లో ఆటోల వెనుక డోర్లకు వెల్డింగ్ చేయించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు చంద్రమణి, పోలీసు సిబ్బంది, ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి ఊంజల్‌సేవ

వడమాలపేట: అప్పలాయగుంటలోని ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం శ్రీవారి ఊంజల్‌సేవ, గ్రామోత్సవాలను వైభవంగా నిర్వహించారు. శనివారం సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపి శుద్ధి, అర్చన అనంతరం సర్వదర్శనం కల్పించారు. సాయంత్రం పద్మావతీ ఆండాళ్ సమేత ప్రసన్న వేంకటేశ్వరస్వామిని విశేషంగా అలంకరించి ఊయలలో అధిష్టింపజేసి వేదమంత్రాలు, భక్తుల గోవిందనామస్మరణల నడుమ ఊంజల్‌సేవ నిర్వహించారు. అనంతరం మంగళవాయిద్యాలు, మేళతాళాలతో పద్మావతీ ఆండాళ్ సమేత ప్రసన్న వేంకటేశ్వరస్వామి మాడవీధుల్లో విహరించారు. భక్తులు నారికేళ కర్పూర నిరాజనాలు సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సూర్య కుమారాచార్యులు, ఆలయాధికారులు శ్రీనివాసరాజు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీకి హిమబిందు ఎంపిక

పిచ్చాటూరు: పిచ్చాటూరు మండలంలోని వెంగళత్తూరులో ఉన్న శ్రీసాయిరాం విద్యాలయం విద్యార్థిని హిమబిందును నూజీవీడు ట్రిపుల్‌ఐటీకి ఎంపికైంది. దీంతో ఆ పాఠశాల డైరెక్టర్లు గంగయ్య, గిరిబాబు ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా హిమబిందు మాట్లాడుతూ 10 జీపీఏ పాయింట్లు సాధించినా మొదటి విడతలో ఎంపిక కాలేదని చెప్పారు. రెండో విడత ఎంపిక కావడం అదృష్టంగా భావిస్తున్నాని చెప్పారు.

23, 24 తేదీల్లో కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

పుంగనూరు రూరల్: ఈనెల 23, 24 తేదీల్లో కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు పుంగనూరు ఎంపీడీవో లక్ష్మీపతినాయుడు తెలిపారు. 23న యూనియన్‌బ్యాంక్, ఎస్‌బీఐ, 24న సప్తగిరి గ్రామీణబ్యాంక్, ఆంధ్రా బ్యాంక్, ఇండియన్‌బ్యాంక్ అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులతో మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10గంటల నుంచి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దరఖాస్తుదారులు ఒరిజనల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని ఆయన కోరారు.

రేపు పుంగనూరులో రైతు సదస్సు

పుంగనూరు రూరల్: స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో నాగార్జున ఫర్టిలైజర్స్ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు జరుగుతుందని ఏఎంసీ కార్యదర్శి హనుమంతరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు పుంగనూరు, చౌడేపల్లె, రామసముద్రం మండలాల్లోని టామోటా రైతులు, వ్యాపారస్తులు హాజరు కావాలని కోరారు. టామోటా కమీషన్ మండీల యజమానులు తప్పక హాజరుకావాలన్నారు.

వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

రామసముద్రం: వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ సోమశేఖర్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 25న వినాయక చవితి పండుగ సందర్భంగా గ్రామాల్లో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునేందుకు పలమనేరు డీఎస్పీ శంకర్ వద్ద ఈ నెల 21వ తేదీ సాయంత్ర లోపు అనుమతి పొందాలన్నారు. అనుమతి తేకుండా విగ్రహాలు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు



అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న బ్యాంకు మేనేజర్లు

రామసముద్రం: కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న 1294మంది అభ్యర్థులకు రామసముద్రం ఎంపీడీవో కార్యాలయంలో శనివారం అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలంలోని చెంబకూరు, రామసముద్రం గ్రామీణ బ్యాంకు మేనేజర్లు రామలింగారెడ్డి, గురుమూర్తి, స్క్రీనింగ్ కమిటీ సభ్యులు, ఎంపీడీవో వెంకటసిద్ధయ్య ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలానికి 113 యూనిట్లు మంజూరుకాగా ఎస్సీలకు 53, బీసీలకు 32, కాపులకు 21, మైనార్టీలకు 7 యూనిట్లను కేటాయించడం జరిగిందన్నారు.

ఎమ్మార్ వ్యాక్సిన్ గడువుకంటే ముందే పూర్తి చేస్తాం

చౌడేపల్లె: నిర్ణీత గడువుకంటే ముందే ఎమ్మార్ వ్యాక్సిన్ పిల్లలకు వేసి లక్ష్యాన్ని పూర్తి చేస్తామని వైద్యాధికారి నిరంజన్‌కుమార్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 8లోపు ఎమ్మార్ వ్యాక్సిన్ పిల్లలకు వేయాలని ప్రభుత్వం నిర్ణయించిదన్నారు. అయితే తమ వైద్య సిబ్బంది మండలంలో 8828 మంది పిల్లలకు వ్యాక్సిన్ వేయవలసి ఉండగా ఇప్పటికి 6370 మంది పిల్లలకు వేసి 72 శాతం పూర్తి చేశామన్నారు. మిగిలిన పిల్లలకు గడువుకు మందే ఉపాధ్యాయులు, విద్యార్థులు, పిల్లల తల్లిదండ్రుల సహకారంతో పూర్తి చేస్తామన్నారు.

సినిమా గైడ్

వెంకటేశ్వర	ఆనందో బ్రహ్మ
తాజ్‌మహల్	జయ జానకి నాయక
గోకుల్	నేనే రాజు నేనే మంత్రి
ఎంఎస్‌ఆర్	లై

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత





పుంగనూరులో మున్సిపల్ కమిషనర్ వర్మ, సోమల మండలం ఆవులపల్లె పాఠశాలలో సర్పంచ్ రెడ్డెమ్మ, రొంపిచెర్లలో అటవీశాఖాధికారులు మొక్కలు నాటుతున్న దృశ్యం

పుంగనూరు/సోమల/రొంపిచెర్ల: పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మున్సిపల్ కమిషనర్ కెఎల్.వర్మ అన్నారు. శనివారం పుంగనూరు పట్టణంలోని ఎన్ఎస్‌పేటలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు పెంచకపోతే రాబోవు కాలంలో మానవజాతికే మనుగడ లేకుండా పోతుందన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఆవుల అమరేంద్ర మాట్లాడుతూ మొక్కలు పెంచడానికి యువత ముందుకు రావాల్సిన అవసర ముందన్నారు. అనంతరం చింతలవీధిలోని నడుంపాళ్యం హరిజనవాడలో డ్రైనేజీ మరమ్మత్తులు పనులు చేయ డానికి ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల నుంచి రూ.7.95 లక్షలతో పనులు ప్రారంభించారు. ఎన్ఎస్‌పేటలో ఏర్పాటు చేసిన ఎల్ఈడీ వీధిలైట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ త్వరలోనే పట్టణంలో పూర్తి స్థాయిలో ఎల్ఈడీ వీధిలైట్లు ఏర్పాటు చేస్తామన్నారు. పట్టణ పరిధిలోని ఏర్పాటు చేసిన వీధిలైట్లను మున్సిపల్ కార్యాలయం నుంచి వెలిగించడానికి కంట్రోల్‌రూం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఈ విజయకుమార్, కౌన్సిలర్ రేష్మా, టీడీపీనాయకుడు ఖలీల్, మున్సిపల్ ఏఈ కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు. ● మొక్కల పెంపకంతోనే కాలుష్య నివారణ సాధ్యమని సర్పంచ్ రెడ్డెమ్మ అన్నారు. శనివారం సోమల మండలం ఆవులపల్లె పాఠశాల ఆవరణలో అటవీశాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అటవీ శాఖాధికారులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటేందుకు చొరవచూపాలన్నారు. స్వచ్ఛమైన గాలి, వాతావరణం అందించేందుకు ప్రజలు భాగస్వామ్యం కావాలన్నారు. కార్యక్రమంలో అటవీశాఖాధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో అటవీశాఖాధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ● ప్రతి ఇంటా మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారించాలని అటవీశాఖాధికారి మురళి అన్నారు. శనివారం రొంపిచెర్ల సంక్షేమ వసతిగృహం వద్ద వార్డెన్ జయశంకర్ ఆధ్వర్యంలో వనం-మనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. అటవీశాఖాధికారి మురళి మాట్లాడుతూ చెట్లు మానవాళికి ప్రాణదాయకమని, వాటిని సంరక్షించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో అటవీశాఖాధి కారులు షబియాసుల్తానా, విజయ్‌భాస్కర్, రమణ పాల్గొన్నారు.

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో సంకల్పసిద్ధి




చెంబకూరులో ప్రతిజ్ఞ చేస్తున్న మహిళా సంఘాలు, వనమలదిన్నెలో మాట్లాడుతున్న ఎంపీడీవో లక్ష్మీపతినాయుడు

పుంగనూరు రూరల్/రామసముద్రం/సోమల/చౌడేపల్లె: క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో సంకల్ప సిద్ధి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పుంగనూరు మున్సిపల్ కమిషనర్ కెఎల్.వర్మ పిలుపునిచ్చారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సంకల్పసిద్ధి సభలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ఆరు అంశాలను వివరిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సీఐ చంద్రశేఖర్, టీపీవో కృష్ణారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురేంద్రబాబు, పీవో మధుసూధన్‌రెడ్డి, సీవోలు అనిత, హరినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పుంగనూరు మండలం వనమలదిన్నె గ్రామసభలో ఎంపీపీ నరసింహులు మాట్లాడుతూ స్వచ్ఛభారత్, పేదరిక రహితం, అవినీతి, ఉగ్రవాదం, మతతత్వం, కులతత్వం, నవభారత భారత్ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకటరెడ్డియాదవ్, సర్పంచ్ శంకరప్ప, ఎంపీడీవో లక్ష్మీపతినాయుడు, ఏపీవో శ్రీనివాసులు, కార్యదర్శి హరిత, మహిళ సంఘ సభ్యులు, ఉపాధ్యాయులు తెలిపారు. ● రామసముద్రం మండలం చెంబకూరు గట్టువెంకటరమణస్వామి ఆలయ ఆవరణలో మహిళా సంఘ సభ్యులు చెత్త, పేదరికం, ఉగ్రవాదం, కుల, మతతత్వాలను నిర్మూలిస్తామని ప్రతిజ్ఞ చేశారు. సంఘ నాయకురాలు లక్ష్మీదేవమ్మ పాల్గొన్నారు. ● సోమల మండలంలోని 14 పంచాయతీల్లో వెలుగు సభ్యులచే అధికారులు సంకల్ప సిద్ధి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. తహసీల్దారు వెంకటస్వామి, ఎంపీడీవో శ్రీనివాసులు, ఏపీఎం రమేశ్, సీసీలు పాల్గొన్నారు.

ఘనంగా శ్రావణ శనివార పూజలు



ప్రత్యేకాలంకరణలో కల్యాణ వెంకటరమణస్వామి

పుంగనూరు రూరల్/రామసముద్రం: శ్రావణమాస ఆఖరి శనివారం సందర్భంగా పుంగనూరు కల్యాణ వెంకటరమణస్వామి ఆలయం భక్తులతో కిక్కిరిసింది. మహిళలు ఉపవాస దీక్షలతో స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అర్చకులు ఉదయాన్నే స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు, అర్చనలు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. పట్టణ వాసులే కాకుండా సమీప గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ కేశవమూర్తి, ఈవో ఏకాంబరం ఆలయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా క్యూలైన్లు ఏర్పాటు చేశారు. అలాగే పుంగమ్మ చెరువు మొరవరాళ్ల, దండుపాళ్యం రోడ్డులోని శనేశ్వర స్వామి ఆలయం, మారెమ్మ, భోగనంజుండేశ్వరస్వామి, కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయాల్లోనూ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ● రామసముద్రం మండలం అడ్డకొండ మోరలోని గవితిమ్మరాయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కులశేఖర్ బట్టర్ స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి ఉదయం నుంచి భక్తులకు దర్శనం కల్పించారు. స్వామివారి దర్శనానికి వేలాది మంది భక్తులు తరలిరావడంతో నిర్వాహకులు ప్రత్యేక క్యూలు ఏర్పాటు చేశారు. భక్తులకు పారిశ్రామికవేత్త, మల్లెల పౌండేషన్ వ్యవస్థాపకులు పవన్‌కుమార్‌రెడ్డి అన్నదానం నిర్వహించారు.



అన్నదానం చేస్తున్న మల్లెల పవన్‌కుమార్‌రెడ్డి



ఘనంగా ఫోటోగ్రాఫర్స్‌డే

పుత్తూరు: అంతర్జాతీయ ఫోటోగ్రాఫర్ దినోత్సవాన్ని పుత్తూరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుత్తూరు ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. అనంతరం శివాలయం వద్ద అన్నదానం చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఆనంద్, కార్యదర్శి మురళి, గౌరవాధ్యక్షుడు గోపాల్, ఉపాధ్యక్షుడు రమణ, పరంధామయ్య, సురేష్, సాగర్, రాము పాల్గొన్నారు.

డిజిటల్ విధానంలో నగదు చెల్లింపులు సులభం

ముగిసిన 'భారతదేశంలో డిజిటల్ చెల్లింపులు - సమస్యలు, సవాళ్లు' జాతీయ సదస్సు



జాతీయ సదస్సులో మాట్లాడుతున్న ఎస్‌బీఐ ఆర్ఎం మధుమోహన్ పాత్రో

పుత్తూరు: డిజిటల్ విధానంతో ఆర్థిక లావాదేవీలు సులభంగా నిర్వహించవచ్చని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్ఎం మధు మోహన్ పాత్రో అన్నారు. పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామర్స్ విభాగం, ఐసీఎస్ఎస్ఆర్ సంయుక్త ఆధ్వర్యంలో 'ఇష్యూస్ అండ్ చాలెంజెస్ ఆఫ్ డిజిటల్ పేమెంట్ సిస్టం ఇన్ ఇండియా' అనే అంశంపై జరుగుతున్న జాతీయ స్థాయి సదస్సు ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగదుకన్నా డిజిటల్ లావాదేవీలు వినియోగదారుడికి సులభతరమన్నారు. దీని వలన సమయం ఆదా కావడమేగాక మోసాలు జరగవని తెలిపారు. నగరి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రనాయుడు మాట్లాడుతూ ఇంట్లో ధనాన్ని దాచుకోవాలనే వైఖరిని విడనాడి బ్యాంకుల్లోనే జమ చేసి డిజిటల్ రూపంలో చెల్లింపులు చేయాలని కోరారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ లోకనాథరెడ్డి మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానానికి బానిసకాకుండా సాంకేతికపై అజమాయిషీ ద్వారా సమష్టిగా దేశాభివృద్ధికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. డిజిటల్ చెల్లింపులపై అవగాహన లేకుండా సర్వంగా, సౌకర్యంగా జీవితాన్ని గడపలేమన్నారు. వివిధ కళాశాలల నుంచి అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు పత్రసమర్పణ చేశారు. అనంతరం పేపర్ ప్రజంటేషన్ లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్వీయూ ప్రొఫెసర్ గుర్నోత్ , పుత్తూరు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమార్, వైస్‌ప్రిన్సిపాల్ శ్రీరాములు, సదస్సు కన్వీనర్ రెడ్యానాయక్, అధ్యాపకులు వేణుగోపాల్, భాస్కర్, అరుణ్‌కుమార్, బాల సుబ్రహ్మణ్యంరెడ్డి, సుబ్బారెడ్డి, విష్ణుప్రకాష్, భాస్కర్‌రాజు, అరుణకుమారి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

ఆరు సూత్రాల అమలుకే 'సంకల్ప సిద్ధి'

నారాయణవనం: ఆరు సూత్రాల అమలుకే సంకల్ప సిద్ధి కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశం పెట్టిందని ఎంపీడీవో గంగాభవాని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని 18 గ్రామ పంచాయతీల్లో సంకల్ప సిద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛభారత్ , పేదరికం, అవినీతి, ఉగ్రవాదం, కుల, మతతత్వాలకు సంబంధించిన కరపత్రాలను పంచిపెట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ లు, కార్యదర్శులు, స్వయం సహాయక సంఘ మహిళలు పాల్గొన్నారు.

ఆర్టీపీడీలో ఎస్పీపీసెట్ విద్యార్థుల ప్రతిభ

పుత్తూరు: విద్యార్థుల్లో నైపుణ్యం, ప్రోగ్రామింగ్ స్కిల్స్‌ను అభివృద్ధి చేయడానికి రియల్‌టైం ప్రాజెక్టు డెవలప్‌మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు శ్రీ వెంకటేశ పెరుమాళ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ చెప్పారు. కళాశాల ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విద్యార్థులకు, ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంబెడెడ్ సిస్టం ఫర్ బేసిక్ మైక్రో కంట్రోలర్స్ 8051, ఆర్డినో వర్క్‌షాపు తమ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారని తెలిపారు. ఉద్యోగ అవకాశాల్లో తమ ప్రాక్టికల్ నాలెడ్జ్‌ని నిరూపించుకోవడానికి దోహదపడే విధంగా వారిని తయారు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఈసీఈ హెడ్ నాగరాజారావు, వర్క్‌షాపు కన్వీనర్ సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బెల్టుషాపుల నిర్మూలన ర్యాలీ

నారాయణవనం: నాటుసారా, బెల్టుషాపు నిర్మూలనపై నారాయణవనం, కల్యాణ పురం పంచాయతీల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పుత్తూరు ఎక్సైజ్‌శాఖ ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ మహిళల సహకారంతోనే బెల్టుషాపులను నిర్మూలించగలమన్నారు. ఆయా కార్యక్రమాల్లో కల్యాణపురం సర్పంచ్ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరు రూరల్: గ్రామీణ ప్రాంతాల్లో బెల్టుషాపుల నివారణకు మహిళలు తమ వంతు కృషి చేయాలని ఎక్సైజ్ సీఐ సహదేవ్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని వేపగుంటలో ఎక్సైజ్‌శాఖ, డ్వాక్రా సభ్యుల ఆధ్వర్యంలో బెల్టుషాపులకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. ఎక్సైజ్ ఎస్ఐ రాజశేఖర్, సర్పంచ్ బాలాజీ, వెలుగు సీసీ ప్రసాద్, ఏపీఎం మునెయ్య పాల్గొన్నారు.

వడమాలపేట: బెల్టు దుకాణాల నిర్వహణపై వివరాలు అందజేస్తే గోప్యంగా ఉంచుతామని పుత్తూరు ఎక్సైజ్ సీఐ సహదేవ్ చెప్పారు. వడమాలపేట మండలం పూడి గ్రామంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన బెల్టు దుకాణం నిర్వహిస్తే పడే శిక్షలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ రాజశేఖర్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరిస్తాం



బోరు పనుల పరిశీలనలో యుగంధర్

పుత్తూరు: పుత్తూరు మున్సిపాలిటీలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని చైర్మన్ యుగంధర్ తెలిపారు. శనివారం మున్సిపాలిటీలోని 1వ వార్డు కట్టకింద రామకృష్ణాపురం, 2వ వార్డు తిమ్మాపురం, రాచపాళెం దళితవాడలోని తాగునీటి బోర్లను మరమ్మతులు చేయించారు. అలాగే పూడికతీయించడంతో పాటూ లోతు పెంచే చర్యలు చేపట్టారు. అనంతరం పుత్తూరు పట్టణంలో ప్రయాణికుల సౌకర్యార్థం దాతల సాయంతో బస్ షెల్టర్లు నిర్మించనున్నట్టు యుగంధర్ తెలిపారు. శనివారం పుత్తూరు మున్సిపాలిటీ 16వ వార్డు కల్యాణపురం వద్ద రూ.లక్షతో నిర్మించనున్న స్థలాన్ని పరిశీలించారు. అలాగే చిన్నరాజుకుప్పం, ఆరేటమ్మ కాలనీ, హిమజ విద్యాసంస్థలు, మారమ్మగుడి, విష్ణుమహల్ జంక్షన్ , కార్వేటినగరం రోడ్డు కూడలి, పున్నమి హోటల్, పిళ్లారిపట్టు రోడ్డు, తొరూరు క్రాస్‌ల వద్ద బస్ షెల్టర్లు నిర్మిస్తామని చెప్పారు. వైస్‌చైర్మన్ రత్నంభాస్కర్, కమిషనర్ శ్రీహరిబాబు, కౌన్సిలర్లు ఆనంద్, రత్నం, గోపి ఆచారి, పుత్తూరు ప్రభుత్వ ఆస్పత్రి కమిటీ చైర్మన్ జీవరత్నంనాయుడు, కమిషనర్ శ్రీహరిబాబు, డీఈ మహ్మద్‌రఫీ, జేబీ కమిటీ సభ్యుడు బాలిరెడ్డి, టీడీపీ నేత ఏకాంబరం మల్లెరెడ్డి, ఎస్ఆర్ఎంటీ మధునాయుడు తదితరులు పాల్గొన్నారు.

రూ.10వేల ఆదాయం వచ్చేలా చూస్తాం : ఎంపీపీ



మాట్లాడుతున్న జనార్దన రాజు

కార్వేటినగరం: ప్రతి కుటుంబానికి రూ.10వేలు అందేలా ఆదాయం వచ్చేలా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ జనార్దన రాజు అన్నారు. శనివారం కార్వేటినగరం పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఎంపీడీవో రాజారావు మాట్లాడుతూ ప్రతి ఇంటికి రెండు మొక్కలు నాటాలని సూచించారు. డ్వాక్రా మహిళలచే గ్రామం అభివృద్ధి చెందడానికి సంకల్పంతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రవికుమార్, ఈవో నాగరత్నమ్మ, వెలుగు ఏపీవో గిరిజ, సర్పంచ్ అమరావతి, ఆదెమ్మ పాల్గొన్నారు.

నీరు-ప్రగతి పనులు వేగవంతం చేయండి



పాతపాళెం చెక్‌డ్యాం వద్ద అధికారులు

శ్రీరంగరాజపురం: నీరు-ప్రగతి పనులను వేగవంతం చేయాలని ఇరిగేషన్ ఎస్ఈ రామకృష్ణ, డీఈ శివారెడ్డి ఆదేశించారు. శనివారం ఎస్ఆర్‌పురం మండలం యాఎంపురం, రేపల్లె, పాతపాళెంలో నీరు-ప్రగతి పనుల్లో భాగంగా నిర్మాణంలో ఉన్న చెక్‌డ్యాంలను పరిశీలించారు. అలాగే ఎగువ ముద్దికుప్పం, దిగువ ముద్దికుప్పంలో చెరువుల్లో జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం మండలంలో 30 పనుల వరకు పూర్తయ్యాయని అన్నారు. అలాగే ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైందని మిగిలిన పనులను వేగవంతం చేయాలన్నారు. నాణ్యతతో పాటించకుంటే బిల్లులు నిలిపివేస్తామని హెచ్చరించారు. ప్రతి పనినీ క్వాలిటీ కంట్రోల్ అధికారులు పరిశీలిస్తారని, నాణ్యంగా నిర్మిస్తేనే బిల్లుల మంజూరు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు విజయకుమార్, ఈఈ నాగభూషణం, ఏఈ వెంకటరమణ, క్వాలిటీ కంట్రోల్ ఈఈ నాగభూషణం, డీఈ గోపీనాథ్‌రెడ్డి, ఏఈ రామ్మోహన్ , వర్క్ ఇన్ స్పెక్టర్ దినేష్, భాస్కర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

తెలియక చేసినా తప్పే: జూనియర్ సివిల్ జడ్జి



మాట్లాడుతున్న జడ్జి వెంకటశేషాద్రి

పుత్తూరు రూరల్: తెలిసి చేసినా... తెలియక చేసినా తప్పు తప్పేనని... దానికి శిక్ష తప్పదని, ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని అదనపు జూనియర్ సివిల్ జడ్జి వెంకటశేషాద్రి తెలిపారు. శనివారం పుత్తూరులోని శ్రీ రమణ డిగ్రీ కళాశాలలో జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందు పరచిన చట్టాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని, కళాశాలల్లో సీనియర్లు, జూనియర్లు అనే బేధం లేకుండా అందరూ సమానమని భావించి నడుచుకోవాలని కోరారు. కార్యక్రమంలో న్యాయవాదులు మురగేశన్ రెడ్డి, పురుషోత్తం, లక్ష్మీపతి, ప్రిన్సిపాల్ రమణ తదితరులు పాల్గొన్నారు.

రమణీయం... రుక్మిణీ సమేత శ్రీకృష్ణ కల్యాణం

పుత్తూరు: కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా పుత్తూరు పట్టణంలోని గీతామందిరంలో రుక్మిణీ సమేత శ్రీకృష్ణుడి కల్యాణోత్సవం వేదమంత్రాల మధ్య అత్యంత వైభవంగా జరిగింది. అనంతరం అన్నదానం చేపట్టారు. సాయంత్రం బాలకృష్ణారెడ్డి ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. కార్యక్రమంలో ప్రసాదశెట్టి, ఉమాపతిరాజు, సత్యనారాయణరాజు, శ్రీనివాసులు, సూరిబాబు పాల్గొన్నారు.

వడమాలపేట: జన్మాష్టమి ఉత్సవాల్లో భాగంగా శనివారం రుక్మిణీ సమేత శ్రీకృష్ణుడి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. స్థానిక కన్యకాపరమేశ్వరి ఆలయంలో శనివారం ఉదయం రుక్మిణీ సమేత శ్రీకృష్ణుని ఉత్సవ విగ్రహాలకు అభిషేకం నిర్వహించారు. అనంతరం 11 గంటలకు స్వామి అమ్మవార్లను పసుపు రంగు దుస్తులు, పూలమాలలతో అలంకరింపచేశారు. అర్చకులు సాయిబాబ ఆధ్వర్యంలో రుక్మిణీ కల్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాత్రి కల్యాణధారులైన రుక్మిణీ సమేత శ్రీకృష్ణుడిని పూలమాలలతో అలంకరింపచేసి మహా మంగళహారతులు ఇచ్చి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం మల్లికార్జునశెట్టి ఆధ్వర్యంలో జరిగింది.

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

నారాయణవనం: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్లకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు నారాయణవనం ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎస్టీబీ పరిధిలో 133 మంది దరఖాస్తు చేసుకోగా 75 మంది, పాలమంగళం ఎస్టీబీ పరిధిలో 192 మంది దరఖాస్తు చేసుకోగా 121 మంది హాజరయ్యారని ఎంపీడీవో గంగాభవాని తెలిపారు.

23న కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

వెదురుకుప్పం/పుత్తూరు రూరల్: వెదురుకుప్పం మండలానికి మంజూరైన 218 స్వయం ఉపాధి రుణాలకు ఈనెల 23న ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఎంపీడీవో రాజశేఖర రెడ్డి చెప్పారు. ఎస్సీ కార్పొరేషన్ కింద 87, ఎస్టీలకు 3, బీసీలకు 76, కాపులకు 51, మైనారిటీలకు ఒక్క యూనిట్‌కు ఇంటర్వ్యూలు జరుగుతాయని ఎంపీడీవో చెప్పారు. పుత్తూరు రూరల్: పుత్తూరు మండలంలో కార్పొరేషన్ రుణాలకు ఈ నెల 23 తేదీ ఉదయం 11 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో నిర్మలాదేవి తెలిపారు. ఇంటర్వ్యూకు విద్యార్హతలతో పాటు ఆధార్, రేషన్ కార్డులు, బ్యాంకు పాసుపుస్తకాలు, తహసీల్దార్ జారీ చేయబడిన కుల్రధ్రువీకరణ పత్రాల్ని తీసుకురావాలన్నారు.

కొనసాగిన జీడీఎస్‌ల ధర్నా

కార్వేటినగరం: తమ సమస్యలు పరిష్కరించాలంటూ గ్రామీణ డాక్ సేవక్‌లు చేస్తున్న ధర్నా నాలుగో రోజుకు చేరుకుంది. శనివారం కార్వేటినగరం తపాలా కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. నాలుగు రోజులుగా ధర్నా చేస్తున్నా కేంద్రప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమని యూనియన్ సంఘ నాయకుడు యుగంధర్‌రెడ్డి వాపోయారు.

సినిమా గైడ్

పుత్తూరు

శాంతి	జయ జానకి నాయక
విష్ణుమహల్	పిదా
శ్రీనివాస	నేనే రాజు నేనే మంత్రి